ప్రకటనల కోసం సంప్రదించండి
9848328698




తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

ఆదివారం 28.04.2024 | సంపుటి : 10 సంచిక : 289 | పేజీలు : 12 వెల: రూ. 4/-

Follow :

RNI NO.APTEL / 2013 /50370



సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్

JANAMSAKSHI TV



తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్


# బడుగులపై మోదీ సర్జికల్ స్ట్రైక్స్

## రిజర్వేషన్ రహిత దేశంగా మార్చేందుకు కుట్ర



- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే యత్నం
- పూర్తి హిందూరాజ్యంగా మార్చేందుకు కుయుక్తులు

- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- భాజపా, భారాసలది కుమ్మక్కు రాజకీయం
- అన్ని కులాల,మతాల సమానత్వమే కాంగ్రెస్ అజెండా
- మీడియా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్‌బ్యూరో(జనంసాక్షి):**అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు.శనివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు."ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారు.ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారు" అని రేవంత్ ఆరోపించారు."రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదు? ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు

మిగతా 2లో..



# కలిసి నడుస్తాం

## ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా పోటీ నుంచి సీపీఎం విరమణ

- బీజేపీని ఢీకొనేందుకు కలసి పోరాడాలని నిర్ణయం
- తమ్మినేని వీరభద్రంతో రేవంత్ చర్చలు సఫలం
- తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ లోక్‌సభ ఎన్నికల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. కాంగ్రెస్ పార్టీకి మద్దతివ్వాలని సీపీఎం నిర్ణయించుకుంది. సీపీఎం ముఖ్యనేతలతో రేవంత్ రెడ్డి సమావేశ అయ్యారు. పిఎం ముఖ్య నేతలు శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. లోక్‌సభ స్థానాల్లో మద్దతివ్వాలని సిపిఎం నేతలను రేవంత్ రెడ్డి కోరినట్లు సీపీఎం నేత తమ్మినేని వీరభద్రం తెలిపారు. అభ్యర్థులను విరమించుకోవాలని సీఎం కోరారు.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. బీజేపీ, ఇతర శక్తులు అడ్డుకునేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించు కున్నామని.. ముఖ్యమంత్రితో పాటు ఇతర నాయకులతో చర్చించామన్నారు.భువనగిరి పార్లమెంట్‌తో పాటు ఇతర స్థానాల్లోనూ సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మరికొన్ని రాజకీయ ప్రతిపాదనలు కూడా వారి ముందు పెట్టామని.. బీజేపీ శక్తులను ఓడించేందుకు కాంగ్రెస్ కు మద్దతు ఇచ్చేందుకు వారు అంగీకరించారన్నారు. దేశంలో నూ ఇండియా కూటమితో కలిసి పనిచేయనున్నారని రేవంత్ గుర్తు చేశారు. ఒకట్రెండు విషయాల్లో సందిగ్ధత ఉన్నా... అధిష్టానంతో చర్చించి రేపటిలోగా ఏకాభిప్రాయానికి వస్తామన్నారు. సీపీఎం సహకారంతో భవిష్యత్ లో ముందుకెళతామని ప్రకటించారు. ఈ కలయిక రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపునకు పనిచేస్తుందని భావిస్తున్నానన్నారు. కమ్యూనిస్టుల్లో మరో పార్టీ అయిన సీపీఐ ఇప్పటికే కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించింది. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ, కాంగ్రెస్ కలసి పోటీ చేశాయి. అయితే సీపీఐకి ఒక్కటంటే ఒక్క స్థానమే కేటాయించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కొత్త గూడెం కేటాయించడంతో అక్కడ సీపీఐ గెలిచింది. కానీ తమకు కూడా ఒక్క సీటే కేటాయిస్తామని చెప్పడంతో .. సీపీఎం అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులు

మిగతా 2లో..



### నాగురించి మాట్లాడేముందు

# మావాళ్లను ఎదుర్కోండి

## హిమంతకు ఖర్గే కౌంటర్

**దిల్లీ(జనంసాక్షి):**తమ మేనిఫెస్టో గురించి వివరించేందుకు ప్రధాని మోదీతో భేటీకి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఇటీవల సమయం అడిగిన సంగతి తెలిసిందే.దీనిని ఉద్దేశించి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ చేసిన వ్యాఖ్యలకు ఖర్గే ఘాటుగా బదులిచ్చారు. ఇంతకీ విషయం ఏంటంటే..?అస్సాంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.."నేను మోదీతో మాట్లాడాను. సీఎంతో కాదు. నేను రాజ్యసభలో ప్రతిపక్ష నేతను. నేను లోక్‌సభకు కూడా ప్రాతినిధ్యం వహించాను. పార్లమెంటరీ వ్యవహారాలపై నాకు అవగాహన ఉంది. మరి అప్పుడు

మిగతా 2లో..

**కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను ఆదరించాం**

- తెలంగాణను బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం.
- దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..?
- అడ్డగోలు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారంలో కేసీఆర్



# మా పథకాలు ఎందుకు ఆపేశారు?

**నాగర్‌కర్నూల్ బ్యూరో(జనంసాక్షి):** బీఆర్ఎస్ గవర్నమెంట్ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధిం చాలని ఆనాడు పిడికెడు మందితో,

మిగతా 2లో..

## కరెంటు పోవడం పరిపాటి అయ్యింది

- అన్నం తింటుండగా రెండుసార్లు పోయింది
- రాష్ట్రంలో విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయి
- 'ఎక్స్'(టిట్టర్)లోకి అడుగుపెట్టిన కేసీఆర్

2లో





# సైనికుల్లా కదం తొక్కాలి

## కాంగ్రెస్ కార్యకర్తలు ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలి

- ఖమ్మం కార్యకర్తల సమావేశంలో
- మంత్రులు పొంగులేటి, తుమ్మల పిలుపు
- మీతో నడుస్తా.. అండగా నిలుస్తా..
- ఖమ్మం ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

**ఖమ్మం(జనంసాక్షి):** ఈ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మతోన్మాద బీజేపీ సర్కారును గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్‌సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన

మిగతా 2లో..

# ప్రధాని మోడీని నమ్మి మోసపోయాం:కేటీఆర్

## నోట్ల రద్దుకు మొదట సహకరించి తరువాత చెంపలేసుకున్నాం

- కాళేశ్వరంపై కేసీఆర్‌ను విచారణకు పిలిస్తే తప్పేముంది?
- బీఆర్ఎస్ 8నుంచి 9 సీట్లు సాధిస్తుంది
- హామీలపై మాట నిలుపుకోని కాంగ్రెస్
- ప్రభుత్వం చెప్పిన పథకాలకు ఇప్పటిదాకా ఒక్క రూపాయి ఇవ్వలేదు
- ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం..భవిష్యత్తులోనూ కొట్లాడుతాం
- మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్

**హైదరాబాద్(జనంసాక్షి):** కాళేశ్వరంపై విచారణకు మాజీ సీఎం కేసీఆర్ ను పిలిస్తే తప్పులేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆ వెంటనే మాజీ ముఖ్యమంత్రి నుంచి తెలుసుకోవాలనుకోవడం తప్పులేదం టూ చమత్కరించారు. తాము కేంద్రంలోని బీ జేపీ సర్కారుకు అంశాల వారీగానే మద్దతు ఇచ్చామని అన్నారు. ప్రధాని మోదీ మాట నమ్మి నోట్ల రద్దుకు

మిగతా 2లో..



# కేజ్రీవాల్ ఆరోగ్యం బాగానే ఉంది

## వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన ఎయిమ్స్ మెడికల్ బోర్డు



**దిల్లీ(జనంసాక్షి):** మద్యం విధానానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో అరెస్టయిన దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ప్రస్తుతం తిహాడ్ జైల్లో ఉన్నారు.టైప్-2 డయా బెటీస్‌తో బాధ పడుతున్న ఆయన ఆరోగ్యంపై ఆమ్ ఆద్మీ పార్టీ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఈ క్రమంలోనే కోర్టు ఆదేశాల మేరకు ఎయిమ్స్ కు చెందిన ఐదుగురు సభ్యుల మెడికల్ బోర్డు శనివారం వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు. ఆయన పూర్తిగా

మిగతా 2లో..

## ఎన్నికల ప్రచారంలో అపశృతి

హెలికాప్టర్‌లో తూలి పడిపోయిన మమత

2లో

## మారిన పరీక్ష తేదీలు

ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మే 24 నుండి జూన్3 వరకు మార్పు

# మణిపూర్‌లో మళ్లీ అలజడి

## సీఆర్పీఎఫ్ శిబిరంపై మిలిటెంట్ల తూటాల వర్షం

### ఘటనలో ఇద్దరు సిబ్బంది మృతి

**ఇంఫాల్(జనంసాక్షి):**జాతుల మధ్య వైరంతో గతేడాది అట్టుడుకిపోయిన ఈశాన్యం రాష్ట్రం మణిపుర్‌లో మరోసారి హింసాత్మక ఘటన చోటుచేసుకుంది. బిష్ణూపుర్ జిల్లాలో భద్రతా సిబ్బంది క్యాంప్‌పై మిలిటెంట్లు

మిగతా 2లో..



# అమెరికాలో పోలీసుల దాష్టీకం

## పాలస్తీనా అనుకూల నిరసన తెలిపినందుకు మహిళా ప్రొఫెసర్ పట్ల అమానుష వైఖరి

- కిందపడేసి చేతులు వెనక్కి విరిచి బేడీలు వేసిన వైనం
- ఇంకో ఘటనలో పోలీసుల కాల్పుల్లో భారత సంతతి వ్యక్తి మృతి
- మరోఘటనలో నల్లజాతీయుడిని కిందపడేసి, మెడపై మోకాలితో అదిమిపెట్టి కర్కశత్వం
- తీవ్రఅస్వస్థతకు గురై.. చికిత్స పొందుతూ మృతిచెందిన వ్యక్తి



**న్యూయార్క్(జనంసాక్షి):**అమెరికా వర్సిటీల్లో ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా, పాలస్తీనాకు అనుకూలంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే అట్లాంటాలోని ఎమోరీ యూనివర్సిటీలో ఓ లేడీ ప్రొఫెసర్‌ను పోలీసులు కిందపడేసి ఆమె చేతికి బేడీలువేశారు. ప్రొఫెసర్ కరోలిన్ ఫెలిన్ ను కింద పడేసి, ఆమె రెండు చేతులను హ్యాండ్‌కఫ్‌తో కట్టేశారు. విద్యార్థులను వదిలేయాలని ఆమె వేడుకున్నది. ఆ సమయంలో ఓ పోలీసు వచ్చి ఆమెను నెట్టేశాడు. ఇక ఆ తర్వాత మరో పోలీసు వచ్చి కిందపడేసి చేతులకు జిప్ వేశారు. నేను ప్రొఫెసర్‌ను అంటూ ఆమె అరిచినా పట్టించుకోలేదు. పాలస్తీనాకు అనుకూలంగా

మిగతా 2లో..

### అమెరికాలో ఘోర

## రోడ్డు ప్రమాదం

ముగ్గురు భారత మహిళలు మృతి



9లో

జనంసాక్షి
www.janamsakshi.org
ఆదివారం 28.04.2024



# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్

- భూమి రిజిస్ట్రేషన్ కోసం లంచం డిమాండ్
- ఏసీబీకి అడ్డంగా దొరికిన గంగాధర సబ్ రిజిస్ట్రార్.
- కోర్టులో హాజరు పరుస్తాం డిఎస్పి రమణమూర్తి వెల్లడి

**కరీంనగర్ బ్యూరో/సిరిసిల్ల (జనంసాక్షి):**

రూ.10 వేలు లంచం తీసుకుంటూ ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ తో పాటు ఆఫీస్ సబార్డినేట్ ఏసీబీ అధికారులకు చిక్కారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకంపేట గ్రామానికి చెందిన కొక్కుల అజయ్ కుమార్ అనే వ్యక్తి కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 131లో 486.42 చదరపు గజాల భూమిని తన తండ్రి కొక్కుల రాజేశం నుండి గిఫ్ట్ డీడ్ చేయించుకోవడానికి గంగాధర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వచ్చాడు. గంగాధరకు చెందిన తన మిత్రుడు ఆకుల అంజయ్య ద్వారా ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ శివారం సురేష్ బాబును సంప్రదించాడు. గిఫ్ట్ డీడ్ చేయడానికి ఇంచార్జ్ సబ్ రిజిస్ట్రార్ 10 వేల రూపాయలు డిమాండ్ చేయడంతో ఆకుల అంజయ్య ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. కాగా శనివారం సబ్ రిజిస్ట్రార్ సూచనల మేరకు 10 వేల రూపాయలను కార్యాలయంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగి ఆఫీస్ సబార్డినేట్ గా పని చేస్తున్న కొత్త కొండ శ్రీధర్ కు ఇచ్చాడు. దీంతో ఏసీబీ అధికారులు దాడి చేసి రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇన్చార్జి సబ్ రిజిస్ట్రార్ సురేష్ బాబు, ఆఫీస్ సబార్డినేట్ అవుట్సోర్సింగ్ ఉద్యోగి కొత్త కొండ శ్రీధర్ పై కేసు నమోదు చేసి ఏసీబీ కోర్టులో హాజరు పరచనున్నట్లు ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి తెలిపారు.

**బలవుతున్న ఔట్ సోర్సింగ్ ఎంప్లాయ్స్**

లంచం తీసుకునే అధికారులు మరొకరి ద్వారా డబ్బులు తీసుకునే ప్రక్రియ మొదలు పెట్టడంతో అనామకులు బలవుతున్నారు. పెద్ద సారే దగ్గర అయ్యాడన్న ధీమాతో లంచం తీసుకునేందుకు సాహసిస్తే కటకటాల పాలుకాక తప్పడం లేదు. గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో శనివారం ఇంఛార్జి ఎస్ఆర్ సురేష్ కోసం లంచం డబ్బులు తీసుకుంటూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి శ్రీధర్ కూడా కేసులో ఇరుక్కున్నాడు. కుటుంబ పోషణ కోసం ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ఉద్యోగం చేస్తున్న నిరుద్యోగులు అధికారుల కనుసన్నల్లో దారి తప్పుతుండడమే వారి పాలిట శాపంగా మారింది. ఏసీబీ కేసు క్లోజ్ అయ్యే వరకూ కోర్టుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తయారు కాగా వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులు ఇబ్బంది పడక తప్పడం లేదు.

# అమెరికాలో పోలీసుల దాష్టీకం

అమెరికాలోని శాన్ ఆంటోనియోలో జరిగిన పోలీసు కాల్పుల్లో భారత సంతతి వ్యక్తి సచిన్ సాహు (42) ప్రాణాలు కోల్పోయారు. అరెస్టు సమయంలో సాహు తమను అడ్డుకొనేందుకు ప్రయత్నించారని పోలీసులు తెలిపారు. ఈ నెల 21న ఈ సంఘటన జరిగింది. ఓ మహిళపై దాడి జరిగిందన్న ఫిర్యాదుతో పోలీసులు సాహు ఉంటున్న ప్రాంతానికి చేరుకున్నారు. ఓ 51 ఏళ్ల మహిళను సాహు ఉద్దేశపూర్వకంగా వాహనంతో ఢీకొని పారిపోయినట్లు తెలుసుకున్నారు. బాధితురాలిని ఆస్పత్రికి తరలించారు. కొన్ని గంటల అనంతరం ఘటనా స్థలానికి నిందితుడు చేరుకున్నారన్న సమాచారంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఆ సమయంలో తన బీఎండబ్ల్యూ ఎస్‌యూవీ వాహనంతో సాహు పోలీసులను ఢీకొట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఓ పోలీసు అధికారికి గాయాలయ్యాయి. మరో అధికారి కాల్పులు జరిపారు. దీంతో సంఘటనా స్థలంలోనే ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన సాహు ప్రాణాలు కోల్పోయారు. బైపోలార్ డిజార్డర్‌తో సాహు బాధపడుతున్నట్లు ఆయన మాజీ భార్య గోల్డ్‌స్టీన్ తెలిపారు.

**కిందపడేసి, మోకాలితో అదిమిపెట్టి.. అమెరికాలో పోలీసుల కర్కశత్వం**

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికాలో మరోసారి జార్జ్ ఫ్లాయిడ్ తరహా ఘటన చోటుచేసుకుంది. ఒక నల్లజాతీయుడిని కిందకు పడేసి, మెడపై మోకాలితో అదిమిపట్టడంతో అతడు తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయాడు. దీనికి సంబంధించి ఒహైయో పోలీసుల బాడీకామ్ దృశ్యాలు వెలుగులోకి రావడంతో తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మృతుడు పేరు ఫ్రాంక్ టైసన్ (53). అతడు కారు ప్రమాదం కేసులో అనుమానితుడు. ప్రమాదం అనంతరం ఒక బార్‌లోకి పారిపోయాడని పెట్రోలింగ్ అధికారులు గుర్తించారు. ఫ్రాంక్‌ను అదుపులోకి తీసుకొనే క్రమంలో అతడికి, పోలీసులకు మధ్యవాగ్వాదం జరిగింది. వారు తనను చంపడానికి వస్తున్నారంటూ టైసన్ కేకలు వేయడం ఆ వీడియో వినిపిస్తుంది. ఆ తర్వాత పోలీసులు అతడిని కిందకు పడేసి, చేతికి బేడీలు వేశారు. ఒక అధికారి అతడి మెడపై మోకాలితో అదిమిపట్టాడు. "నాకు ఊపిరాడటం లేదు" అని అతడు మొత్తుకుంటున్నా వినిపించుకోకపోగా.. అరవొద్దు అంటూ గదమాయించాడు. కొద్దిసేపటికి టైసన్‌లో ఎలాంటి చలనం కనిపించడం లేదని వారికి అర్థమైంది. దాంతో పోలీసులు అతడికున్న బేడీలు తీసి, సీపీఆర్ చేశారు. తర్వాత స్థానిక ఆసుపత్రికి తరలించారు. అనంతరం అతడు చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచాడు.

# ఎన్నికల ప్రచారంలో అపశృతి

**హెలికాప్టర్‌లో తూలి పడిపోయిన సీఎం మమత**

**కోల్‌కతా(జనంసాక్షి):** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మరోసారి గాయపడ్డారు. ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు హెలికాప్టర్ ఎక్కిన ఆమె అదుపుతప్పి తూలి కింద పడిపోయారు. ఈ మధ్యాహ్నం పశ్చిమ బర్ధమాన్ జిల్లాలోని దుర్గాపుర్ నుంచి దీదీ అసన్‌సోల్ వెళ్లేందుకు హెలికాప్టర్ ఎక్కారు. లోపలికి వెళ్లి సీట్లో కూర్చునే సమయంలో ఆమె బ్యాలెన్స్ కోల్పోయి కిందపడ్డారు. దీన్ని గమనించిన భద్రతా సిబ్బంది వెంటనే సాయం చేశారు. ఈ ఘటనలో ఆమెకు స్వల్ప గాయమైందని, అయినప్పటికీ సీఎం తన ప్రయాణాన్ని కొనసాగించారని అధికారులు వెల్లడించారు.

# మోడీని నమ్మి మోసపోయాం

సహకరించామని చెప్పారు. తర్వాత చెంపలేసుకున్నామని అన్నారు. ఇవాళ తెలంగాణ భవన్ లో మీడియాతో కేటీఆర్ చిట్ చాట్ చేశారు. కడియం శ్రీహరి పార్టీ కి ద్రోహం చేశారని పేర్కొన్నారు. ఆయన వరంగల్ ప్రజలను వంచించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీవి ఉ÷-దదెర పథకాలని, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఆ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. ఈ లోక్ సభ ఎన్నికల్లో తమ పార్టీ 8 నుంచి 9 సీట్లలో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కొంచం గట్టిగా ప్రయత్నిస్తే 12 సీట్లు గెలుస్తామని కేటీఆర్ చెప్పారు. ఓట్లు వేయకుంటే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని ఎత్తేస్తానని సీఎం బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మాజీ మంత్రి మల్లారెడ్డి చాలా తెలివైనోడని, కావాలనే ఈటలను మునగ చెట్టు ఎక్కించారని అన్నారు. ఈటల రాజేందర్ ను ఇప్పటి వరకు రెండు సార్లు ఓడించామని, మూడో సారి కూడా ఓడిస్తామని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి, భట్టి విక్రమార్కకు ఓడిపోతున్నామని అర్థమైందని అన్నారు. కాంగ్రెస్ పార్టీవన్నీ ఉ÷-దదెర పథకాలని అన్నారు. కాంగ్రెస్ లో చేరిన బీఆర్ఎస్ లీడర్ల పట్ల తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వాళ్లు మళ్లీ వస్తామన్నా తమ పార్టీలోకి రానివ్వబోమని చెప్పారు. ఏపీలో తమకున్న సమాచారం మేరకు వైఎస్సార్ సీపీ విజయం సాధించబోతున్నదని అన్నారు. హరీశ్ రావు రాజీనామా సవాల్ పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించాలని అన్నారు.

# బడుగులపై మోదీ సర్జికల్ స్ట్రైక్స్

పెడతున్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలి" అని రేవంత్ విజ్ఞప్తి చేశారు.

దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్దాంతం

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్దులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అమిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు. 'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీ చేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

# సైనికుల్లా కదం తొక్కాలి

బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని కోరారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో.... కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..:రఘురాం రెడ్డి**

అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘురాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వ్డడెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## కలిసి నడుస్తాం

పెట్టుకోలేదు. విడిగానే పోటీ చేసింది. బలం ఉన్న చోటల్లా పోటీ చేసినా.. స్వయంగా తమ్మినేని వీరభద్రం పోటీ చేసినా ప్రయోజనం లేకపోయింది. ఎక్కడా డిపాజిట్లు కూడా రాలేదు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ పోటీ చేయడానికి అభ్యర్థుల్ని ప్రకటించింది. ఆ అభ్యర్థులు నామినేషన్లు కూడా వేశారు. జాతీయ స్థాయిలో కూడా కలిసి పని చేస్తున్న కాంగ్రెస్, కమ్యూనిస్టులు ఇక్కడ పోటీ చేయడం తగదని నిర్ణయించారు. అయితే సీపీఎం అభ్యర్థుల వల్ల కాంగ్రెస్ అభ్యర్థులకు ఎంతో కొంత నష్టం జరుగుతుందన్న భావనతో జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీతో కలిసి పని చేస్తున్న కమ్యూనిస్టులతో మాట్లాడాలని నిర్ణయించుకన్నారు. అందుకే తమ్మినేని వీరభద్రంను సిఎం రేవంత్ చర్చలకు ఆహ్వానించి నట్లుగా తెలుస్తోంది. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాల్లో కొంత ఓటు బ్యాంక్ ఉన్న సీపీఎం వల్ల కాంగ్రెస్ పార్టీకి కొంత మేర ఓట్లు కలిసి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## నాగురించి మాట్లాడేముందు మావాళ్లను ఎదుర్కోండి

నా ప్రత్యర్థి మోదీనే కదా. నేను ఆయనతో మాట్లాడతాను. మధ్యలో ఈయన (హిమంత) ఎందుకు బాధ పడుతున్నారు. ఇక్కడ మా వాళ్లను ఎదుర్కొని, నా గురించి మాట్లాడితే బెటర్" అని ఖర్గే చురకలు అంటించారు. ఇటీవల మోదీకి ఖర్గే లేఖ రాసిన సంగతి తెలిసిందే. అలాగే భేటీకి సమయం అడిగారు. దానిపై హిమంత స్పందిస్తూ.." ప్రధాని మోదీకి ఇంగ్లీష్ వచ్చు. మీరు మేనిఫెస్టోను హిందీ, ఇంగ్లీష్‌ల్లో విడుదల చేశారు. మరింక కలిసి మాట్లాడటం ఎందుకు..? ఈ సమయంలో ఖర్గే, భాజపా మధ్య సమావేశం ఎందుకు..? ఒకవేళ ఆయన భాజపాలో చేరాలనుకుంటే.. రావొచ్చు. నేను ఆయన ఇంటికి వెళ్లి, రక్షణగా ఉంటాను. లేకపోతే.. మోదీతో భేటీ అవసరం ఏముంది" అని ప్రశ్నించారు.

## మణిపూర్‌లో మళ్లీ అలజడి

కాల్పులకు తెగబ డ్డారు. ఈ ఘటనలో ఇద్దరు సీఆర్పీఎఫ్ సిబ్బంది అమరులయ్యారు. లోక్‌సభ ఎన్నికల రెండో విడతలో భాగంగా అవుటర్ మణిపుర్ స్థానానికి శుక్రవారం పోలింగ్ జరిగింది. నరన్‌సైనా ప్రాంతంలో ఓటింగ్ విధుల్లో పాల్గొన్న సీఆర్పీఎఫ్ సిబ్బంది నిన్న రాత్రి ఇక్కడి ఇండియా రిజర్వ్ బెటాలియన్ (ఎఖీఃని) క్యాంప్ వద్ద బస చేశారు. అయితే, అర్ధరాత్రి దాటిన తర్వాత వీరిపై మిలిటెంట్లు దాడికి పాల్పడ్డారు. భద్రతా సిబ్బంది శిబిరాన్ని లక్ష్యంగా చేసుకుని కొండల ప్రాంతం నుంచి విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. అర్ధరాత్రి తర్వాత మొదలైన కాల్పులు దాదాపు 2.30 గంటల వరకు సాగాయి. క్యాంప్‌పైకి మిలిటెంట్లు బాంబులు కూడా విసిరారు. అప్రమత్తమైన సీఆర్పీఎఫ్ బలగాలు మిలిటెంట్లపై ఎదురుకాల్పులు జరపడంతో వారు పరారయ్యారు. ఈ ఘటనలో సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్. సర్కార్, హెడ్ కానిస్టేబుల్ అరూప్ సైనీ మరణించినట్లు మరో ఇద్దరు జవాన్లు గాయ పడ్డారని పోలీసులు వెల్ల డించారు.

## కేజ్రీవాల్ ఆరోగ్యం బాగానే ఉంది

ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు ధ్రువీకరించినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. దాదాపు అరగంట పాటు ఎయిమ్స్ వైద్యులు సీఎంతో వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. "కేజ్రీవాల్ ప్రస్తుతం ఉపయోగిస్తున్న మందులనే కొనసాగించాలని మెడికల్ బోర్డు సూచించింది. మెడిసిన్‌లో మార్పులు చేయాల్సిన అవసరం లేదని పేర్కొంది. దీంతో పాటు ఆయనకు రెండు యూనిట్ల ఇన్సులిన్ డోసును కొనసాగించాలని తెలిపింది" అని సదరు వర్గాలు వెల్లడించాయి. వారం తర్వాత ఈ బృందం సీఎంను మరోసారి పరీక్షించనున్నట్లు పేర్కొన్నాయి. తన వ్యక్తిగత వైద్యుడితో రోజూ వీడియో మాధ్యమంలో సంప్రదించే అవకాశాన్ని కల్పించాలని ఇటీవల కేజ్రీవాల్ దిల్లీ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీన్ని ఈడీ వ్యతిరేకించింది. ఆరోగ్య కారణాల కింద బెయిల్ పొందేందుకే చక్కెర స్థాయిలు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకుంటున్నారని దర్యాప్తు సంస్థ ఆరోపించింది. దీనిపై వాదనలు విన్న న్యాయస్థానం.. కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చింది. అయితే, ఆయనకు క్రమం తప్పకుండా ఇన్సులిన్ అవసరమా?, ఇతర ఆరోగ్య సమస్యలేమైనా ఉన్నాయా? అని పరీక్షించేందుకు వైద్యుల కమిటీని ఏర్పాటుచేయాల్సిందిగా దిల్లీ ఎయిమ్స్‌ను ఆదేశించింది. ఈ కమిటీ తాజాగా ఆయన ఆరోగ్య పరిస్థితిని పరీక్షించింది.

# కరెంటు పోవడం పరిపాటిఅయ్యింది

**మహబూబ్‌నగర్(జనంసాక్షి):** తెలంగాణలో కరెంటు పోవడం లేదని ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రతి రోజూ ఊదరగొడుతున్నారని, వాస్తవ పరిస్థితులు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని భారాస అధినేత కేసీఆర్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఇంట్లో తాను భోజనం చేస్తున్నప్పుడు రెండు సార్లు కరెంట్ పోయిందని ఎక్స్ (ట్విటర్) వేదికగా తెలిపారు. నియోజకవర్గాల్లో రోజుకు పదిసార్లు కరెంటు పోతోందని మాజీ ఎమ్మెల్యేలు ఆ సందర్భంగా తనతో చెప్పినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో చాలా విచిత్రమైన ఘటనలు జరుగుతున్నాయని కేసీఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ వైఫల్యానికి ఇంతకన్నా గొప్ప నిదర్శనం ఏముంటుందని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు, మేధావులు ఆలోచించాలని భారాస అధినేత విజ్ఞప్తి చేశారు.

**ట్విటర్ (ఎక్స్)లో అడుగుపెట్టిన కేసీఆర్**

భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పారు. ట్విటర్ (ఎక్స్)లో ఖాతా తెరిచి..సామాజిక మాధ్యమం ద్వారా మరింత చేరువయ్యారు. ఇప్పటి వరకు భారాస పార్టీ పేరుతో ట్విటర్ ఖాతా ఉంది. తాజాగా 'ఎక్స్' ఖాతా ప్రారంభించారు. సామాజిక మాధ్యమం ద్వారా తమ అభిమాన నేత అందుబాటులోకి రావడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తెలంగాణరాష్ట్ర ప్రజలకు భారాస పార్టీ అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ కేసీఆర్ మొదటి పోస్టు చేశారు.

# మా పథకాలు ఎందుకు ఆపేశారు?

గుండె ధైర్యం తెచ్చు కుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పం తో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహా సముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగరీథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# గడ్డం వంశీని గెలిపించాలి



- మేడల్లాంటి బ్రిడ్జ్ కట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే
- అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేశారు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**ముత్తారం (జనంసాక్షి)**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మచ్చుపేట గ్రామం నుండి మైదంబండ, పోతారం, హరిపురం, కేషన్ పల్లి, ముత్తారం, ఓడేడ్ గ్రామాలలోవిస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సమయంలో నాల గు నెలల్లో మంత్రి వర్గ విస్తరణ కూడా చేయలేదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నాలుగు నెలల్లో మేము ఏమి చేశాం అన్నది ప్రజలకు తెలుసన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇది కేవలం ట్రాయాలర్ మాత్రమేనని, కేవలం 35ఎంఎంలో సినిమా చూపిస్తున్నామని, రానున్న రోజుల్లో 70 ఎంఎంలో చపిస్తామని అన్నారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయడం జరిగిందని, 200 యూని ట్ల కరెంట్, ఉచిత బస్సు, 10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ, 500 రూపాయలకే సిలిండర్ ఇస్తున్నామని అన్నారు. మంథని నియోజక వర్గ ప్రజలు పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీగ ? కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను ఆదరించిఆశీర్వదించాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎం పీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ దివంగత నేత, మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జీవితం స్ఫూర్తిం యకమని అన్నారు. స్వర్గీయ కాక వెంకటస్వామి, దుద్దిళ్ల శ్రీపాదరావులు మంచి స్నేహితులని అన్నారు. తల్లిదండ్రుల తాతయ్య,మంత్రి శ్రీధర్ బాబు వారి బాటలో తాను ముందుకు సాగుతానని, అందరూ ఆశీర్వదించి తనను పెద్దపల్లి ఎంపిగా గెలిపించాలని, ఒక్క అవకాశమిస్తే యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు. అనంతరం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామ సమీపంలో గల నిర్మాణంలో ఉన్న వంతెనను ఆయన శనివారం సందర్శించి, పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, మాజీ జడ్పిటిసి నాగినేని జగన్ మోహన్ రావు ,యూత్ అధ్యక్షుడు శివకుమార్, ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు ఏడవేన సంపత్ , మహిళ మండల అధ్యక్షుడు గోవిందుల పద్మ, ప్రాథమిక సహకార సంఘం మండల అధ్యక్షుడు యాదగిరి రావు, సీనియర్ నాయకులు, తాళ్ళపెల్లి విష్ణు గౌడ్ ,దాసరి చంద్రమౌళి, బోడ రత్నాకర్, మాజీ సర్పంచ్ తాటిపాముల వకుల రాణి శంకర్, వీర చారి, రాపెల్లి రామన్న, చెల్కల జితేందర్, కిషన్, మేడగొని సతీష్,సుధాటి సంపత్ రావు, బోలినేని బచ్చం రావు, కొండల్ రెడ్డి, బియ్యని రాజబాబు, గసిగంటి సాగర్,గాధం శ్రీనివాస్, బాలసాని రాజ్ కుమార్,బోడ రత్నాకర్, యార పెద్ద రాజయ్య, పెగూడ కుమార్, సాతిని రాకేష్, బక్కతట్ల వినీత్, బుర్ర రవీందర్, సిగనవేన సమ్మయ్య, అనుముల రాజేందర్,పర్శ శ్రీనివాస్, తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మారిన పరీక్ష తేదీలు

**ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ మే 24 నుండి జూన్3 వరకు మార్పు**

హైదరాబాద్(జనంసాక్షి):తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చేందుకు

# హరీష్ రావు సిద్ధం



- రేవంత్ రెడ్డి సిద్ధమా చెప్పండి
- 22 మంది ఎమ్మెల్యేలున్నారని వెంకట్ రెడ్డి నాకే రాయబారం పంపాడు
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెడితేనే పథకాలు అమలు అవుతాయి
- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏ పద్ధతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించడానికి సిద్ధమా అని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హోదాలో కాకుండా మూరు?డిలా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్ బ్రోకర్ తాగుబోతు అని అన్నారు. హౌలా పనులు హవాలా దందాలకు కెరఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరఫున హరీష్ రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని అమర వీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసరడంలో తప్పేమిటని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నిజంగా ఆరు గ్యారంటీలు అమలు చేసే సత్తా ఉంటే సవాళ్లు ఎందుకు స్వీకరించలేదో చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుబంధు పేరిట ముఖ్యమంత్రి మోసం చేశారని, మిగిలిన గ్యారెంటీ ల విషయంలో కూడా ఆడపడుచులతోపాటు నిరుద్యోగులను తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వద్ద 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని కెసిఆర్ తో మాట్లాడితే తానే ముఖ్యమంత్రి అవుతానని ఒక వ్యక్తితో స్వయంగా తనకే రాయబారం పంపారని అన్నారు. అయినప్పటికీ ఆయన మాటలను పట్టించుకోలేదని ఆయన పూటకో మాట మాట్లాడతారని తెలిసి ఆ మాటను పరిగణలోకి తీసుకోలేదు అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయనను ఆసుపత్రిలో చూపించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే మిగిలిన గ్యారంటీలు అమలు అవుతాయి అన్నారు. హరీష్ రావు ను చూసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనిచేయడం నేర్చుకోవాలని హితువు పలికారు. బీఆర్ఎస్ నాయకులంతా పార్టీతోపాటు ప్రజలకు ముమ్మాటికి పని మనుషులమేనని ఆయన అన్నారు. మరి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓనరా చెప్పాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా ఉండి కెసిఆర్ అమలు చేసిన రోడ్లను రద్దు చేస్తూ రావడమేనా అభివృద్ధి అంటే అని ఆయాన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్, మాజీ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రన్నింగ్ కామెంటరీ



సిద్ధంగా ఉంచుకో
రాజీనామా హరీష్
రాజీనామాతో వచ్చా
ఎక్కడ రేవంత్?

సవాలుకు ప్రతిసవాలు
నేతల మధ్య యుద్ధం
ఎవరు ఏం చేసినా
ఎన్నికలకు సిద్ధం
- పీఎస్ రవీంద్ర

## 6 గ్యారంటీలు అమలు చేసినట్లు నిరూపిస్తే

# పోటీ నుండి తప్పకుంటా



- బీఆర్ఎస్‌ను బొందపెట్టేందుకు ప్రజలు సిద్ధం
- కరీంనగర్ బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్


**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** రుణమాఫీపై సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకుంటున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల తీరుపై బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ విరుచుకుపడ్డారు. 6గ్యారంటీల అమలుపై చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇరు పార్టీల నేతల డ్రామాలాడుతూ మీడియాలో బ్రేకింగుల కోసం యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలకు బండి సవాల్ విసిరారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి మాట తప్పారని అయినా వాటిని అమలు చేసినట్లు పచ్చి అబద్దాలాడుతున్నరు. నేను మీకు సవాల్ చేస్తున్నా, వాటిని అమలు చేసినట్లు నిరూపిస్తే నేను ఎన్నికల్లో పోటీ నుండి తప్పుకుంటా. అవసరమైతే కాంగ్రెస్ తరపున ప్రచారం చేసేందుకు సిద్ధమే అని నిరూపించకపోతే కాంగ్రెస్ నుండి పోటీ చేస్తున్న 17 మంది అభ్యర్థులు ఎన్నికల బరి నుండి తప్పుకునేందుకు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. దమ్ముంటే కాంగ్రెస్ నేతలు తన సవాల్ ను స్వీకరించి డేట్, టైం, వేదిక నిర్ణయిస్తే.. వచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు.

**బిజేపి కార్యాలయంలో చేరికలు**

కరీంనగర్ ఎంపీ కార్యాలయంలో కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే సోదరుడు కోడూరి మహేందర్ గౌడ్ తోపాటు తెలంగాణ ఉద్యమకారులు కుమార్ , కోడూరి హరికృష్ణ గౌడ్ , మెతుకు భాస్కర్ , బూసారపు సురేందర్ గౌడ్, బూర రవీంద్ర , గాలి రవి తదితరులు తమ అనుచరులతో కలిసి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయా నేతలతోపాటు మాజీ ఎమ్మెల్యే బోడిగె శోభ, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, వాసాల రమేశ్ లతో కలిసి మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ఇప్పుడేమో 6 గ్యారంటీలను అమలు చేశామని అబద్దాలాడుతున్నరు. రుజువు చేస్తే నేను పోటీ నుండి తప్పుకునేందుకు నేను సిద్ధం. మీరు నిరూపించకుంటే 17 స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులంతా పోటీ నుండి తప్పుకుంటారా?... ఈ సవాల్ కు స్వీకరించే దమ్ము కాంగ్రెస్ నేతలకు ఉందా? అభ్యర్థుల ఉప సంహరణకు ఎల్లుండి చివరి తేదీ ఆలోపు నిరూపిస్తే నేను పోటీ నుండి తప్పుకుంటా.. ఎన్నికల్లోపు నిరూపించినా సరే.. నేనే స్వయంగా కాంగ్రెస్ అభ్యర్థి తరపున ప్రచారం చేస్తా... దమ్ముంటే నా సవాల్ కు స్పందించాలి... మీకు నిజంగా బైబిల్, ఖురాన్, భగవద్గీత మాదిరిగా మేనిఫెస్టో పవిత్రమైనదైతే ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటే నా సవాల్ ను స్వీకరించాలి. ప్రజల ముందు ఆధారాలతోసహా నిరూపించాలి. డేట్, టైం, వేదిక మీరే డిసైడ్ చేయండి. అమర వీరుల స్థూపం వద్దకైనా వస్తా... సర్దార్ పటేల్ విగ్రహం వద్దకైనా .. భాగ్యనగర్ అమ్మవారి ఆలయం వద్దకైనా సరే ఎక్కడికైనా వచ్చేందుకు నేను సిద్ధమని సవాల్ విసిరారు.

# నరేంద్ర మోడీ ప్రధానిగా అనర్హుడు

- మోదీ, బండి సంజయ్ స్త్రీలను అవమాన పరిచే విధంగా మాట్లాడినందుకు దీక్ష
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ఆకారపు భాస్కర్ రెడ్డి మండుటెండలో నిరసన





**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** ప్రధాని నరేంద్ర మోడీ మహిళలను కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యల తీరుపై, మత విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బండి సంజయ్ (ఐఎన్ సి) అంటే ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అంటూ కించపరిచే విధంగా మాట్లాడిన మాటలకు నిరసనగా శనివారం రోజు కరీంనగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆకారపు భాస్కర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు మండుటెండలో వినూత్న రీతిలో చేపట్టిన నిరసన దీక్షను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భాస్కర్ రెడ్డికి పూలమాలవేసి దీక్షను ప్రారంభించినారు. ఈ సందర్భంగా కవ్వం పల్లి సత్యనారాయణ మాట్లాడుతూ... నరేంద్ర మోడీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే హిందువుల సంపద ముస్లింలకు దోచిపెడుతుందని ఆరోపణ చేస్తా ఉన్నాడు, దేశంలో 85 శాతం మంది హిందువులు ఉన్నారు, వీరి సంపద అంతా ప్రధాని ఆదోని, అంబానీలకు దోచిపెట్టిండు, నరేంద్ర మోడీ, 11 లక్షల షేర్లు లుక్సన్ అయిపోయినవి, రైల్వేలు, ఎయిర్ పోర్టులు, సిపోర్టు లు ఎవరికి దోచిపెట్టినవ్, కాంగ్రెస్ పార్టీ ల్యాండ్ సీలింగ్ తీసుకొచ్చి పేదలకు భూములు పంచింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమ ఆస్తులను వెనక్కి రప్పిస్తాం. నరేంద్ర మోడీ, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని భాస్కర్ రెడ్డి నిరసన దీక్ష చేస్తున్నారని అన్నారు. ఈ దీక్షకు మద్దతుగా శనివారం రోజు కాంగ్రెస్ నాయకులు పాల్గొంటున్నారని అన్నారు. ఆకారపు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ... మోడీ వ్యాఖ్యలకు నిరసనగా శనివారం రోజు నిరసన దీక్ష చేస్తున్నానని, భారత దేశ చరిత్రలో ఏ ప్రధాని కూడా ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టి ఎలాగైనా అధికారంలోకి రావాలని చూస్తూ ఉన్నాడని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళల మంగళ సూత్రాలను కూడా ముస్లింలకు పంచుతారని అనడం యావత్ మహిళా ప్రపంచానికి ఇబ్బంది కరం, నాలాంటి సామాన్య కార్యకర్త చేత విమర్శించుకునే స్థాయికి మోడీ దిగజారిండు, బండి సంజయ్ అనే వ్యక్తి (ఐఎన్ సి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కాదని, ఇటలీ నేషనల్ కాంగ్రెస్ అని, కించపరిచే విధంగా మాట్లాడిండు, సోనియాగాంధీ భర్త దేశం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయలేదని కాంగ్రెస్ పార్టీ దేశానికి స్వాతం తీసుకు వచ్చిన పార్టీ అని దేశం కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేశారని మోడీకి ఆలీ లేదు కాబట్టి తాళి గురించి మాట్లాడుతున్నాడని, ముందుగా ఆలీ గురించి, తాళి గురించి తెలుసుకొని మాట్లాడాలని, బండి సంజయ్ ఖబర్దార్, ఇంకోసారి ఐఎన్ సి గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని అన్నారు. అనంతరం డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేయడం జరిగింది. కార్యాలయంలోకి వెళ్లిన కొద్దిసేపటికి భాస్కర్ రెడ్డి సొమ్మసిల్లి పడిపోయారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోడూరు సత్యనారాయణ గౌడ్, ఆరెపల్లి మోహన్, రోహిత్ రావు, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, వైద్యుల అంజన్ కుమార్, రహమతు హుస్సేన్, చర్ల పద్మ, కర్ర సత్య ప్రసన్న రెడ్డి, ఆకారపు భాస్కర్ రెడ్డి, పులి అంజనేయులు గౌడ్, శ్రావణ్ నాయక్, మునిగంటి అనిల్, కొరవి అరుణ్ కుమార్, అబ్దుల్ రెహమాన్, వెన్న రాజ మల్లయ్య, మడుపుమోహన్, ఎం.రాజేందర్, లింగంపల్లి బాబు, కుర్రపోచయ్య, ముల్కల ప్రవీణ్, బొబ్బిలి విక్టర్, పంజాల స్వామి, గౌడ్ నాగుల సతీష్ , గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, దన్న సింగ్, పురం తిరుమల మేకల నరసయ్య కంకణాల అనిల్ కుమార్ గుప్తా షబానా మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# మత రిజర్వేషన్లతో ఓబీసీలకు ముప్పు

**చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి**

**హైదరాబాద్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న మత రిజర్వేషన్లతో ఓబిసి వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. శనివారం ఆయన చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండలం హిమాయత్ నగర్లో కంచర్ల ప్రకాష్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బిజెపి ఓబీసీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కర్ణాటకలో మత రిజర్వేషన్ల పేరిట ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లను కేటాయించిందని చెప్పారు. అయితే ఈ రిజర్వేషన్ల వల్ల అక్కడి ఓబీసీల కోటా తగ్గిపోయిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని వర్గాల ప్రజలను సమానంగా చూస్తున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోడీ మాత్రమేనని ఆయన చెప్పారు. రానున్న ఎలక్షన్లలో మతాల పేరిట ఓట్లు అడిగేందుకు వస్తుందా కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ముస్లిం మైనార్టీల ఓట్లను అడ్డం పెట్టుకొని గెలిచేందుకు కృషి చేస్తున్నారని ఆయన ఆటలకు కార్యకర్తలే చెప్పి పెట్టాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి సూచించారు. ఈ సమావేశంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఆచారి, విఠల్, పలువురు బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# కారు గుర్తుకే ఓటేసి గెలిపించండి

- వాకర్స్‌ను కోరిన కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్



**జమ్మికుంట, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కారు గుర్తుకే ఓటేసి తనను గెలిపించాలని బీఆర్ఎస్ కరీంనగర్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్ వాకర్స్‌ను కోరారు. బిఆర్ఎస్ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ శనివారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో వాకర్స్‌తో ముచ్చటించారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ వారితో మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని అతను చేసిన అభివృద్ధి కార్యక్రమాలు వాకర్స్ కు తెలుపుతూ మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతనితోపాటు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షులు గెళ్ళు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, వార్డు అధ్యక్షులు, వార్డు కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

- కాంగ్రెస్ పాలేరు, ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల
- పాలేరు సమావేశానికి హాజరైన మాజీ మంత్రి సంభాని, పీసీసీ పరిశీలకులు






**ఖమ్మం, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ ఐకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నగరంలో బీఆర్ఎస్ ఇన్‌ఛార్జిల నియామకం

**హైదరాబాద్, ఏప్రిల్27 (జనంసాక్షి) :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సమన్వయంపై బీఆర్ఎస్ ప్రత్యేక దృష్టి సారించింది. నామినేషన్ల దాఖలు గడువు ముగియడంతో ప్రచారపర్వాన్ని పరుగెత్తించేలా పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం సీనియర్ నేతలకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ శనివారం నియోజకవర్గాల వారీగా, పలు డివిజన్లకు సమన్వయకర్తలను నియమించారు. జూబ్లీహిల్స్‌కు షేక్‌అబ్దుల్లా సోహైల్‌ను, సికింద్రాబాద్‌కు రాజీవ్‌సాగర్‌ను, అంబర్‌పేటకు దాసోజు శ్రవణ్‌ను, సనత్‌నగర్‌కు వెంకట్‌రెడ్డిని, ముషీరాబద్‌కు పీ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎండీ సలీమ్‌లను, నాంపల్లికి మహమూద్‌అలీ, ప్రభాకర్‌రావులను, ఖైరతాబాద్‌కు ఎంఎన్ శ్రీనివాస్‌ను నియమించారు.డివిజన్లకు: వెంకటేశ్వరకాలనీ– మన్నె కవితారెడ్డి, ఖైరతాబాద్–మన్నె గోవర్ధన్‌రెడ్డి, జూబ్లీహిల్స్ – వెంకటేష్, బంజారాహిల్స్ – విప్లవ్‌కుమార్, హిమాయత్ నగర్–హేమలత, బాబుయాదవ్, సోమాజిగూడ – ఆశిష్ యాదవ్.

# వివాదాల్లో తెలంగాణ పోలీసులు!

*క్రమశిక్షణకు మారుపేరుగా ఉండాల్సిన పోలీసులు గీత తప్పుతున్నారు. అనేకసార్లు పరిధిదాటి ప్రవర్తిస్తున్నారు. సొంత లాభం కోసం తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు. మహిళలతోనూ అసభ్యంగా ప్రవర్తిస్తున్నారు. రకరకాల కారణాలతో వివిధ హోదాల్లో ఉన్న పోలీసులు వివాదాల్లో చిక్కుకుంటున్నారు. పోలీసు శాఖ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారు. దీంతో నేరాలను అరికట్టాల్సిన రక్షక భటులే నిందితులుగా మారుతున్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఇలాంటి ఘటనల్లో పోలీసులపై పోలీసులే కేసులు నమోదు చేస్తున్నారు. కాగా, ఇందులో కొందరు సస్పెన్షన్లు, శాఖాపరమైన చర్యలను ఎదుర్కొంటుండగా.. మరికొందరు తమ ఇన్ ఫ్లూయెన్స్ ను ఉపయోగించి చర్యలకు చిక్కకుండా తప్పించుకుంటున్నారనే చర్చ జరుగుతున్నది.*



ఆదిలాబాద్ లో హెడ్ కానిస్టేబుల్ గా పని చేస్తున్న ఎడిపెల్లి గణేశ్ పై ఇటీవల మావల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. తనతో అసభ్యంగా ప్రవర్తించాడని ఓ మహిళ ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు.. శాఖాపరమైన చర్యలకు రిపోర్ట్ ను పంపనున్నట్లు వెల్లడించారు. గతంలో ఇందల్వాయి ఎస్ఐగా పనిచేసిన బి. మహేశ్ పై అదే పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ బుక్ చేశారు. పెండ్లయి, భార్యతో విడాకులు తీసుకున్నా.. ఆ విషయాలను గోప్యంగా ఉంచి తనతో సన్నిహితంగా ఉన్నాడని ఓ యువతి అతడిపై ఫిర్యాదు చేసింది. నిజామాబాద్ మండలంలోని ఓ విలేజ్లో నిందితురాలికి కోర్టు సమన్లు ఇవ్వడానికి వెళ్లిన రూరల్ థాణా కానిస్టేబుల్ కొండూర్ మహేశ్ బాబు 15 ఏండ్ల బాలికతో అసభ్యంగా ప్రవర్తించాడనే ఫిర్యాదుతో అతడ్ని సస్పెండ్ చేశారు. భూపాలపల్లి జిల్లా వీఆర్ లో సీఐ గా ఉన్న సంపత్ లైంగిక ఆరోపణల్లో పోక్సో చట్టం కింద కేసు నమోదై కటకటాల్లోకి వెళ్లారు. మహిళపై అత్యాచారం చేసిన కేసులో టాస్క్ ఫోర్స్ లో పని చేసిన ఇన్స్ పెక్టర్ సైతం సస్పెన్షన్ వేటుకు గురయ్యారు.

### సివిల్ వివాదాల్లోనూ..

సివిల్ వివాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోకూడదని కోర్టుల నుంచి స్పష్టమైన ఆదేశాలున్నా.. కొందరు ఖాకీల తీరు మారడం లేదు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఓ హెడ్ కానిస్టేబుల్ స్థల వివాదం కేసులో ఆయనకు మద్దతుగా పోలీసు ఉన్నతాధికారులు సైతం సివిల్ మ్యాటర్స్ లో జోక్యం చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే ఇతరుల స్థలాన్ని కబ్జా చేసి బౌండరీ కట్టుకున్నాడని, స్థల వివాదంపై విచారణ చేపట్టడానికి వచ్చిన మున్సిపల్ అధికారులతో దురుసుగా ప్రవర్తించడమే కాకుండా.. సిబ్బంది విధులకు ఆటంకం కలిగించాడని మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేయడంతో సదరు హెడ్ కానిస్టేబుల్ పై ఆదిలాబాద్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదైంది. గతంలో రియల్ ఎస్టేట్ లో పెట్టుబడుల విషయంలో వచ్చిన వివాదంలో చిక్కడపల్లి మాజీ డిఐపై కేసు నమోదైంది. రూ. 100 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు విశ్రాంత ఉద్యోగిపై మేడ్చల్ కు చెందిన ఓ ఎస్ఐ విష ప్రయోగం చేయడం సంచలనం సృష్టించింది. 2023లో కేవలం హైదరాబాద్ పరిధిలోనే 50 మంది పోలీసులు సస్పెన్షన్ కు గురయ్యారు. ఒకరిని డిస్మిస్ చేశారు.

### ఇంకా అనేక వివాదాల్లో..

స్పెషల్ బ్రాంచ్ (ఎస్బీ)లో ఏఎస్ఐగా పనిచేసే లక్ష్మణ్ బోగస్ పాస్ పోర్టులు జారీ అయ్యేందుకు సహకరించాడని హైదరాబాద్ సీఐడీ ఆఫీసర్లు అతడిని అరెస్ట్ చేశారు. నకిలీ అడ్రస్ లతో పాస్పోర్టుల కోసం అప్లికేషన్లు పెట్టుకున్న వారికి హెల్ప్ చేశాడన్నది ఆయనపై అభియోగం. హైదరాబాద్ లోని ప్రజాభవన్ బారికేడ్లను ఢీకొట్టిన ఘటనలో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ కొడుకును తప్పించడానికి హెల్ప్ చేశాడన్న ఆరోపణలపై బోధన్ సీఐ ప్రేమ్ కుమార్ పై పంజాగుట్ట పీఎస్ లో కేసు కూడా నమోదైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వంటి పోలీసు ఉన్నతాధికారులు జైలుపాలయ్యారు. ఇంకా అనేక మంది విచారణను ఎదుర్కొంటున్నారు.

### సరైన చర్యలు తీసుకోకపోవడంతో..

ఖాకీ డ్రెస్సులో కొందరు పోలీసులు దౌర్జన్యాలు, దందాలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సివిల్ తగాదాల్లో, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో తలదూర్చుతున్నారనే ఫిర్యాదులు అందుతున్నాయి. కొందరు పోలీసులు అక్రమార్కులకు వత్తాసు పలుకుతూ సెటిల్ మెంట్లు చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. అయితే అలాంటి పోలీసులపై డిపార్ట్ మెంట్ ఉన్నతాధికారులు నామమాత్రపు చర్యలతోనే సరిపెడుతుండడంతో వారు మరింత రెచ్చిపోతున్నారనే విమర్శలున్నాయి.



- ఫిరోజ్ఖాన్
సీనియర్ జర్నలిస్ట్
9640466464

# వాట్సాప్ యూనివర్సిటీ! టూల్ కిట్!

*అబద్దపు ప్రచారం కోసం దేశంలో ఒక వాట్సాప్ యూనివర్సిటీ ఉంది. ఒక టూల్ కిట్ తో ఇలా ఇందులో లక్షల మంది పని చేస్తున్నారు. ఇటీవల ఇందులోని ముగ్గురు యూపీ లోని ఒక యూనివర్సిటీ కాంపెస్ లో ఒక యువతి పైన అత్యాచారానికి పాల్పడిన సంఘటన తెలిసిందే! వీరు ఎంత ఘనమైన వారో దేశానికీ మొత్తం తెలుసు!వారి పని ఫేక్ మాటలను, విషయాలను, ప్రచారంలో పెట్టడమే! వీరంతా విచ్చలవిడిగా ఏది బడితే మాట్లాడుతారు. నేర ప్రవృత్తి ఉన్న వారే ఇందులో ఎక్కువ ఉన్నారు.నేతల అబద్దాలను,వీరు మరింత అందులో ఫేక్ ను జోడించి అంధ పీఎం మోడీ భక్తులకు సర్వ్ చేస్తూ ఉంటారు.ఇటీవల బీజేపీ అభ్యర్థి గా రంగంలో దిగిన సినీ నటి కంగనా రనోత్ దేశానికీ మొదటి ప్రధానమంత్రి సుభాష్ చంద్రబోస్ అని చెబితే, దేశ చరిత్రను వక్రీకరణ చేసి ప్రచారం చేస్తే, వాట్సాప్ యూనివరిసిటీ ఆ మాటలను వైరల్ చేసింది. పీఎం మోడీ కాంగ్రెస్ మ్యాను ఫాస్టో లో లేని విషయాన్ని, మంగళ సూత్రాలను కాంగ్రెస్ లాక్కుంటుందని చెబితే, ఆ విషయాన్ని వైరల్ చేస్తూ, కామెంట్స్ చేస్తారు. ఇతరులను అవమాన పరిచే, ముఖ్యంగా మైనారిటీ లను తక్కువ చూపే విషయాలను,20 శాతం ఉన్న మైనారిటీ ల తో,80 శాతం మంది కి,దేశానికీ ప్రమాదం లాంటి వ్యాఖ్యలను వైరల్ చేస్తూ ఉంటారు.*




ఉదయం ఒకసారి, సాయంత్రం ఒకసారి ఇలాంటి మెసేజ్ లు వస్తూ, వైరల్ అవుతు ఉంటాయి.అబ్ కిబార్ 400 పార్ అనే బీజేపీ, పీఎం నరేంద్ర మోడీ నినాదం ను ఒక ప్రకటన మాదిరి, ఇంకా పోలింగ్ పూర్తి కాకుండానే మెజారిటీ నేషనల్ ఛానల్స్ అన్ని డిబేట్ లు పెట్టి ప్రకటించేస్తుండగా, వాట్సాప్ యూనివర్సిటీ సభ్యులు దీనిని వైరల్ చేస్తున్నారు. నిజానికి దేశంలో ఈ ఫేక్ వాట్సాప్ యూనివర్సిటీ ఒక మాఫియా లాగా పని చేస్తున్నది. హిందూ - ముస్లిం, మందిర్ - మస్జీద్ పైనే ఎక్కువ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా ప్రచారం చేస్తుంటారు. అసలు జరగని సంఘటనలను జరిగినట్లు,ఎక్కడియో పాత, ఫేక్ వీడియోస్ ను పెట్టి వైరల్ చేస్తుంటారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ, ఇండియా కూటమి మ్యాను ఫాస్టో ను చాలా దగ్గరగా పౌరులు, ముఖ్యంగా యువ, మహిళా, రైతు, కూలి, కార్మిక, ప్రభుత్వ ఉద్యోగులయిన ఓటర్లు పరిశీలిస్తున్నారు.కాంగ్రెస్, ఇండియా కూటమి పట్ల నమ్మకం వారిలో కలుగుతున్నది.ఇది ఇప్పుడు ప్రధాన మంత్రి మోడీ సహా బీజేపీ నేతలు ఎవ్వరికి మింగుడు పడడం లేదు.

### రాజ్యాంగం పైనను ప్రచారం!

గతంలో ఇదే ఫేక్ వాట్సాప్ యూనివర్సిటీ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం మారబోతున్నట్లు ప్రచారం చేసింది. సమాజాన్ని తప్పుదారి పట్టించడమే దీని ప్రధాన లక్ష్యం అంటే అతిషయోక్తి కాదు. ఒక నేరం జరిగినపుడు అందులో ఒక్కోసారి రెండు, మూడు, మతాల వారు ఉన్నప్పటికీ అందులో ఒక్క ముస్లిం పేరునే ప్రచారం చేస్తూ, మిగతావారి పేర్ల ప్రస్తావనే అందులో కనిపించదు. ఇలా విద్వేషాల వ్యాప్తి కోసం, మైనారిటీల మీద ద్వేషం, కోపం పెరిగడానికి కూడ వీరు కారణం అవుతుంటారు. కరోనా సందర్భంగా కూడ ఇలాగే వీళ్ళు ఒక వర్గం వారు కరోనాను వ్యాప్తి చేసారని, ప్రచారం చేయడం, వాస్తవాలను బయట పెట్టి, న్యాయ స్థానం అది తప్పు అని చెప్పిన తదుపరి, కొందరు క్షమాపణ చెప్పడం కూడ చూసాము. నిజానికి ఈ ఫేక్ వాట్సాప్ యూనివర్సిటీ చాలా ప్రమాదకరంగా మారింది.

### దేశ సమగ్రత కోసం!

దేశ సమగ్రతకు ఇది చాలా నష్టం కలిగించే యాక్టివిటీ వీరిది!సభ్య సమాజం సమాజం వీరి తో చాలా అప్రమత్తంగా ఉండాలి. వాట్సాప్ లలో వచ్చే చాలా గుర్తు తెలియని సమాచారాలలో నిజం పాలు చాలా తక్కువ, అబద్ధం ఎక్కువ ఉంటున్నది. ఇక విషయానికి వద్దాం!మొదటి విడత 102 పార్లమెంట్ స్థానాల పోలింగ్ లో విషయం బయట పడింది. ఒక క్లారిటీ వచ్చింది. దీనిని గమనించిన బీజేపీ ఐటి సెల్ సభ్యులు, తమ వాట్సాప్ యూనివర్సిటీ సభ్యులను అలర్ట్ చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఫేక్ ప్రచారం ను ఎంత వీలు అయితే అంత వేగంగా వైరల్ చేయడం, అబద్దంను మౌత్ టు మౌత్ విస్తృతం చేయడం జరుగుతున్నది.

### రెండో విడుతలో మరింత క్లారిటీ!

ఇక రెండో విడత 88 స్థానాలకు సంబంధించి పోలింగ్ పూర్తి కాగానే ఇంకా క్లారిటీ వచ్చింది. దీనితో పీఎం నరేంద్ర మోడీ రానున్న ఐదు విడుతల పోలింగ్ పూర్తి అయ్యే నాటికి ఇంకా ఏమేమి మాట్లాడుతారో? మాజీ ప్రధానులు నెహ్రు, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ గురించి ఇప్పటికే మాట్లాడేసారు. ఎంత నెగెటివ్ మాట్లాడాలో అంత మాట్లాడి ఆయన వంతు ప్రచారం చేసేస్తున్నారు.దానిని వైరల్ చేసే వారి స్వంత యంత్రాంగం అంత వైరల్ చేసేస్తున్నది. తానా షాహీ ఖుష్ హువా అనే లెవల్ లో వారి వాట్సాప్ యూనివర్సిటీ ప్రచారం చేస్తున్నది. ఉదయం, సాయంత్రం ఈ ఫేక్ సమాచారాలను చూసి దిమాక్ అంతా అవుట్ అఫ్ ఆర్డర్ అయిపోయిన వారంతా వైరల్ కార్యక్రమంను వైరల్ అతి వేగంగా చేస్తూ సంతోష పడి పోతున్నారు. నిజం, అబద్దం సోయి లేదు!

### బుద్ది జీవులు అలర్ట్ కావాలి!

బుద్దిజీవులు అలర్ట్ అయి కౌంటర్ చేయడం మొదలు అయ్యింది! ఈ ఎన్నికలు మాములు ఎన్నికలు కావు! మన దేశం ఊపిరి, ఆత్మ అయిన రాజ్యాంగం ను, ప్రజా స్వామ్యం ను రక్షించుకునే ఎన్నికలు, అనేది గుర్తుంచుకోవాలి! బీజేపీ ని ఓడిస్తే తప్ప అది సాధ్యం కాదు! జీవించే హక్కు ను సైతం కోల్పోకుండా ఉండాలంటే బీజేపీ ని ఓడించాల్సిందే!కాంగ్రెస్, ఇండియా కూటమి విజయమే ఇప్పుడు మన దేశం సమగ్రతను, సౌభ్రాతుత్వం ను కాపాడుతుంది!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# మావోయిస్టుల ఎన్కౌంటర్ ఏకపక్ష దాడే

*ఏప్రిల్ 16వ తేదీన ఛత్తీస్గఢ్లోని కంకేర్-నారాయణపూర్ సరిహద్దు దగ్గర భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులను చంపేసాయి. ప్రభుత్వ సంస్థలు ఈ మావోయిస్టుల హత్యను ఎన్కౌంటర్గా పేర్కొన్నప్పటికీ, భద్రతా దళాలకు ఎటువంటి నష్టం లేదా తీవ్రమైన గాయాలు కూడా లేకపోవడం, మరోవైపు 29 మంది మరణించడం చూస్తే ఇది ఏకపక్ష దాడి అని ఎవరికైనా అనుమానం కలుగుతుంది. 2017 తరువాత జరిగిన అతిపెద్ద 'నక్సల్ వ్యతిరేక చర్య' గురించి ప్రధాన స్రవంతి మీడియాలో వచ్చిన నివేదికలు ఈ హత్యలకు సంబంధించిన వివరాలను వెల్లడిస్తూ, ఇది ఎన్కౌంటర్ కాదని నిస్సందేహంగా నిరూపించాయి. మృతుల్లో 15 మందికి పైగా మహిళలు ఉన్నారని మీడియా పేర్కొంది. వీరిలో చాలా మంది గ్రామాల్లో నివసిస్తున్న మావోయిస్టుల కేడర్ అని, మావోయిస్టులకు ఇన్ఫార్మర్లుగా పనిచేస్తూండవచ్చని పోలీసులు అంటున్నారు.*




నిరుపేద ఆదివాసీ మహిళలు భద్రతా బలగాల అకృత్యాలకు పదే పదే గురికావడాన్ని గతంలో చూసాం. ఉదాహరణకు, ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీన 8 గంటలపాటు జరిగిన ఎన్కౌంటర్లో 13 మంది మావోయిస్టులు మరణించారు. మరణించిన వారిలో ఒకరు కమ్లీ కుంజమ్. కమ్లీకి చెవుడు వుందని, సరిగ్గా మాట్లాడలేదని ఆమె తల్లి సోమ్లీ చెబ్తున్నారు. ఆమె మాటల్లో, "నా కుమార్తె వినలేదుబీ ఆమె చెవిటిది. ఆమె సరిగ్గా మాట్లాడలేదు కూడా. మావోయిస్టులకు ఎలా సహాయం చేస్తుంది?." మావోయిస్టులు, ప్రభుత్వ భద్రతా బలగాల మధ్య దీర్ఘకాలంగా జరుగుతున్న ఘర్షణ బస్తర్లోని ఆదివాసీ ప్రజలను, ముఖ్యంగా మహిళలను గణనీయంగా ప్రభావితం చేసింది. ఆదివాసీ మహిళలపై క్రూరమైన లైంగిక, శారీరక హింసకు భద్రతా బలగాలు పాల్పడ్డాయని అనేకసార్లు ఆరోపణలు వచ్చాయి:, రాజ్య పోలీసు సిబ్బందిపైన 16 మంది మహిళలపై అత్యాచారం, లైంగిక, శారీరక వేధింపులకు పాల్పడ్డారని వచ్చిన ఆరోపణలు ప్రాథమికంగా నిజమని 2017లో జాతీయ మానవ హక్కుల కమిషన్ గుర్తించింది.

బీజాపూర్ జిల్లాలోని తన ఇంట్లోనే భద్రతా బలగాలు తనపై అత్యాచారం చేశాయని 2018లో 23 ఏళ్ల ఆదివాసీ మహిళ చెప్పింది. ఈ ఏడాది 6 నెలల పసికందు తుపాకీ గుండు తగిలి చనిపోయింది. మావోయిస్టులు ఆ శిశువుని హత్య చేశారని పోలీసులు అంటూంటే, చెట్ల నరికివేతకు వ్యతిరేకంగా నిరసన తెలియచేస్తున్న వారిపై పోలీసులు ఢిల్లీలో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు అన్నీ మావోయిస్టులను శాంతిభద్రతల సమస్యగా చూస్తూ, గతంలో ఆపరేషన్ గ్రీన్హంట్ వంటి విభిన్న ప్రయత్నాల ద్వారా మావోయిస్టులను నిర్మూలించడానికి ప్రయత్నించాయి. నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ సమాధాన్-ప్రహార్ను ప్రారంభించింది. ప్రస్తుత ఆపరేషన్ కగార్ను ఆపరేషన్ను సమాధాన్-ప్రహార్కు పొడిగింపుగానే చూడాలి. 2023 డిసెంబరులో ఛత్తీస్గఢ్లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి, భద్రతా దళాల చర్యలు తీవ్రతరమయ్యాయి - 2024లో, పోలీసు నివేదికల ప్రకారం, 79 మంది మావోయిస్టులు మరణించారు, ఈ సంఖ్య 2023లో కంటే మూడు రెట్లు ఎక్కువ.

క్రోనీ క్యాపిటలిస్టుల, వారి సామ్రాజ్యవాద భాగస్వాముల పరిశ్రమల స్థాపనకు ఖనిజాలు అధికంగా ఉన్న అటవీ భూమిని లాక్కోవడానికి వీలుగా చట్టాలలో తీసుకువచ్చిన మార్పులతో పాటు ఈ సైనిక చర్యలను చూడాలి. "అటవీ (పరిరక్షణ) సవరణ బిల్లు, 2023"ను పార్లమెంటులో సులభంగా ఆమోదించడం లేదా షెడ్యూల్డ్ ప్రాంతాలలో గ్రామసభలకు ప్రత్యేక అధికారాలను కల్పించే షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయితీల విస్తరణ (పెసా) చట్టం-1996 అమలు కాకపోవడం, ముఖ్యంగా సహజ వనరుల నిర్వహణ, సమాజంలోని అట్టడుగు వర్గాల జీవితాల మెరుగుదల పట్ల ప్రభుత్వానికి సుముఖత లేకపోవడాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. మావోయిస్టులు సమాజంలోని అణగారిన వర్గాల తరపున సామాజిక కారణాలపై పోరాడుతూనే ఉన్నారు. పార్లమెంటరీ ఎన్నికల సందర్భంగా జరిగిన ఎన్కౌంటర్ ఘటనపై ప్రభుత్వ ఉద్దేశాల పట్ల సందేహాలను లేవనెత్తుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సాధారణంగా ప్రజలను, ముఖ్యంగా పేద ఆదివాసీలని గురించి పట్టించుకోవడం లేదని ఇది చూపిస్తుంది.

ప్రభుత్వ సైనిక చర్యలు పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలను స్పష్టంగా ఉల్లంఘిస్తున్నాయి. పౌర, రాజకీయ హక్కులపై అంతర్జాతీయ ఒడంబడికలు ప్రభుత్వాలను తమ పౌరులపై యుద్ధం చేయకుండా నిరోధిస్తాయి, సాయుధ ప్రతిఘటనతో సహా తమ ప్రాణాలను, భద్రతను అన్ని విధాలుగా రక్షించుకునే హక్కును ఈ ఒప్పందాలు తిరుగుబాటుదారులకు ఇస్తాయి. ఛత్తీస్గఢ్లోని బీజాపూర్ జిల్లాలోని సర్కేగూడ, కొత్తగూడ, రాజ్పెంట గ్రామాల్లో 2012లో ఎన్కౌంటర్ పేరుతో 17 మంది ఆదివాసీలను హత్య చేసిన ఘటనను సిడిఆర్ఓ నిజనిర్ధారణ బృందం వెలుగులోకి తెచ్చింది. ఆ తరువాత మా బృందం పరిశోధనలను మధ్యప్రదేశ్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ వికె అగర్వాల్ నేతృత్వంలోని న్యాయ కమిషన్ ఫలితాలు సమర్థించాయి. అలాగే, 2023లో, ఆదివాసీ గ్రామాలపై ప్రభుత్వం జరిపిన ఇంతకు ముందెన్నడూ ఎరుగని వైమానిక బాంబు దాడులు, పోలీసు క్యాంపుల ఏర్పాటు వ్యతిరేక ఉద్యమాలపై రాజ్య అణచివేత పైన, రోడ్ల నిర్మాణం కోసం జరిగిన అక్రమ, బలవంతపు భూ సేకరణకు సంబంధించి అనేక ఉదంతాలను, విషయాలను డాక్యుమెంట్ చేసాం. పేద ఆదివాసీలకు వ్యతిరేకంగా ప్రస్తుతమూ, గతంలోనూ సైనిక, సాయుధ బలగాలతో సహా ప్రభుత్వ యంత్రాంగాన్ని ఉపయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

మావోయిస్టు సమస్య సామాజిక రాజకీయ సమస్య అని, సైనిక పరిష్కారాల ద్వారా కాకుండా రాజకీయ చర్చల ద్వారా పరిష్కరించుకోవాల్సిన అవసరం ఉందని దృఢంగా భావిస్తున్నాం. ఆపరేషన్ గ్రీన్హంట్, సమాధాన్-ప్రహార్ లేదా కగార్ లాంటి సైనిక పరిష్కారం ద్వారా కొంతమంది మావోయిస్టులను చంపగలరేమో కానీ మావోయిస్టులను పూర్తిగా నిర్మూలించడం సాధ్యం కాదు. ఉద్యమాన్ని అంతం చేయడానికి బదులు, ఆదివాసీల జీవితాలను మెరుగుపరచడంలో చిత్తశుద్ధి ఉంటే కనక, సమాజంలోని పేద వర్గాలను మరింత పేదరికంలోకి నెట్టివేస్తున్న అభివృద్ధి నమూనాను ప్రభుత్వం అమలుచేయాలి.

**మా డిమాండ్లు:** సామాజిక-ఆర్థిక సమస్యల పరిష్కారం కోసం సాయుధ బలగాలను ఉపయోగించడాన్ని ఖండిస్తున్నాంబీ సాయుధ బలగాలను వెంటనే బ్యారక్లకు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మావోయిస్టులను నియంత్రించే పేరుతో ఆదివాసీల ఎన్కౌంటర్ హత్యలు, ఆదివాసీ మహిళల వేధింపులను ఆపివేయాలి. బలగాల కార్యనిర్వహణ పద్ధతిపై దృష్టి సారించేందుకు కాలపరిమితితో కూడిన ఉన్నత స్థాయి న్యాయ కమిషన్ను ఏర్పాటు చేయాలి. మావోయిస్టు సమస్యకు రాజకీయ పరిష్కారం కోసం షరతులు లేని సంభాషణను ప్రారంభించాలి: పెసా, ఎఫ్ఆర్ఏ చట్టాలను వాస్తవికంగా అమలు చేయడం ప్రారంభించాలిబీ అభివృద్ధి పేరుతో కార్పొరేట్ దోపిడీకోసం అటవీ, ఆదివాసీల భూముల సేకరణను ఆపాలి.

- (ఆశిష్ గుప్తా), (తపస్ చక్రవర్తి), (క్రాంతి చైతన్య)
సమన్వయకర్తలు సిడిఆర్ఓ

# ఓటుతో భవితకు బాట

ఓటుహక్కు మన
జన్మహక్కు
ఓటు ప్రజాస్వామ్య
సౌధానికి పునాది
ప్రజాస్వామ్యం
ఫరిడవిల్లాలన్న
సాంఘిక ఆర్థిక
సమానత్వం
సాధించాలన్న
మన జీవితాలు
మన తల రాతలు
మారాలన్న
పారదర్శనిక ఎన్నికల్లో
నిజాయితీ పరులైన
నాయకులకు ఓటెయి
ఓటును అమ్ముకోకు
అభివృధిని అడ్డుకోకు
సారా చీరలతో
ఓటును అలంకరించకు
బతుకును భాదల మయం
చేసుకోకు మాయ మాటలకు
చుక్క బొక్కకు
మోసపోకు
ప్రగతిని అడ్డుకోకు
ఓటు ప్రగతికి బాట
మనం వేసే ఓటుతో
నవ సమాజం
అవతరిస్తుంది
మనం వేసే ఓటు
మన భవిష్యత్తు
రాబోయే తరాల
మనుగడను
నిర్ణయిస్తుంది
రాజకీయ నాయకుల
తల రాతను మార్చే
ఆయుధం ఓటు
ఓటంటే వజ్రాయుధం
అధికార మార్పిడికి
బ్రహ్మాస్త్రం
ఓటు మార్పుకు సాధనం
ఓటు చట్ట సభల్లో
నీ గొంతు కావాలి
ఓటు శాసన
నిర్మాతను సృష్టిస్తుంది
ఓటును అమ్మకు
అభివృద్ధిని మరువకు
ఓటును ఉపెక్షించకు
యువత ఓటు పట్ల
నిర్లక్ష్యం విడనాడి
ఆన్లైన్ సోషల్ మీడియాలో
చూయించే స్ఫూర్తితో
ఓటుహక్కు నమోదుపై
శ్రద్ధ పెట్టి
ఎలక్షన్ రోజు పోలింగ్
బూతు బాట పట్టి ఓటరు
చైతన్యం ప్రదర్శించాలి
యువత ఓటుతో
భవితకు బాట
ప్రజోద్ధరణకు ఓటు
మదుపు అని తెలుసుకో
భవితను నిర్ణయించుకో
నోటుకు ఓటు ప్రగతికి
చేటు
ఓటు తూటా కంటే
గొప్పది
ఓటు రాజ్యాంగమిచ్చిన
వరం
కారాధు మనీ మధ్యం
పరం
ఓటుతో నేరచరితులను
అడ్డుకో
ఓటు అరాచకం పై వేటు
ఓటు సమర్థులకు చోటు
నీతి నిజాయితీ గల
ప్రజా ప్రతినిధిని ఎన్నుకో
అక్రమార్కులను అడ్డుకో
అభివృద్ధి ప్రగతి
శీలురను ఎన్నుకో
ఉచితాలు వద్దు
ఉద్ధరనే ముద్దు
సచ్చీలురను ఎన్నుకో
సత్వరాభివృదికి
సారధిగా నిలువు
అక్రమాలను అరికట్టి
సామాజిక న్యాయం
కోసం ఓటెయ్యి
అవినీతి అంతానికి
ఓటే వజ్రాయుధం
ఓటును అంగట్లో
అమ్ముకోకు
దేశం కోసం ఐదు
నిమిషాలు ఇవ్వండి
(కెటాయించండి)
ఐదేళ్ల పాటు మన
భవిష్యత్తును
నిర్ణయించే పోలింగ్లో
అందరూ పాల్గొనండి
అన్నసుప్రీమ్ కోర్టు చీఫ్
జస్టిస్డి 'వై చంద్రచూడ్
వాక్య మనకు
శిరోధార్యం కావాలి
ఓటుతో మెరుగైన
పాలనకు బాటేయి
పౌరులబంగారు
భవితను
ఓటే నిర్దేశిస్తుంది



- నేదునూరి కనకయ్య
అధ్యక్షులు
తెలంగాణ ఎకనామిక్ ఫోరం
కరీంనగర్
9440245771

# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటే కీలకం

మే 13న తెలంగాణ రాష్ట్రం లో పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నాయి.మొత్తం 17 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాజ్యాంగ నిర్మాతలు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుకు ప్రాధాన్యత కల్పించారు. అందుకు అనుగుణంగా భారత రాజ్యాంగంలోని 326 వ అధికరణం ద్వారా ఓటు ప్రాతిపదికన సార్వజనీన ఓటు కల్పించారు .ప్రతి ఎన్నికల్లో ఓటు వేసే విధానం ఒక్కటే కానీ ఓటు హక్కు గల్లంతు దుర్వినియోగం అవుతుంది. ప్రభుత్వ సేవలో ఉన్నవారు వినియోగించుకునే ఓటు పలు రకాలుగా వుంది.

ఎన్నికల విధి నిర్వహణలో ఉండే సిబ్బంది తపాలా బ్యాలెట్ పద్ధతి ద్వారా ఓటు వేస్తారు. 12 రకాల ప్రభుత్వ విభాగాల సిబ్బందితోపాటు ఎన్నికల్లో పాత్రికేయులు అగ్నిమాపక సిబ్బందికి కూడా తపాల బ్యాలెట్ వినియోగానికి ఎన్నికల సంఘం తొలిసారి అవకాశం కల్పించింది. ఇందుకోసం ఫారం 12వ డి లో పూర్తి వివరాలు నమోదు చేసి ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. దేశ సరిహద్దుల్లోని సైనికులు ఆయా మిలిటరీ బలగాలకు చెందిన ఉద్యోగులు సర్వీసు విధానములో తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. విధి నిర్వహణలో భాగంగా పోలింగ్ కేంద్రాలకు అందుబాటులో లేకపోవడం వల్ల తమకు సంబంధించిన వ్యక్తుల ద్వారా ఓటు హక్కు సద్వినియోగానికి ముందస్తు అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి ఓటర్ల పేర్లు జాబితాలో నమోదు చేస్తారు .అధికారులు జాబితాను సరిచూసిన తర్వాతే ఓటు వేసేందుకు అనుమతి ఇస్తారు.

ఓటు గల్లంతయిన సందర్భంలో ఓటర్ల కోసం ఎన్నికల సంఘం నిబంధనలో 42వ సెక్షన్ ద్వారా టెండర్ ఓటు హక్కు కల్పించింది. దీనికి సంబంధించిన వివరాలు ఫారం 17 బీలో నమోదు చేస్తారు. ఓటరు జాబితాలో పేర్కొన్న వివరాలను పరిశీలించి టెండరు ద్వారా ఆ వ్యక్తికి ఓటు వేయడానికి అవకాశం కల్పిస్తారు. దివ్యాంగులైన అందులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంది. దీనికోసం ఎన్నికల సంఘం బ్రెయిలీ లిపితో కూడిన ఓటింగ్ యంత్రాలను వినియోగిస్తుంది. వారు ఈవీఎంపై తమకు నచ్చిన అభ్యర్థిని గుర్తించే అవకాశం లేదు. ఇందుకోసం వ్యక్తి గుర్తింపు కార్డు ఫారం 14 లో వివరాలను నమోదు చేసి ప్రిసైడింగ్ అధికారి అనుమతి పొందాల్సి ఉంటుంది. తద్వారా 18 ఏళ్లు నిండని వ్యక్తి సహాయంతో ఓటు వేసే వీలు ఉంది.

ఓటరు జాబితాలో పేరు ఫోటో ఇతర వివరాలను సక్రమంగా ఉన్నప్పటికీ పోలింగ్ ఏజెంట్లు నకిలీ ఓటరుగా సవాలు చేయడాన్ని ఛాలెంజ్ ఓటుగా పేర్కొంటారు. ఏజెంట్లు ఆ వ్యక్తి బోగస్ అని ప్రిసెడింగ్ అధికారికి తెలియజేస్తే ఫిర్యాదును పరిశీలించి ఆ వ్యక్తి నుంచి తగిన రుసుమును తీసుకొని రసీదు ఇస్తారు. అనుమానిస్తున్న వ్యక్తి వద్ద ఉన్న ఆధారాలను ప్రిసైడింగ్ అధికారి పరిశీలించి సక్రమం అన్పిస్తే ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తారు.

పోలీసు, రక్షణ, ఇంటెలిజెన్స్, గూఢచారి వ్యవస్థలో పనిచేసే సిబ్బంది రహస్యంగా విధులు నిర్వహిస్తుంటారు. ఇలాంటివారు ప్రాక్సీ విధానంలో తమ ఓటు హక్కును గోప్యంగా వినియోగించుకుని అవకాశం ఉంది. వీరి ఓటు అలాంటి తరహా కు చెందినది. 18 ఏళ్ల నుండి ఓటరుగా నమోదైన వ్యక్తి ఎన్నికల్లో నేరుగా పోలింగ్ కేంద్రానికి వెళ్లి వినియోగించుకునేది. ఓటరు స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించు కుంటారు. సాధారణంగా ఈ ఓటు హక్కు రహస్య బ్యాలెట్ పద్ధతులు ద్వారా వినియోగిస్తారు.ఇన్ని రకాల ఓట్లు ప్రజలు సద్వినియోగం చేసుకుంటారు.



కామిడి సతీష్రెడ్డి,
తెలంగాణ సామాజిక రచయితల
సంఘం రాష్ట్ర అధ్యక్షులు
9848445134

# కాంగ్రెస్ హయాంలో తెలంగాణకు అడుగడుగునా మోసం

- జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి
- పట్నంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర తొలిదశ ఉద్యమం నుంచి మొదలుకుంటే నేటి వరకు కాంగ్రెస్ పార్టీ హయాంలో తెలంగాణ అడుగడుగున మోసమే జరిగిందని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇబ్రహీం పట్నం నియోజకవర్గం లోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు పార్టీ జెండాను ఎగరవేసిన అనంతరం జరిగిన సమావేశంలో ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు తెలంగాణను ఆంధ్రలో కలిపి మొదటి మోసానికి తెరలేపిందే కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తొలి దశ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో 369 మంది తెలంగాణ ఉద్యమకారులను కాల్చి చంపిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదేనని గుర్తు చేశారు. పెద్దమనుషుల ఒప్పందం, ఫజల్ అలీ కమిషన్ సిఫారసులు, 610 జీవో అమలు చేయకుండా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఉద్యమాన్ని ప్రారంభించి 14 సంవత్సరాలు మన తిప్పని పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కెసిఆర్ ఉద్యమాన్ని మీరు నీరుగార్చడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో కుట్రలు పన్నిందని ఉద్యమ పార్టీని నిర్వీర్యం చేయడానికి ప్రయత్నించిందని వివరించారు. కాంగ్రెస్ కుట్రలను ఛేదించి రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ 10 ఏళ్లలో అన్ని రంగాలలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెట్టారని చెప్పారు. కాంగ్రెస్ అబద్ధపు హామీలతో మోసపోయిన ప్రజలు నాలుగు నెలల వ్యవధిలోనే కాంగ్రెస్ మోసాలను తిరిగి గుర్తించారని చెప్పారు. తెలంగాణ ప్రజలకు గుండె చప్పుడుగా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో ఎల్లకాలం ఎదుగుతుందని పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో విజయం సాధించనున్నామని అన్నారు. స్వార్థ నాయకులు ఒకరిద్దరు పోయిన బిఆర్ఎస్ కు వచ్చిన నష్టమేమీ లేదని వారు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని మండిపడ్డారు. ఈ కార్యక్రమం లో యువ నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మండల పార్టీ అధ్యక్షులు బుగ్గ రాములు, కిషన్ గౌడ్, చీరాల రమేష్, రమేష్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కొప్పు జంగయ్య, అల్వాల వెంకటరెడ్డి పాల్గొన్నారు.

# తెలంగాణలోనూ మోడీ వేవ్

- ఇక్కడ అత్యధిక స్థానాలు గెలుచుకోబోతున్నాం..
- చేవెళ్ల బిజెపి ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



**శేరిలింగంపల్లి, 27 ఏప్రిల్ (జనం సాక్షి)**

యావత్ భారతదేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నరేంద్ర మోడీ వేవ్ కనిపిస్తుందన్నారు బిజెపి చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. ఎన్నికల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మాదాపూర్ హైదర్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోనూ భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలు గెలుచు కోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీని ఎన్నికల్లో న్యాయబద్ధంగా కాంగ్రెస్ ఎదుర్కోలేకపోతున్నానని ఆయన విమర్శించారు. ఆ పార్టీ ముస్లిం ఓటు బ్యాంక్ రాజకీయాలకు పాల్పడుతోం దని ఆరోపించారు. ఎంఐఎం పార్టీ కన్నా కాంగ్రెస్ పార్టీకే ముస్లిం వర్గాల ఓట్లు అధికంగా పోలవుతాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వచ్చి మతతత్వ పార్టీ అని ఆయన విమర్శించారు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా, సుప్రీంకోర్టు ఆదేశాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ముస్లిం రిజర్వేషన్లను అమలు చేస్తుందని దాని ద్వారా ఓబీసీలకు నష్టం జరుగుతుందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ముస్లిం, మైనార్టీ వర్గాల్లోని విద్యావంతులు, మహిళలు భారతీయ జనతా పార్టీకి మద్దతు తెలుపుతున్నారని ఆయన చెప్పారు. యూపీఏ హయాంలో నష్టపోయిన ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మోదీ ఆర్థిక విధానాల కారణంగా ఇవాళ లాభాల్లో నడుస్తున్నాయని కొండా విశ్వేశ్వర్ రెడ్డి తెలిపారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా మియాపూర్ ప్రాంతంలోని దివ్య శక్తి అపార్ట్ మెంట్, మయూరి నగర్ పార్క్, వేర్టెక్స్ ప్రైడ్, హైదర్ నగర్ పరిధిలోని వశిష్ట అపార్ట్ మెంట్, కావ్య గ్రీన్ అపార్ట్ మెంట్, వేర్టెక్స్ ప్రెసెంట్, వేర్ టెక్స్ కళ్యాణ్ రెసిడెన్సి, ఎస్సార్ రెసిడెన్సి, జలవాయు విహార్ కమ్యూనిటీ హాల్ తదితర ప్రాంతాల్లోని ప్రజలతో ఆయన మాట్లాడారు. 13న జరగనున్న పోలింగ్లో పాల్గొని తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, శ్రీధర్ రెడ్డి, హరిబాబు, రాజు, పలువురు కార్యకర్తలు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ



ఎన్నికల అధికారి గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

మల్కాజిగిరి జిల్లాలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలింగ్ సిబ్బందికి సంబంధించి రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు డాక్టర్ ఎం ఎస్ ప్రియాంక శుక్లా పర్యవేక్షణలో ఎన్నికల అధికారి గౌతమ్ రెండవ ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. శనివారం జిల్లా కలెక్టరేట్‌లోని ఎన్ఐసి హాల్‌లో మల్కాజ్గిరి జిల్లాకు సంబందించిన ఎన్నికల నిబంధనల ప్రకారం పోలింగ్ సిబ్బందికి సంబంధించిన రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. మేడ్చల్, మల్కాజ్గిరి, కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి, ఉప్పల్ నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 2425 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి 12230 మందిని రెండవ విడత ర్యాండమైజేషన్ ద్వారా ఎంపిక చేయడం జరిగిందని ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్ఐసి సాఫ్ట్ వెర్ వినియోగిస్తూ ఆన్ లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తీ చేయడం జరిగింది. పిఓలు, ఏపిఓలు, ఓపిఓలు ఉన్నారని తెలిపారు. ఐదు నియోజక వర్గాలకు గాను 2861 టీమ్స్ ఉన్నాయని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి రెండవ ర్యాండమైజేషన్ కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. 2425 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఓపిఓ లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్‌లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, డిఈఓ విజయ కుమారి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల బకాయి పడ్డ జీతాలను వెంటనే చెల్లించాలి




**శామీర్ పేట్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

తెలంగాణ గ్రామపంచాయతి వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ శామీర్ పేట్ సిఐటియు మండల కమిటీ సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.కిష్టప్ప అధ్యక్షతన అలియాబాద్ సిఐటియు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.శ్రీనివాసు మాట్లాడుతూ.. జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకి గత ఐదు నెలల జీతాలు ఇవ్వలేదు. కార్మికులు చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల జీతాలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'మే డే రోజున కార్మికులు అందరూ గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు మేడే జెండా ఎగిరేయాలని కోరారు. అనంతరం జరిగే సమావేశంలో అందరూ పాల్గొని జయప్రదం చేయ్యాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎం కిష్టప్ప కొరారు. ఈ సమావేశానికి తెలంగాణ గ్రామ పంచాయతి షామీర్పేట్ నాయకులు నరసింహ, ఆరోగ్యం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## తార్నాకలో మైనారిటీ ముస్లిం మహిళలు కాంగ్రెస్‌లో చేరిక

**హైదారాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనకు సీఎం రేవంత్ రెడ్డి మేనిఫెస్టో ద్వారా చెప్పిన ఆరు గారంటీల సంక్షేమ కార్యక్రమాల అమలుకు ఆకర్షితులై తార్నాక డివిజన్‌లోని వీసీ లాడ్జ్ బస్తీకి చెందిన పలు ముస్లిం మైనారిటీ మహిళలు, లాలాపేటకు చెందిన సీనియర్ నాయకులు కొమురయ్య.. జీహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, తెలంగాణ కార్మిక విభాగం అధ్యక్షులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మోతె శోభన్ రెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



## కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్‌లోకి ఆగని చేరికలు

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి రోజురోజుకు వలసలు రెట్టింపు అవుతున్నాయి. శనివారం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలో డివిజన్ అధ్యక్షుడు గణేష్, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, సయ్యద్ రషీద్‌ల ఆధ్వర్యంలో 300 మంది పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి, కొలను హనుమంత రెడ్డి, కునా శ్రీశైలం గౌడ్, నర్సారెడ్డి భూపతిరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కట్టవకప్పుకున్నారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో మల్కాజ్గిరి స్థానంలో తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

**మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి :శామీర్ పేట్ (జనం సాక్షి ):**

మల్కాజిగిరి పార్లమెంట్ మేడ్చల్ నియోజకవర్గం మూడుచింతలపల్లి మండలం జగన్ గూడ గ్రామంలోని భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆదేశాల మేరకు రైతులకు మద్దతు ధర, ఎకరానికి 500 రూపాయల బోనస్, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం కల్పించాలని రైతుల తరపున ప్రభుత్వానికి ఉత్తరాలు రాశారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి, మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిలు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ.. రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అయ్యిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె దిగి రావాలంటే కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చెరువులలో నీళ్లు మాయమైపోయాయి ఏద్దేవా చేశారు. ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరవాలని రైతుల సమస్యలను ప్రభుత్వానికి ఉత్తరాలు రాస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..!



పట్నం సునీత మహేందర్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కొలను హనుమంత రెడ్డి, నర్సారెడ్డి భూపతిరెడ్డి, కూన శ్రీశైలం గౌడ్, మేయర్ నీలా గోపాల్ రెడ్డిల ఆధ్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎంట్రన్స్ కమాన్ నుండి బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సప్తపది గార్డెన్స్ లు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమవుతుందన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు అభ్యర్థిగా తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలను రాజశేఖర్ రెడ్డి, కోలను శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, చిట్ల దివాకర్, సురేష్ రెడ్డి, ఆవుల పావని జగన్ యాదవ్, రాజేశ్వరి వెంకయ్య చౌదరి, కులం వీరేందర్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను అస్సలు సహించేది లేదు

- ఎంతటి వారినైనా వదిలి పెట్టం..
- అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- అమీన్ పూర్ తహసిల్దార్ రాధ హెచ్చరిక

**అమీన్ పూర్, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

అమీన్ పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ శివారులో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 164లో అక్రమంగా మూడు బహుళ అంతస్తు నిర్మాణాలు కొనసాగుతున్నాయి. సర్వేనెంబర్ 165 పేరుతో డాక్యుమెంట్లు చూపి, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 164లో నిర్మాణాలు చేపడుతున్నారు. పలుమార్లు నోటీసులు జారీ చేసి, స్లాబ్ కట్టర్లతో స్లాబులను తొలగించినా.. అక్రమార్కులు మాత్రం యధావిధిగా నిర్మాణాలు కొనసాగిస్తున్నా రు. సదరు అక్రమ నిర్మాణదారులపై పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అమీన్ పూర్ ఇన్ స్పెక్టర్‌కు అమీన్ పూర్ ఎమ్మార్వో రాధ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. అమీన్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఉంటాయని, క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్ 343లో సుమారు 6-18 గుంటల ప్రభుత్వ భూమిలో 70కు పైగా నిర్మించిన ఇండ్ల పర్మిషన్లు హైకోర్ట్ ద్వారా రద్దు చేయించడమేగాక, ఆ ప్రభుత్వ భూమిను స్వాధీనపరిచి అక్రమార్కులపై తదుపరి చర్యలు చట్టప్రకారంగా తీసుకోగలరని హైకోర్టు ఆదేశించడం సంగారెడ్డి రెవిన్యూ డివిజన్లో రెవెన్యూ అధికారుల గొప్ప విజయంగా భావిస్తున్నారు.



అమీన్పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట గ్రామపంచాయతీ శివారులో ప్రభుత్వ స్థలం సర్వే నెంబర్ 164లో అక్రమంగా మూడు బహుళ అంతస్తు నిర్మాణాలు నిర్మిస్తున్న అక్రమార్కులు. సర్వేనెంబర్ 165 పేరుతో డాక్యుమెంట్లు, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 164లో నిర్మాణాలు. పలుమార్లు నోటీసులు జారీ చేసి, స్లాబ్ కట్టర్లతో స్లాబులను తొలగించిన, తమకు పట్టనట్లు యధావిధిగా నిర్మాణాలు కొనసాగిస్తుండడంతో అట్టి అక్రమ నిర్మాణదారులపై పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అమీన్పూర్ ఇన్స్పెక్టర్కు ఫిర్యాదు చేసినా అమీన్పూర్ ఎమ్మార్వో రాధా. ఈ సందర్భంగా పత్రికా సమావేశంలో తహసిల్దార్ మాట్లాడుతూ అమీన్పూర్ మండల పరిధిలోని ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఉంటాయని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ సర్వే నంబర్ 343లో సుమారు 6-18 గుంటల ప్రభుత్వ భూమిలో 70కు పైగా నిర్మించిన ఇండ్ల పర్మిషన్లు హైకోర్ట్ ద్వారా రద్దు చేయించడమే కాక అట్టి ప్రభుత్వ భూమిను స్వదీనపరిచి అక్రమార్కులపై తదుపరి చర్యలు చట్టప్రకారంగా తీసుకోగలరని హైకోర్టు ఆదేశించడం సంగారెడ్డి రెవిన్యూ డివిజన్‌లో రెవిన్యూ అధికారుల గొప్ప విజయమని పెర్కొన్నారు.



## మళ్ళీ నరేంద్రమోదీయే ప్రధాని

### బీజేపీ రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డి

**వనపర్తి బ్యూరో ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

మళ్ళీ నరేంద్రమోదీ యే ప్రధానమంత్రి అవుతారని ,బీజేపీ రాష్ట్ర నేత పురుషోత్తం రెడ్డి.అన్నారు.కడుకుంట్ల గ్రామంలో మన ఎంపీ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌కి మద్దతుగా కడుకుంట్ల గ్రామంలో వనపర్తి మండల అధ్యక్షుడు సంద వెంకటేష్ ఆధ్వర్యంలో బిజెపి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోతంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ భారతదేశానికి ఎన్నో విధాలుగా అనేక పథకాలను ప్రవేశపెట్టినాడు 370 ఆర్టికల్ 500 సంవత్సరాల నుండి హిందూ సమాజం వేచి చూసిన అయోధ్య రామయ్య మందిర నిర్మాణం. ఉచిత రేషన్ బియ్యం మరుగుదొడ్ల నిర్మాణం, మహాత్మ గాంధీ ఉపాధి హామీ పథకం. రైతులకు రైతుబంధు 4నెలలకు 2000 రూపాయలు చొప్పున సంవత్సరానికి మూడుసార్లు రైతులకు ఎరువులపై సబ్సిడీ వంటి పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల జనరల్ సెక్రెటరీ వాకిటి సుదర్శన్ శక్తి కేంద్ర ఇన్చార్జిలు గోప్లాపురం వెంకటేష్, బొడ్డుపల్లి శ్రీనివాసులు, భూతు అధ్యక్షులు ఎం తిరుమలేష్ యాదవ్, ఎం రాములు యాదవ్ బొడ్డుపల్లి తిరుపతి, కే బాలయ్య పాల్గొన్నారు.

# అరుణమ్మను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి**

**మక్తల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

నమ్మించి మోసం చేయడంలో కాంగ్రెస్ నాయకులను మించిన వారు లేరని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్వ సింగిల్ విండో మాజీ చైర్మన్ బంగ్లా లక్ష్మీ కాంత్ రెడ్డి అన్నారు. శనివారం నర్వ మండల కేంద్రంలోని బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి నివాసం వద్ద బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర నాయకులు నాగు రావు నామాజీ, గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన వాకిటి శ్రీహరిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు నియోజకవర్గంలో ఎంతో శ్రమించి కృషి చేశామన్నారు. తీరా తన విరోధులను తన ప్రమేయం లేకుండా తనకు సమాచారం లేకుండా కాంగ్రెస్‌లో చేర్చుకోవడం తనను బాధించిందని అన్నారు. అందుకే ఆ పార్టీని వీడినట్లు ఆయన తెలిపారు. భారతీయ జనతా పార్టీ ఒక క్రమశిక్షణ గల పార్టీని ఈ పార్టీలో పేద ప్రజలకు న్యాయం చేసే సిద్ధాంతాలు ఉన్నందున ఆ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. పాలమూరు బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే అరుణను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని ఆయన ధీమా వ్యక్తం. అనంతరం రాష్ట్ర నాయకులు నాగోరావు నామాజీ గద్వాల మాజీ ఎమ్మెల్యే డీకే భరత సింహారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పేదల పార్టీని కాంగ్రెస్ హయాంలో స్కాములు స్కీములు నడిచాయని అన్నారు. పదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశం ప్రపంచంలోనే అగ్రగానిగా నిలిచిందన్నారు. పాలమూరులో డీకే అరుణ గెలిస్తే పాలమూరు మరింత అభివృద్ధి చేసుకునేందుకు నరేంద్ర మోడీ సహకరిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో నర్వ అమరచింత బిజెపి నాయకులు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.



# దుబ్బాకలో దుమ్మురేపిన నీలం మధు





- మిరిదొడ్డి నుంచి గాంధీ చౌక్ వరకు రోడ్ షో
- కాంగ్రెస్ శ్రేణుల వాహన ర్యాలీ
- భారీగా తరలివచ్చిన మహిళలు

**పటాన్ చెరు/దుబ్బాక (జనం సాక్షి)**

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారం శనివారం దుబ్బాక నియోజకవర్గంలో కొనసాగింది. మిరుదొడ్డి నుంచి ఆరంభమైన రోడ్ షో గాంధీచౌక్ వరకు చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు ఎంపీ అభ్యర్థి నీలం మధుకు ఘన స్వాగతం పలికారు. ప్రచార కార్యక్రమానికి భారీ ఎత్తున మహిళలు తరలివచ్చారు. మిరుదొడ్డి నుంచి గాంధీ చౌక్ వరకు భారీ వాహనాలతో ర్యాలీ చేపట్టారు. దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచార రథంలో అభివాదం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చంద్రం నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్ అల్వాల నాగులు, రవి, నరసింహులు పుట్టయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో బిఆర్ఎస్ అధినేతకు భారీ షాక్

**బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక**
**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ మహబూబ్ నగర్ పర్యటన ముగించుకున్న తరువాతి రోజే శనివారం బిఆర్ఎస్ కర్యకర్తలు పార్టీ అధినేతకు భారీ షాక్ ఇస్తూ 200 మంది బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కౌన్సిలర్ జాజిమొగ్గ నర్సింహులు , కౌన్సిలర్ పాపారాయుడు మరియు మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు మల్లు నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ మున్సిపల్ పరిధిలోని 35, 17వ వార్డు, గ్రామీణ మండలం పరిధిలోని బొక్కలోనిపల్లి, తెలుగు గూడేం, ఒబులాయి పల్లి తాండ, రాంచంద్రపూర్, ధర్మాపూర్ గ్రామాలు నుంచి భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు , కార్యకర్తలకు ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ అభివృద్ధి కోసం కలిసి వస్తున్న మీ అందరికీ సాదరంగా ఆహ్వానం పలుకుతున్నామని, కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తూ ప్రజలకు భరోసా కల్పించేందుకు పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, మైనారిటీ కార్పోరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, ఎన్‌పి వెంకటేష్, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, కౌన్సిలర్ మోయిన్ అలి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జాజిమొగ్గ నర్సింహులు, పాపారాయుడు, మల్లు నరసింహారెడ్డి ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.



# రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహబూబ్ నగర్ పార్లమంట్ నియోజకవర్గంకు జరుగనున్న ఎన్నికలలో భాగంగా రెండవ విడత ర్యాండమైజేషన్ నిర్వహించి పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు కేటాయించారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని, ఎన్.ఐ.సి సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జి.రవి నాయక్ నేతృత్వంలో సాధారణ పరిశీలకులు షేవాంగ్ గ్యాచో భూటియా సమక్షంలో ఎన్ఐసి ప్రత్యేక సాఫ్ట్వేర్ ద్వారా ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని 867 పోలింగ్ కేంద్రాలకు గాను 120 శాతంతో 1040 పోలింగ్ బృందాలను ఏర్పాటు చేసి నియోజకవర్గాలకు కేటాయించారు. ఒక్కొక్క పోలింగ్ బృందంలో ఒక పిఓ, ఒక ఏపిఓ, ఇద్దరు ఓపిఓలు ఉంటారు. నివాస, పని చేస్తున్న, స్వంత నియోజవర్గ నిబంధనలు పాటిస్తూ మహిళలకు మినహాయింపు ఇస్తూ పారదర్శకంగా ర్యాండ మైజేషన్ నిర్వహించారు. నారాయణ పేట జిల్లా పోలింగ్ కేంద్రాలకు కూడా నియోజవర్గంలో పోలింగ్ బృందాలు ఏర్పాటు చేసి ర్యాండమై జేషన్ ద్వారా కేటాయించారు. ఈ సమావేశం లో నారాయణ పేట కలెక్టర్ కోయ శ్రీ హర్ష, డిఐఓ సత్యనారాయణ మూర్తి, డైరెక్టర్ ఐటిబి సంపత్, మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో ఎన్ఐసి అధికారి, డిఐఓ, ఎం.సత్యనారాయణమూర్తి, పరిపాలన అధికారి, శంకర్, పౌరసరఫరాల శాఖ డియం. ప్రవీణ్ పాల్గొన్నారు.



# తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపాం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- పటాన్చెరులో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పటాన్చెరు ఏప్రిల్27(జనం సాక్షి)**

కెసిఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను దశాబ్ది కాలంలోనే దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని.. పటాన్చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహ సమీపంలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ..ఒక్కడితో మొదలైన బిఆర్ఎస్ ప్రస్థానం, ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నాయకత్వంలో పోరాడి సాధించుకున్న తెలంగాణను.. దశాబ్ది కాలంలో దేశానికి ఆదర్శంగా నిలిపిన ఘనత బిఆర్ఎస్‌కి దక్కిందన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తల సభ్యత్వం బిఆర్ఎస్‌కు ఉందన్నారు. ప్రతి కార్యకర్తకు 2 లక్షల రూపాయల రూపాయల ఉచిత ప్రమాద భీమా అందించడంతో పాటు, కష్టసుఖాల్లో అందగా ఉంటున్నామని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, అన్నివర్గాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. నేడు మరోసారి ప్రజల పక్షాన ప్రజా ఉద్యమం చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సంసిద్ధమైందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**గద్వాల నడిగడ్డ, ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

గద్వాల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ సందర్బంగా తెలంగాణ తల్లికి నివాళలు అర్పించి బిఆర్ఎస్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇరవై మూడేండ్ల కింద ఇదే రోజు పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి చిన్న చిన్న అడుగులతో ప్రారంబమై ఘనమైన విజయలతో ముందుకెళ్లిన చరిత్ర మన పార్టీకి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, రాజారెడ్డి, జడ్పీటీసీలు ప్రభాకర్ రెడ్డి, రాజశేఖర్, మాజీ గ్రంధాలయ చైర్మన్ జంబూ రమన్ గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, కౌన్సిలర్లు నాగిరెడ్డి, దౌలు, వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నరహరి శ్రీనివాసులు, మురళి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గోవిందు, ఉపాధ్యక్షులు ధర్మానాయుడు, ప్రధానకార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి, మల్దకల్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటన్న, వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ సత్యరెడ్డి, విక్రమ సింహ రెడ్డి, దేవాలయ చైర్మన్ జమ్మిచేడు సతీష్, మైబూబ్, రామయ్య, రిజ్వాన్, కురుమన్న, భగీరథ వంశీ, ముబీన్, ఆలూరు రామయ్య, పెద్దపల్లి అజయ్, వంట భాస్కర్, జానకి రాముడు, గంట రమేష్, బాలాజీ, పుట్ట విజయ్, గాంధీ, శ్రీనివాస్ యాదవ్, ఎం. కె.ప్రవీన్, ప్రితం, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు పాల్గొన్నారు.




# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

**బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్**

**టేక్మాల్ ఏప్రిల్ 27 (జనం సాక్షి)**

అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ టేక్మాల్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా బిబి పాటిల్ మాట్లాడుతూ..దేశంలో ప్రజలు బిజెపి కి బ్రహ్మరథం పడుతున్నారు అని పేర్కొన్నారు. ప్రపంచంలో దేశాన్ని విశ్వగురువుగా నిలిపిన మోడీకి ప్రజలు మరోసారి పట్టంకడుతారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయలేదని, ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లిందని ఎద్దేవా చేశారు. భవిష్యత్ బిజెపి దే నని బిబి పాటిల్ ధీమా వ్యక్తం చేశారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంను ఈ పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు తనను ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జైపాల్ రెడ్డి, శ్యామయ్య, రెడ్యానాయక్, ఎల్లు పేట రాజు, సిద్ధి రాములు, మల్లిక,పవన్ కుమార్, దుర్గాప్రసాద్, నవీన్ గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబ్ నగర్‌లో డీకే అరుణను గెలిపించండి

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

దేశంలో ఎవ్వరిని కదిలించిన నరేంద్ర మోడీకే ఓటు వేస్తామని అంటున్నారని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ అన్నారు . మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభంజనం కొనసాగుతుందని, కేంద్రంలో మళ్లీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమని, మూడోసారి ముచ్చటగా నరేంద్ర మోడీ ప్రధాని అవుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాష ఆక్షేపనీయంగా ఉందని, ముఖ్యమంత్రి హెూదాలో ఉండి మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా, బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు హెూదాల్లో ఉన్న డీకే అరుణ ను ఒక మహిళ అని చూడకుండా నోటికొచ్చినట్లు మాట్లాడడం ముఖ్యమంత్రి సీటుకే కలంకమన్నారు. ముఖ్యమంత్రిని అన్న విషయం మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఇది సమంజసం కాదన్నారు . కాంగ్రెస్ హయా ంలో అవినీతి ఏరులై పారిందని స్వయంగా స్వర్గీయ ప్రదాని రాజీవ్ గాంధీ ఒప్పుకున్న మాట వాస్తవం కాదా అని ఆమె ప్రశ్నించారు . పాద రృతకు మారుపేరుగా 10 సంవత్సరాల మోడీ పాలనా సాగింది కాబట్టే ప్రజలు మరోసారి మోడీ పాలనను కోరుకుంటున్నారని ఆమె పేర్కొన్నారు. బిజెపినే అసలైన సెక్యులర్ పార్టీ అని, గతంలో మీ సహచర మంత్రి (కాంగ్రెస్) షబ్బీర్ అలీ తీవ్ర వాదులు చనిపోతే వారి అంత్యక్రియలకు వెళ్లలేదా అని ప్రశ్నించారు. కాలం కలిసొచ్చింది కాబట్టే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని, మీరు మాటిచ్చిన 6 గ్యారంటీ లలో ఒక్కటి మినహా దేన్నీ అమలు పరిచారో చెప్పాలని, మీరు మాటి చ్చిన ఏ ఒక్క పథకాన్ని ఎందుకు అమలు పరచ దం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు .కాంగ్రెస్ సెక్యులర్ పార్టీ అయితే ఎందుకు రామ మందిర ప్రారంభో త్సవానికి రాలేదో చెప్పాలన్నారు. మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి చెల్లా వంశీచందర్ రెడ్డిని గెలిపించుకోలేకపోతే రేవంత్ రెడ్డి సీఎం పదవి పోతుందని భావోద్వేగాలు రెచ్చగొడుతున్నారన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి డీకే అరుణను భారీ మెజారిటీతో గెలిపించుకోవాల్సిన అవసరం మహబూబ్ నగర్ ప్రజలకు ఉందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ఇక్కడ డీకే అరుణ గెలిస్తే అత్యధిక నిధులు తెచ్చి మెహబూబ్ నగర్ ను అభివృద్ధి చేస్తుందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డితో పాటు బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.




# కోడ్ ఉల్లంఘించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి



- ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో పాస్టర్లతో సమావేశం
- ఈసికి పిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు

**పటాన్చెరువు ఏప్రిల్ 27(జనం సాక్షి)**

ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తూ పటాన్ చెరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాస్టర్లతో సమావేశం నిర్వహించారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, పటాన్చెరు టౌన్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి అధ్వర్యంలో ఎన్నికల అధికారికి పిర్యాదు చేశారు. భారత ఎన్నికల కమిషన్ అధికారికి మెయిల్ ద్వారా సైతం పిర్యాదు చేసారు. ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని చర్చి పాస్టర్లతో ప్రార్థనలు నిర్వహించి కోడ్ ఉల్లంఘనకు పాల్పడ్డారని లేఖలో పేర్కొన్నారు. మతాల వారిగా సమావేశాలు నిర్వహించి ప్రమాణం వేయించి ఎన్నికల్లో లబ్ది పొందాలని చూడడం సరికాదని తెలిపారు. మే 4న పాస్టర్లతో సమావేశంతో ఏర్పాటు చేసి క్రిస్టియన్లను మభ్యపెట్టడంతో పాటు ఈద్ ఉల్ మిలాప్ కార్యక్రమం ద్వారా ముస్లింలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. మతాల ద్వారా ప్రజల సెంటిమెంట్లను అడ్డం పెట్టుకుని పార్లమెంట్ ఎన్నికల్లో లాభపడలని చూడడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ఉల్లంఘనకు పాల్పడుతున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డిపై చర్యలు తీసుకోవడంతో పాటు ఎన్నికలు అయ్యే వరకు పార్లమెంట్ పరిధిలో ప్రచారంలో పాల్గొనకుండా బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి కార్యదర్శి సామయ్య, పట్టణ కార్యదర్శి అబ్బుల్ల పాషా, ఏఐటీయూసీ కార్యదర్శి ప్రసాద్, ఎట్టయ్య, హామీద్, రమేష్, రవి, సాయిలు, ఆసిఫ్, సునంద, జ్యోతి, వెంకట్రావ్, కిషన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల మున్సిపల్ సిబ్బందిచే స్వీప్ ర్యాలీ

**ప్రజలను ఆకట్టుకున్న కళాబృందం పాటలు**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

రాష్ట్ర ఎన్నికల సంఘం, జిల్లా కలెక్టర్ జి. రవి నాయక్ సూచనల మేరకు శనివారం జడ్చర్ల మున్సిపాలిటీ మెప్మా సిబ్బంది ఆధ్వర్యంలో "స్వీప్ ర్యాలీ" నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం నుండి చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఓటు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ ర్యాలీలో బుల్లెట్ కన్నా-బ్యాలెట్ మిన్న, ఎన్నికల పర్వం-దేశానికి గర్వం, నిర్భయంగా ఓటేద్దాం- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం, అంటూ పలు నినాదాలు చేశారు. మున్సిపల్ కమీషనర్ రాజయ్య , స్వీప్ నోడల్ అధికారి శ్రీధర్ సుమన్ నేతృత్వంలో ర్యాలీలో పలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కళాబృందాలు చౌరాస్తాలో ప్రజలను ఓటు వినియోగంపై చైతన్య పరుస్తూ పలు గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా స్వీప్ నోడల్ అధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ మాట్లాడుతూ ఓటరు చైతన్యం కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందని, అందులో భాగంగా మహిళా సంఘాలు, ప్రజలను భాగస్వాములను చేస్తూ సిబ్బంది తప్పక తమ తమ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం పెంచడం కోసం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ రాజయ్య మాట్లాడుతూ ఓటు చాలా విలువైనదని, మే13 వ తేదీన జరగబోయే లోక్ సభ ఎన్నికలో ప్రతీ ఒక్కరు ఓటు వేయాలని, ఏ ఒక్కరి ఓటు కూడా వ్యర్థం కాకుండా, అందరూ ఓటింగ్ లో పాల్గొనాలన్నారు . ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కళాజాత బృందంచే పలు ఆకర్షణీయమైన పాటలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి . ఓటర్లందరూ ఓటింగ్ లో పాల్గొనేలా తమ బంధువులు, సమీప ఓటర్లను చైతన్యం చేయాలని పాటలతో, గీతాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ నరేష్, మెప్మా జడ్చర్ల క్లస్టర్ రిసోర్స్ పర్సన్ సునీత, లక్ష్మీ, మాసూం బాబా, సాధిక్ మరియు 200 మందికి పైగా మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.







# ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు

**నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్**

**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 27(జనం సాక్షి):**

నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికలకు సంబంధించి ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లైతే ప్రజలు ఎన్నికల కమిషన్ ప్రత్యేకంగా రూపొందించిన సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు సౌరబ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వాహణపై ఏదైనా అభ్యంతరాలు ఫిర్యాదులు ఉంటే కమాండ్ కంట్రోల్ రూమ్ గ్రీవెన్స్ పోర్టల్, 1950 ను సంప్రదించాలని సూచించారు. నాగర్ కర్నూల్, వనపర్తి, గద్వాల, కలెక్టరేట్ కార్యాలయాల్లో సి విజిల్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఎన్నికల సమయంలో డబ్బు, బహుమతులు, మద్యం పంపిణీ, అనుమతి లేకుండా ప్రైవేట్ ఆస్తులపై పోస్టర్లు, ప్రచారం, ఓటర్లకు బెదిరింపులు, రాత్రి 10 గంటల తరువాత ప్రచారం తదితర వాటిపై సీ విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులకు 100 నిమిషాలలో చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. సీ విజిల్ యాప్ ద్వారా నియోజకవర్గంలోని ప్రతీ పౌరుడు తన ముందు జరిగే ఎన్నికల ఉల్లంఘనలు, అక్రమాలను నేరుగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.




# బిఆర్ఎస్‌కు పూర్వవైభవం తీసుకువద్దాం

**జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి**

**నారాయణపేట జిల్లా బ్యూరో ఏప్రిల్27(జనం సాక్షి):**

పొరపాట్లను సరి చేసుకుని పార్టీకి పూర్వవైభవం తీసుకువద్దామని నారాయణపేట జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యలయంలో 23వ ఆవిర్భావ దినోత్సవాన్ని జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే పోగొట్టుకున్నామో అక్కడే వెతుక్కోవాలి అనే వాస్తవాన్ని గ్రహించి యంపి ఎన్నికల్లో మన్నె శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించుకోనీ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని పిలుపు నిచ్చారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా భారీ మెజారిటీతో విజయం సాధించ బోతున్నామన్నారు.ఆరు గ్యారంటీలు అమలు అవుతున్నాయా లేదా అనే విషయాన్ని ప్రతీ ఇంటికి వెళ్లి అడగాలి అమలు కాకపోతే భారాస కు వేయాలని అభ్యర్థించాలన్నారు. గతంలో మన ప్రభుత్వం అమలు చేసిన పథకాలను ప్రజల్లోకి పదే పదే తీసుకెళ్లాలన్నారు.వెళ్ళే వాళ్ళను వెళ్ళనివ్వండి ఎవ్వరూ అధైర్య పడొద్దు పాత నీరు పోతేనే కొత్త నీటికి విలువ వస్తుంది రాబోయే కాలంలో కేసీఆర్ కే ప్రజలు పట్టం కడతారన్నారు. కేసీఆర్‌కు పెదలంటే అవాజ్యమైన ప్రేమ ఉందన్నారు. ప్రజలు మనకు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను అత్యంత సమర్థనీయంగా పని చేస్తామన్నారు. ఇప్పటికైనా గతంలో జరిగిన తప్పులన్నిటిని నిజాయితీగా స్వీకరించి వాటిని పునరావృతం కాకుండా జాగ్రత్త పడుతూ ముందుకెళ్లాలన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డి ని కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, ఎంపిపి అమ్మ కోళ్ల శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి అంజలి రాములు, మండల పార్టీ అధ్యక్షుడు వేపుర్ రాములు తదితరులు పాల్గొన్నారు.

# దేవదాసీల రాత మార్చింది



కాకుండా వృత్తికి సంబంధించిన మెడికల్ కళాశాలలో ప్రవేశం సాధించడం ఆ రోజుల్లో (1907) చాలా గొప్ప విషయం.

అందుకే ఆమె దేశంలో తొలి మహిళా హౌస్ సర్జన్, తొలి మహిళా డాక్టర్ కాగలిగారు. అలాగే నాటి బ్రిటిష్ ఇండియాలో తొలి మహిళా లెజిస్లేటర్, సోషల్ వెల్ఫేర్ అడ్వయిజరీ బోర్డుకు తొలి మహిళా లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తొలి డిప్యూటీ ప్రెసిడెంట్, మద్రాస్ కార్పొరేషన్‌లో తొలి మహిళ కాగలిగారు. వీటన్నిటితో పాటు 1953లో 'అవ్వరు హోమ్ (అవ్వరు ఇల్లమ్)'కు రూపకల్పన చేసి ఆ విషయంలో కూడా తొలి మహిళగా నిలిచారు. ఆడపిల్లల్ని మోసపూరితంగా ఇతర ప్రాంతాలకు తరలించి వేశ్యావృత్తిలోకి దింపడాన్ని ఆపడంలో ఆమె నెలకొల్పిన హోమ్ ప్రముఖపాత్ర పోషించింది. అలాంటి బాలికలకు, యువతులకు ఆశ్రయం కల్పించి, విద్యనందించి, స్వతంత్రంగా జీవనం గడిపే విధంగా తీర్చిదిద్దేవారు. ముఖ్యంగా ముస్లిం, హరిజన బాలికలకు స్కాలర్‌షిప్‌లను అందించి మరింతగా ప్రోత్సహించేవారు. ముత్తులక్ష్మి తల్లి చంద్రమ్మాళ్ నిమ్న వర్గానికి చెందిన తమిళ స్త్రీ. తండ్రి యస్.నారాయణ సామి ఉన్నత వర్గానికిచెందిన అయ్యర్. అభ్యుదయ భావాలు గల నారాయణసామి తన కుటుంబాన్ని, బంధువర్గాన్ని ఎదిరించి దేవదాసి అయిన చంద్రమ్మాళ్‌ను పెండ్లి చేసుకున్నారు. ఒక మహోన్నతమైన, మానవీయ విలువను నిలిపినందుకు ఆయన బంధువర్గం ఆయనను దూరం పెట్టింది. అందుకు ఆయన బాధపడలేదు. వీరిద్దరికీ కలిగిన కూతురే ముత్తులక్ష్మి. తండ్రి నుండి అభ్యుదయ భావాలు పుణికి పుచ్చుకుని పెరిగింది. కూతురి ఆలోచనలు పసిగట్టిన తండ్రి నారాయణసామి కూతురిని విద్యావంతురాలిగా, మానవతామూర్తిగా చూడాలనుకున్నారు. అందుకే ఆమెను స్కూలుకు పంపడం ప్రారంభించారు. ఆ రోజుల్లో అదొక సాహసోపేతమైన చర్య. ఆమె ఒక ఉపాధ్యాయురాల్కె బాలికలకు విద్యనందించాలని తండ్రి నారాయణసామి ఆశించారు. కానీ, ఆమె అంతకన్నా ఉన్నతంగా ఎదిగి, అనేక సంస్కరణలకు కారణమైంది.

యుక్త వయసు రాగానే పెండ్లి చేసి పంపడం ఆనాటి ఆచారం. కానీ, ముత్తులక్ష్మి స్వంత నిర్ణయాలు తీసుకోగల స్థాయికి చేరుకుంది. అందుకే ఉన్నత విద్యకోసం ఆరాటపడిరది. మెట్రిక్యులేషన్ పూర్తి కాగానే అక్కడి మహారాజా కళాశాలలో ప్రవేశం కోసం అర్జీ పెట్టుకుంది. ఆడపిల్ల కళాశాలలో ప్రవేశిస్తే అబ్బాయిలంతా ఆమె ఆకర్షణలో పడిపోతారని, వారి చదువు చెడిపోతుందని ఆ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు ఇతర విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున వ్యతిరేకించారు. ఆ ప్రాంతపు పొడుకొట్టై మహారాజుకు అది అనవసరమైన రాద్ధాంతమని అనిపించింది. ఆయన వ్యతిరేకతల్ని పట్టించుకోకుండా ముత్తులక్ష్మికి ప్రవేశం కల్పించారు. పైగా ఆమె సాహసానికి మెచ్చి స్కాలర్‌షిప్ కూడా ప్రకటించాడు. ఆ రకంగా ఆమెకు ఎదురైన అడ్డంకులు తొలగిపోయాయి. ఉన్నత విద్యకు ద్వారాలు తెరుచుకున్నాయి.

1914లో ముత్తులక్ష్మి తన ఇరవై ఎనిమిదవ యేట 1872 నేటివ్ మ్యారేజ్ యాక్ట్ ప్రకారం సుందరరెడ్డిని వివాహం చేసుకున్నారు. తనను జీవిత భాగస్వామిగా సమాన స్థాయిలో గౌరవిస్తానని, తన నిర్ణయాలు తాను తీసుకునే స్వేచ్ఛ ఉండాలన్న హామీని కాబోయే భర్త నుండి తీసుకున్న తర్వాతనే ఆమె సుందరరెడ్డితో వివాహానికి ఒప్పుకున్నారు. అలా వివాహమైన తర్వాత ఆమె పేరుకు రెడ్డి అనే పదం జతకూడిరది. వారికి ఇద్దరు కుమారులు. ఒకరు డాక్టర్ కృష్ణమూర్తి, మరొకరు రామ్మోహన్. తమిళ సినిమా నటుడు జెమిని గణేశన్, ముత్తులక్ష్మికి అల్లుడు. తోడబుట్టిన సోదరి క్యాన్సర్‌తో చనిపోవడంతో ఒక డాక్టర్‌గా ఆమె క్యాన్సర్ ఆస్పత్రిని ప్రారంభించారు. అంతేకాదు, మహిళలకు, పిల్లలకు ప్రత్యేకంగా ఆస్పత్రులుండాలన్నది ఆమె ఆలోచన. అందువల్ల మెటర్నిటీ, చిల్డ్రన్స్ హాస్పిటల్ అనే కాన్సెప్ట్ ఆమెదే అయ్యింది. 1926లో ఆమె ప్యారిస్‌లో జరిగిన ఉమెన్స్ కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు. లెజిస్లేటర్‌గా తన అనుభవాలను, ఆలోచనలను ఆమె "మై ఎక్స్‌పీరియన్స్ యాజ్ ఎ లెజిస్లేటర్" పేరుతో 1930లో గ్రంథస్థం చేశారు. 1947లో ఎర్రకోట మీద ఆవిష్కరించిన తొలి భారతీయ పతాకంపై దేశంలోని ముఖ్యమైన వారి పేర్లు రాశారు. అందులో ముత్తులక్ష్మి పేరు కూడా ఉంది. గాంధీజీ, అనీబిసెంట్, సరోజినీనాయుడు లాంటి దేశనాయకులతో ఈమెకు సన్నిహిత సంబంధాలుండేవి. బహుముఖ ప్రతిభతో అనేక రంగాలలో కృషి చేస్తూ దేశసేవ చేసిన ముత్తులక్ష్మి కృషిని భారత ప్రభుత్వం గుర్తించి 1956లో పద్మభూషణ్ అవార్డును ప్రకటించింది.

# ఆదర్శాల ఐఏఎస్ అధికారి అనుపమ



వస్తు వినిమయ సంస్కృతి వెర్రితలలు వేసి యువత బుర్రల్ని చెడగొట్టి, ఫక్తు మెటీరియలిస్టులుగా, ఎలాంటి ఆశయాలు, ఆదర్శాలు లేని మొనాటనస్ వ్యక్తులుగా రూపొందిస్తున్న ప్రస్తుత రోజుల్లో ఒక యువ ఐఏఎస్ అధికారి సాహసం, ధీరత్వం, ప్రజానుకూల ధోరణి గురించి తప్పకుండా చెప్పుకోవాల్సి ఉంది. కరెన్సీ కట్టల చుట్టూ పరిభ్రమిస్తూ, ఆ కరెన్సీ కట్టల కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ, సమస్త వస్తువుల్ని కల్తీ మయం చేస్తున్న అక్రమ వ్యాపారుల ఆటకట్టించిన టి.వి. అనుపమ గురించి ఈ నెల ఆదర్శంలో తెలుసుకుందాం!

టి.వి. అనుపమ కేరళ ప్రభుత్వంలో పనిచేస్తోంది. 2010 ఐ.ఏ.ఎస్ బ్యాచ్‌కి చెందిన అనుపమ ప్రస్తుతం ఫుడ్ సెక్యూరిటీ కమీషనర్‌గా పనిచేస్తోంది. కేరళలో ఆమె పేరు వింటేనే అక్రమ, కల్తీ వ్యాపారుల వెన్నులోంచి ఒణుకు పుట్టుకొస్తోంది. ఎలాంటి ఒత్తిళ్ళను ఖాతరు చేయకుండా, రాజకీయ నాయకుల జోక్యాన్ని ధిక్కరిస్తూ పలు ప్రాంతాల్లో వ్యాపార సంస్థలపై దాడులు చేస్తూ అక్రమ వ్యాపారుల గుండెల్లో రైఫిళ్ళు పేలుస్తోంది. 15 నెలల స్వల్పకాలంలో ఆరువేల కల్తీ ఆహార శాంపిళ్ళను సేకరించి కోర్టులో దాఖలు చేసింది. కల్తీకి పాల్పడిన 700 మందిమీద కేసులు వేయించింది. ఆమె కఠిన వైఖరికి జడిసి కల్తీ వ్యాపారులు తమ కల్తీ వ్యాపారాలను బంద్ చేసుకోవాల్సి వచ్చింది. ఎవ్వరినీ లెక్కచేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ఆమె చేసిన దాడులు దేశవ్యాప్తంగా ఆమె పేరు మారుమోగేలా చేశాయి. దేశంలో అత్యంత సమర్థవంతమైన, కఠిన వైఖరితో, ఎక్కడా రాజీపడకుండా పనిచేసే ఐ.ఏ.ఎస్ అధికారిగా పేరుపడ్డారు అనుపమ.

అనుపమ నిర్వహించిన అసంఖ్యాక దాడుల్లో దొరికిన కల్తీ ఆహార పదార్థాలన్నింటిలోను మోతాదుకు మించిన క్రిమి సంహారకాలు (300%) మిళితమై ఉన్నట్లు రుజువైంది. ఇంత ఎక్కువ స్థాయిలో కల్తీ చేసిన క్రిమిసంహారకాల వల్ల ప్రజారోగ్యం కుంటుపడడం ఖాయం. వీటన్నింటినీ పకడ్బందీగా అరికట్టి, దాడులు చేసి, కేసులు పెట్టి శిక్షలు పడేలా చేయడం ద్వారా అనుపమ కేరళ ప్రభుత్వంలోనే గుడ్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. ప్రజల నుంచి అనూహ్య స్పందనతో పాటు ప్రభుత్వ వ్యవస్థల పట్ల వారిలో నమ్మకం పెరగడం విశేషం.

ప్రజలు తనకిస్తున్న ఆదరణని, సమ్మతిని ఆసరాగా తీసుకుని అనుపమ కొత్త కార్యక్రమానికి తెరతీసింది. మార్కెట్‌లో లభ్యమవుతున్న కల్తీ, రసాయన మిళిత కూరగాయలు, పండ్లకు ప్రత్యామ్నాయంగా తమ పెరళ్ళలో సాధ్యమైనంత వరకు తామే తమకవసరమైనవి పండించుకోవాలని పిలుపునిచ్చి, విపరీతంగా ప్రచారంలో పెట్టింది. ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. కేరళ ప్రభుత్వం కూడా దీనికి సముచిత ప్రచారం కల్పించడంతో ప్రజలు ముందుకొచ్చి తమ పెరళ్ళను పచ్చదనంతో అలంకరించుకుంటూ కూరగాయల పెంపకం మొదలుపెట్టారు. అప్పటికే కేరళ అంతా రూఫ్ గార్డెనింగ్ చాలా ప్రాచుర్యంలో ఉంది. కేరళలో విడుదలైన ఒక సినిమా రూఫ్ గార్డెన్‌లను పెద్ద స్థాయిలో ప్రచారం చేయడంవల్ల ఎంతోమంది గృహిణులు రూఫ్ గార్డెనింగ్‌లో నిష్ణాతులై తమ తమ ఇళ్ళపైన మిద్దెల మీద పూలు, పండ్ల వనాలను పెంచుతున్నారు.



అనుపమ ఇచ్చిన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ కూరగాయలను తామే పండించుకోవడం వల్ల ఆదాయం, ఆరోగ్యం పొందడంతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి దిగుమతయ్యే 70 శాతం కూరగాయల దిగుమతి ఆగిపోయేలా చేశారు. అంటే పొరుగు రాష్ట్రాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన 70 శాతం కూరగాయలను కేరళ ప్రజలే తమ తమ ఇళ్ళల్లో పండిస్తున్నారు. అనుపమ కృషి ఏ స్థాయిలో ఉందో దీన్నిబట్టే మనం అర్థం చేసుకోవాలి.

ప్రజల రక్షణ కోసం, ప్రజలకు సేవ చేయడం కోసమే నియమితమయ్యే ప్రభుత్వాధికారులు ఎ.సి.గదుల్లో ఉంటూ, ఎ.సి. కార్లలో తిరుగుతూ ప్రజలకు అందుబాటులో లేకుండా అధికారిక దర్పం, మందీ మార్బలంతో ఊరేగే దేశంలో అనుపమలాంటి నిబద్ధత కలిగి, ప్రజలను ప్రేమించే అధికారులు రాష్ట్రానికి ఒక్కరున్నా చాలు. ప్రజలు వారిని గుదిబండల్లా కాకుండా గుండెల్లో పెట్టుకుని ప్రేమిస్తారు. ప్రజల నాడిని పట్టుకున్న ఆదర్శాల అనుపమకు జేజేలు చెప్పాల్సిందే.





# ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీస్ ప్రారంభం






**ప్రారంభించిన కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, వై.విక్రమ్, డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి**

**ఖమ్మం, ఏప్రిల్ 27 (జనం సాక్షి):**
ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ ఆఫీసును ఖమ్మంలోని పాత సిపిఐ బిల్డింగ్ కాంప్లెక్స్‌లోని మొదటి అంతస్తులో శనివారం ప్రారంభించారు. కార్యాలయాన్ని 54వ డివిజన్ కార్పొరేటర్ మిక్కిలినేని మంజుల, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై. విక్రమ్, ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్ కుమార్ కూరపాటి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంచల్ యూనివర్సిటీ రీజినల్ కార్యాలయాన్ని ఖమ్మం నగరంలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు అవసరమైన అన్ని విద్యా సంబంధిత విషయాలను తెలియజేస్తూ వారికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఖమ్మం జిల్లా లోని ఇంజనీరింగ్ విద్యార్థుల సౌకర్యం కోసం మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయమన్నారు. యూనివర్సిటీలో విద్యను అభ్యసించే జిల్లా విద్యార్థులు విద్యనభ్యసించే జిల్లా విద్యార్థులు శిఖరాలు అధిరోహించి దేశ విదేశాలలో దేశ విదేశాలలో స్థిరపడాలన్నారు. అందుకోసం ఈ కార్యాలయం వారధిలా ఉపయోగపడాలని సూచించారు.

కార్యక్రమంలో ప్రముఖ జర్నలిస్ట్ సయ్యద్ ఖదీర్, ఉత్తరాంచల్ యూనివర్సిటీ సౌత్ ఇండియా ఆథరైజ్డ్ అడ్మిషన్ పార్టనర్ శీలం రామకృష్ణారెడ్డి, వెంకీస్ కంప్యూటర్స్ యజమాని వెంకీనాయుడు, యూని వర్సిటీ అడ్మిషన్ డైరెక్టర్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 8886661866, 8886861866 నెంబర్కు సంప్రదించాలని రామకృష్ణారెడ్డి కోరారు.

# చేవెళ్ల ప్రజలంతా కొండా వెంటే : కొండా సంగీతా రెడ్డి

**హైదరాబాద్, 27 ఏప్రిల్ (జనంసాక్షి) :**

సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ సెగ్మెంట్ లోని ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉంటారన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హోటల్ దస్ పల్ల లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడు తూ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నిత్యం ప్రజలందరికీ అందుబాటులో ఉండే నాయకుడని అన్నారు. చేవెళ్ల ప్రాంతంలోని ప్రజలంతా తమ తమ పార్టీలను పక్కనపెట్టి వ్యక్తిగతంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతునిస్తున్నారని చెప్పారు. మే 13న జరగనున్న ఎన్నికలో అర్బన్ ప్రాంత ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొనాలని కొండా సంగీతా రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజలంతా తమ కోసం, తమ పిల్లల భవిష్యత్తు కోసం నరేంద్ర మోడీని ఎన్నుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు, ఐటీ నిపుణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు కృష్ణ చైతన్య రాజీనామా



**ఖమ్మం, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**
బిఆర్ఎస్ పార్టీకి బీఆర్ఎస్ యువజన విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య శనివారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకు పంపారు. తన రాజీనామా కు గల కారణాలను మాత్రం లేఖలో పేర్కొన లేదు. కష్టాల్లో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి కృష్ణ చైతన్య రాజీనామా చేయడం పెద్ద దెబ్బగా భావించవచ్చు.

పార్లమెంట్ ఎన్నికల సమయం లో ఇలా పార్టీని ఒక్కొక్కరుగా వేయడంతో జిల్లాలో పార్టీ బల హీన పడే అవకాశం ఉంది. పార్టీ బలోపేతం చేయటంలో తన వంతు కృషి చేశారు.




# ఈ ఎన్నికల్లో చరిత్ర తిరగరాయాలి

- తెలంగాణ పోరాటం చరిత్ర
- తెలంగాణ బిల్లుపై మొదటి ఓటు వేయడం అదృష్టం
- బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ఎంపీ అభ్యర్థి నామ, మాజీ మంత్రి పువ్వాడ, ఎమ్మెల్సీ తాతా మధు, వద్దిరాజు

**ఖమ్మం, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :** బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు శనివారం ఖమ్మంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన జెండా ఆవిష్కరణ ,పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావం కెసిఆర్ నాయకత్వంలో సాగిన తెలంగాణ ఉద్యమం, తొలి ప్రభుత్వం ఏర్పాటు, రాష్ట్రం సాధించిన అభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించారు ఎన్టీఆర్ ఏవిధంగానైతే అధికారంలోకి వచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసి చరిత్ర తిరగరాశారో అదే విధంగా కెసిఆర్ నాయకత్వంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చరిత్రను తిరగ రాస్తుందని చెప్పారు. పార్లమెంటులో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టి నప్పుడు తాను మొదటి ఓటు వేయడం తన అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చాలా సంతోషంగా ఉందన్నారు. అందరి కష్టం వల్లే తెలంగాణ సాధించుకుని రాష్ట్రంలో తొలి ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను చరిత్ర ఉన్నంతకాలం గుర్తుంచు కుంటారని చెప్పారు. ఎంతో మంది త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణ యూ కాపాడుకోవాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ముందుకు సాగి ఇంటింటికి వెళ్లి తనను గెలిపించి కేసీఆర్‌కు అండగా నిలవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు తాతా మధు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు, బస్సు విజయకుమార్, ఆర్జేసీ కృష్ణ, నాగరాజు బిచ్చాల తిరుమల రావు, ఉప్పల వెంకటరమణ, తాజుద్దీన్, బొమ్మెర రామ్మూర్తి, సుబ్బా రావు, తదితరులు పాల్గొన్నారు.

# బిజెపితోనే బీసీలకు న్యాయం



**ఖమ్మం, (జనం సాక్షి) :** దేశంలో బిజెపితోనే బీసీలకు న్యాయం జరుగుతుందని ఒక బీసీ ప్రధానిగా మోడీ బీసీలకు న్యాయం చేస్తాడని బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోదం ఆశాభావం వ్యక్తం చేశారు. ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు వీరు గౌడ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బీసీ సన్నాహక సదస్సుకు ఆయన హాజరై మాట్లాడారు. బీసీల ఐక్యతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని దేశ ప్రధాని బీసీ కావడం గర్వకారణం అన్నారు. మోడీ 10 సంవత్సరాల్లో దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఖమ్మం పార్లమెంటు గెలిపించి మోడీకి గిఫ్టుగా ఇస్తే దేశ చరిత్రలో ఖమ్మం చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి విజయ రామారావు, ఓబిసి రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్, భాను ప్రకాష్, రేఖ సత్యనారాయణ, జ్వాలా నరసింహారావు,రుద్ర మాధవ్, బోయినపల్లి చంద్రశేఖర్, సుధాకర్, అల్లిక అంజయ్య, సరస్వతి తదితరులున్నారు.



# నంది వనపర్తిలో బిజెపి ఇంటింటి ప్రచారం

**ఇబ్రహీంపట్నం ,ఏప్రిల్ 27 (జనం సాక్షి) :**
యాచారం మండలంలోని నందివనపర్తిలో శుక్రవారం రాత్రి బిజెపి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన బిజెపి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పనులపై ఆయన ప్రజలకు వివరించారు. పదేండ్ల కాలంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకా లను తీసుకొచ్చిందని గుర్తు చేశారు. ఓటర్లంతా బిజెపిని గెలిపించాలని కోరారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజలకు వివరిం చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు

# దేశంలో ఖమ్మం చరిత్ర సృష్టించబోతుంది

- దశాబ్దాలుగా పాలించిన పాలకులకు చెంపపెట్టు వినోద్ రావు గెలుపు
- విలేకరుల సమావేశంలో పొంగులేటి, వినోద రావు



**ఖమ్మం, ఏప్రిల్ 26 (జనంసాక్షి) :**
ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ గెలుపుతో ఖమ్మం, దేశంలో బిజెపి చరిత్ర సృష్టించబోతుందని బిజెపి జాతీయ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్ర ల సహించార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోదరవతో కలిసి మాట్లాడారు. ఢిల్లీలో తల్లి కొడుకు పాలన తెలంగాణలో కుటుంబ పాలన తో ప్రజలు విసిగిపోయారని మాయమాటలతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆటలు సాగవని బిజెపి కి ఓటు వేస్తే మోడీకి వేసినట్లేనని ఈ గడ్డమీద పుట్టిన బిడ్డ తాండ్ర వినోద రావు గెలుపు జిల్లా అభివృద్ధికి ఉపయోగపడుతుందన్నారు. దేశంలో 400 సీట్లు పైగా బిజెపి గెలవబోతుందని మోడీ ప్రవేశపెట్టిన పథకాలే బిజెపి గెలుపుకు నాంది అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసిందని జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి వారి కుటుంబాలు ఒకరికి సీటు ఇప్పించుకోవడం కోసం విశ్వ ప్రయత్నాలు చేసి నిన్నటి వరకు అభ్యర్థి కోసం కొట్లాడుకున్న వీరు ప్రజా సమస్యల పరిష్కరిస్తార వారికి పదవులే ముఖ్యమని ప్రజలతో సంబంధం లేదన్నారు. కానీ బిజెపి ప్రజలతో మమేకమై ఉంటుందని ప్రజా క్షేత్రంలో ఓడిన గెలిచిన ప్రజల మధ్యన బీజేపీ నాయకులు ప్రజా సమస్యలపై పోరాడుతారన్నారు. అభ్యర్థి వినోద్ రావు మాట్లాడుతూ ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా కూడా ఈ గడ్డ బిడ్డగా ఆశీర్వదిస్తున్నారని తప్పకుండా బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని ప్రజలు హామీ ఇస్తున్నారని వారి మాటలు వింటుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ కుమ్ములాట, ఇక టిఆర్ఎస్ పని అయిపోయిందని ఆ పార్టీలను చూసే పరిస్థితి లేదని పేర్కొన్నారు. తప్పకుండా ఈసారి కమలం ఖమ్మం లో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, అల్లిక అంజయ్య, కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, అనంత్ ఉపేందర్ గౌడ్, శ్యామ్ రాథోడ్, నున్న రవి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తా..

## కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ బైరు దుర్గయ్య

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ మంత్రి ఆర్డీఆర్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజలకు సమస్యలు ఉంటే నా వద్దకు రావద్దని... నేనే మీ వద్దకు వస్తానని ప్రతి వార్డులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకుంటా నని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు బైరు దుర్గయ్య గౌడ్ తో పాటు పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న సందర్భంగా తాళ్లగడ్డలో ఏర్పాటు చేసిన సభలో కాంగ్రెస్ పార్టీ కండువాను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. బైరు దుర్గయ్య అజాతశత్రువు అని ఆయన ఇంట్లో ప్రతి ఏటా తొలి బోనం తానే ఎత్తే వాడిని అన్నారు. ఈసారి మళ్లీ బోనం ఎత్తుతానని అందరం బాగుండాలని, ఆ తల్లిని కోరుకుంటానన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో నేను సాంకేతికంగా ఓడినప్పటికీ నైతికంగా గెలిచానన్నారు. పదేళ్లు మంత్రిగా చేసిన ఆయన వెంట పదిమంది లేరని, నా ఇంటి వద్ద వందలమంది నేడు సమస్యలంటూ వస్తున్నారన్నారు. సామాన్యులు, పేదలు అనేక ఇబ్బందులు పడితే పట్టించుకోలేదని, నేడు ప్రజా దర్బార్ పెట్టి ఫోన్ చేసిన నిమిషాల్లో సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి వార్డులో కార్యాలయాన్ని ఏర్పాటు చేసి,తానే ప్రజల వద్దకు వచ్చి 15 రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహించుకొని సమస్యలు పరిష్కరించుకుందామన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమని, ప్రజల చేత ఎన్నికైన ప్రభుత్వమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలో కొన్ని మొదలు పెట్టామని ఎన్నికల కోడ్ వల్ల కొంత అంతరాయం ఏర్పడిందన్నారు.త్వరలో జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లను పిలిపించి పట్టణ, నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు చేర్చే బాధ్యత తమదేనని అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేయగలిగింది చెబుతుందని, చెప్పింది ప్రతిదీ చేస్తుందని ఇది ప్రజలందరికీ తెలుసన్నారు.అనంతరం పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులకు కండువాలు కప్పి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర పార్టీ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, కౌన్సిలర్లు సిరివెళ్ల లక్ష్మీకాంతమ్మ, రాపర్తి శ్రీనివాస్, కొండపల్లి దిలీప్ రెడ్డి, గందూరి రమేష్, శనగాని రాంబాబు గౌడ్, సిరివెళ్ల శబరి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఛాయా సోమేశ్వర ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ ఆరాదే



**నల్గొండటౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి):** నల్లగొండ పట్టణంలోని పానగల్ లో గల శ్రీ చాయస్వామే శ్వరాలయాన్ని హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ అలోక ఆరాదే శనివారం సందర్శించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంత రెడ్డి ఆధ్వర్యంలో చీఫ్ జస్టిస్ మరియు హైకోర్టు జడ్జెస్ కి వేద పండితులచే పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం చీఫ్ జస్టిస్ గర్భగుడిలోని శివలింగానికి ప్రత్యేక అభిషేకాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు చీఫ్ జస్టిస్ శ్రీ ఆరాదే మాట్లాడుతూ ఇలాంటి ప్రాచీన దేవాలయాలను మనం కాపాడుకోవాలని అన్నారు. అనంతరం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి మరియు ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ జ్ఞాపకాన్ని అందజేసి ఆలయ విశిష్టతను మరియు చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక ఆరాధే మరియు హైకోర్టు జడ్జెస్ బి. విజయసేన్ రెడ్డి, టి. వినోద్ కుమార్, కే లక్ష్మణ్, జిల్లా జడ్జ్ ఎం. నాగరాజు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్ర కుమార్, ఏ ఎస్ పి రాముల నాయక్, డీస్పీ శివరాంరెడ్డి, ఆలయ ఈవో సత్యనారాయణ, ఆలయ అర్చకులు అజయ్ కుమార్, ఉదయ్ కుమార్, రామలింగేశ్వర శర్మ, సోమశేఖర్, రవి, భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలి




**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్, వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా, రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు మాట్లాడుతూ, నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలన్నారు. శాఖలు సమన్వయంతో విధులు నిర్వర్తించాలన్నారు. పోలింగ్, ప్రచారం, వ్యయ పర్యవేక్షణ బృందాలు క్రియాశీలకంగా పనిచేయాలన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కు 72 గంటల ముందు ఎంసిసి బృందాలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణా ఎంతో ఉపయోగంగా ఉంటుందని, శిక్షణ ను సద్వినియోగం చేసుకొని, విధుల్లో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఓటర్ టర్నోవర్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వీప్ కార్యాచరణ విస్తృత పరచాలన్నారు. పోలీస్ పరిశీలకులు చరణ్ జీత్ సింగ్ మాట్లాడుతూ, నిఘా పకడ్బందీగా చేపట్టాలని, సీజర్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ, లోకల్ పోలీసులు తనిఖీలు పెంచాలని ఆయన తెలిపారు. వ్యయ పరిశీలకులు అరుణ్ ప్రసాత్ కృష్ణ సామి, శంకర ఆనంద్ మిశ్రా లు మాట్లాడుతూ, వ్యయ పర్యవేక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజర్ ల విషయంలో నియమ నిబంధనలు పాటించాలన్నారు. రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, ఎన్నికల ఏర్పాట్లను గురించి వివరించారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7 గురు సహాయ రిటర్నింగ్ అధికారులు, 7 అసెంబ్లీ సెగ్మెంట్లకు ఉన్నట్లు తెలిపారు. అదనంగా ఇద్దరు సహాయ రిటర్నింగ్ అధికారులు గా డిఆర్డీఓ, జడ్పీ సిఇఓ లు ఉన్నారన్నారు. అందరు ఓటర్లకు ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మ్యాన్ పవర్, ఎంసిసి, బందోబస్తు, శిక్షణ, ఎక్సైజ్, ఏఎంఎఫ్, రవాణా, వ్యయ పర్యవేక్షణ, కంట్రోల్ రూం, సువిధ అనుమతులు, పోస్టల్ బ్యాలెట్ తదితర నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా నియోజకవర్గంలో చేపడుతున్న చర్యల గురించి వివరించారు.ఈ సమీక్ష లో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్ ఈవీఎంలనుభద్రపరిచిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు ఎస్పీ రాహుల్ హెగ్డే తో కలిసి శనివారం పరిశీలించారు. స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, ఫైర్ అలారమ్స్ భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈసీఐ నిబంధన ప్రకారం ఈవీఎం స్ట్రాంగ్ రూములను పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు ఈవీఎం స్ట్రాంగ్ రూములను పరిశీలించి నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మధుసూదన్, తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, మార్కెటింగ్ శాఖ డిఎం శర్మ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెండో విడత శిక్షణా తరగతులకు హాజరు కావాలి

## జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** రెండో విడత శిక్షణ తరగతులకు తప్పక హాజరు కావాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు తెలిపారు. శనివారం జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్.ప్రియాంకతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మే 3 , 4వ తేదీలలో నిర్వహించే శిక్షణ తరగతులకు పిఓలు, ఏపీఓలు తప్పక హాజరు కావాలని పేర్కొన్నారు. నిర్లక్ష్యం వహించిన వారిపై సెక్షన్ 28 ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. జిల్లా అధికారులు తమ దిగువ స్థాయి సిబ్బందికి శిక్షణా తరగతుల ఉత్తర్వులను అందజేసి, శిక్షణ తరగతులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఎన్నికల విధుల్లో హాజరై సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ట్రైనింగ్ జరిగే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్లలో పోస్టల్ బ్యాలెట్లు ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు.విధులు నిర్వహిస్తున్న సిబ్బంది తమ సొంత ప్రాంతాలలో ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగం కొరకు క్యాజువల్ లీవ్ వారి పని చేసే శాఖ అధికారుల ద్వారా పర్మిషన్ లెటర్ పెట్టాలన్నారు. తహసిల్దార్లు, ఎంఈఓలు సెక్టోరల్ అధికారులు పోలింగ్ కేంద్రాలను పరిశుభ్రంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయించి ధ్రువీకరణ పత్రం సంతకం చేసి పంపాలని ఆదేశించారు.సెక్టోరల్ అధికారులు, బూత్ లెవెల్ అధికారులు,పంచాయతీ సెక్రటరీలు వారికి కేటాయించిన విధులను జాగ్రత్తగా నిర్వహించాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద నలుగురు విలేజ్ పోలీస్ వాలంటీర్స్ ఉంటారని,పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తారని పేర్కొన్నారు.ఈ ఎన్నికల్లో అన్ని పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు తెలిపారు. నాలుగు నియోజకవర్గాల ఎన్నికల అధికారులు పోలింగ్ కొరకు కావాల్సిన బస్సుల యొక్క వివరాలను ఎన్నికల పర్యవేక్షకులకు పంపించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు మూడు రోజుల్లో పూర్తయ్యే అవకాశం ఉందని ,అధికారులు నిరంతరంగా పర్యవేక్షిస్తూ, ధాన్యం కొనుగోళ్లను పూర్తి చేయాలని కోరారు. శుక్రవారం సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ లో జరిగిన సంఘటనలో చాకచక్యంగా వ్యవహరించి గన్ని బ్యాగులను హమాలీలకు అందజేసి, దగ్గర ఉండి 30 వేల బస్తాలు ధాన్యం కాంటాలయ్యే విధంగా చర్యలు తీసుకున్న మార్కెటింగ్ శాఖ డిఎం నాగేశ్వర శర్మను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, అధికారులు, పీవోలు, ఏపీవోలు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

## ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్



**ఖమ్మం బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి)** జిల్లాలో జరిగే పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు. నూతన కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్, పెద్దపల్లి పార్లమెంట్ రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్, పార్లమెంట్ ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి. కోల్టే తో కలిసి పోలింగ్ సిబ్బంది రెండవ దశ ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది రెండో ర్యాండమైజేషన్ లో అసెంబ్లీ సెగ్మెంట్ల కేటాయింపు ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1459 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని , వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపిఓ లను కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని తెలిపారు. ఖమ్మం అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 355 పోలింగ్ కేంద్రాలకు, పాలేరు అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 290 పోలింగ్ కేంద్రాలకు, మధిర అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఉన్న 268 పోలింగ్ కేంద్రాలకు, వైరా అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 216 పోలింగ్ కేంద్రాలకు, సత్తుపల్లి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని 294 పోలింగ్ కేంద్రాలకు పారదర్శకంగా ఎన్.ఐ.సి. సాఫ్ట్వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసామని తెలిపారు. ఈ ర్యాండమైజేషన్ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ లు మయాంక్ సింగ్, మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, కలెక్టరేట్ ఏవో అరుణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సామాజిక సమ్మేళన కార్యక్రమం



**హుజుర్ నగర్, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** పట్టణంలోని శ్రీ లక్ష్మి నరసింహ ఫంక్షన్ హాల్ లో భారతీయ జనతా పార్టీ నల్లగొండ పార్లమెంట్ సూర్యాపేట జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు అంబల్ల నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో సామాజిక సమ్మేళన కార్యక్రమం జరిగింది. శనివారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హైదరాబాద్ మాజీ మేయర్ సుభాష్ చంద్ర జీ, నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా బీసీ కమిషన్ ఏర్పాటు చేయడం జరిగింది. రాజ్యాంగబద్ధంగా అదేవిధంగా బీసీలను మొదటిసారి 27 మంది కేంద్ర క్యాబినెట్ మినిస్టర్స్ చేయడం జరిగినది. బీసీల కోసం వైద్య, విద్య రంగంలో 27% రిజర్వేషన్లు, విశ్వవిద్యాలయాలలో వారికి 27% ఉద్యోగ కల్పన, బీసీల కోసం విశ్వకర్మ యోజన పథకాలు, బీసీలలో కనుమరుగవుతున్న చేతివృత్తులను పెంపొందించడానికి అందులో సాంకేతికతను రూపొందించడానికి ఈ విశ్వకర్మ యోజన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర నాయకురాలు చల్లా శ్రీలత రెడ్డి, రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి బోలిశెట్టి కృష్ణయ్య, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ ప్రభారీ చాడా శ్రీనివాస రెడ్డి, ఓబిసి మోర్చా నాయకులు రాజు యాదవ్, సీనియర్ నాయకులు నూనె సులోచన, అంజి యాదవ్, అసెంబ్లీ కో-కన్వీనర్ గుండెబోయిన వీరబాబు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మీ వెంటే నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి



**ఖమ్మం అర్బన్, ఎప్రిల్ 27 (జనంసాక్షి)** అపుడే తెలతెలవారు తుండగా.. మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని.. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ.. క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసు కుపోయారు రఘు రాం రెడ్డి.సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# నన్ను గెలిపించండి మీ గొంతుకనవుతా

## టూరిస్టుల్లా వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దు

## ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు




**ఖమ్మం టౌన్, ఏప్రిల్ 27(జనంసాక్షి)** నేను ఖమ్మం జిల్లా రైతు బిడ్డను..ఇక్కడే పుట్టి పెరిగి ఇక్కడే బతికాను ...వారితోనే నిత్యం కలిసి మెలిసి జీవితాంతం ఉంటాను .. నా తల్లి గారి పుట్టిన వూరు కొక్కిరేణి గ్రామం..నా గొంతిలో ప్రాణం ఉన్నంత కాలం నా ప్రజలతోనే వారి మధ్యలోనే ఉంటా...ఈ ఎన్నికల్లో మీ ఆశీర్వాదంతో మళ్లీ పార్లమెంట్ కు వెళ్లి ప్రజా సమస్యలపై కొట్లాడి మరింత అభివృద్ధి కి కృషి చేస్తానని బీఆర్ ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం ఖమ్మం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో నామ మాట్లాడారు.గత రెండు ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపితే పార్లమెంట్లో తెలంగాణ గొంతుకనై విభజన హామీలు, ప్రాజెక్టులు, నిధులు ,అనేక సమస్యల పైన గళాన్ని పార్లమెంట్లో వినిపించి వాటిని సాధించానని చెప్పారు. నా జీవితం తెరిచిన పుస్తకం అని , ఎప్పుడూ 24 గంటలు మా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయని అన్నారు. పార్టీలకతీతంగా ప్రజా సేవచేస్తున్నానని తెలిపారు .ఎవరు ఏ పని మీద ఆఫీసుకు వచ్చిన, ఢిల్లీ వచ్చిన అందర్నీ కలుపుకొని వారికి అండగా ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు .ఎక్కడికి వెళ్లినా ఆరాటం..నా పోరాటం జిల్లా ప్రజల గురించే ఆలోచన చేసుకుంటానని తెలిపారు.ఆ రెండు పార్టీల ఎంపీలు ఏనాడు తెలంగాణ గురించి గానీ జిల్లా ప్రజల సమస్యల గురించి గానీ పార్లమెంట్ లో మాట్లాడలేదని తెలిపారు. జిల్లాలో జరిగిన అభివృద్ధి వెనక తన కృషి ఎంతో ఉందని తెలిపారు. రైల్వేలైన్లు , అండర్ వాసులు, జాతీయ రహదారులు, రైల్వేస్టేషన్ అభివృద్ధి ,సిసి రోడ్లు వివిధ పథకాల కింద జరిగిన అభివృద్ధి వెనుక తన కృషి ఉందని చెప్పారు .కేంద్రంపై ఒత్తిడి తెచ్చి నిధులను తీసుకువచ్చి జిల్లాలో అభివృద్ధికి ఖర్చు చేశానని చెప్పారు .కేంద్రం పై పోరాటం చేయడం వల్లనే ఎన్నో సాధించామని చెప్పారు. తన తల్లి గారిది తిరుమలాయ పాలెం మండలం కొక్కిరేణి గ్రామమని, 10వ తరగతి వరకు పాల్వంచ లో, ఇంటర్ కొత్తగూడెంలో చదివానని నామ గుర్తు చేశారు. ఇక్కడి ప్రజలతో నాకు రాజకీయాల్లోకి రాకముందు నుంచే అను బంధం ఉందని, సంపాదించిన దానిలో తన కన్నబిడ్డలకు పెట్టుకున్నట్లే జిల్లా ప్రజలకు కూడా పెట్టుకున్నానని చెప్పారు. ప్రజాసేవలోనే ముందుకు సాగుతున్నానని, మళ్లీ ఆశీర్వదించి పార్లమెంట్ కు పంపాలని కోరారు .తన తండ్రి నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేసిన సంగతి తెలిసిందేనని పేర్కొన్నారు. కరోన సమయంలో 5 జిల్లాల్లో శానిటైజర్ , మాస్కులు భారీగా పంపిణీ చేయడం జరిగిందని, మంచినీటి ఎద్దడిని ఎదు ర్కొన్న గ్రామాలకు ట్యాంకర్లు పంపి ప్రజల దాహార్తిని తీర్చడం జరిగిందని గుర్తు చేశారు .ఏ సమస్య వచ్చినా నా ఇంటి సమస్య గా భావించి ప్రజా సమస్యలు పరిష్కరించడం జరిగిందని గుర్తు చేశారు .. నమ్మశక్యం కాని విధంగా ఎంతో అభివృద్ధి చేసిన కెసిఆర్ కు అండగా నిలవాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు .తెలంగాణ గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే బీఆర్ఎస్ ఎంపీలు చేయ వలసిన బాధ్యత అందరిపైనా ఉందని నామ చెప్పారు .పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ జిల్లా ఎల్లలు , జిల్లా నైసర్గిక స్వరూపం, జిల్లా సమస్యలు తెలియనటువంటి వ్యక్తులు పోటీలో ఉన్నారని అన్నారు. జిల్లా గురించి ప్రజా సమస్యల గురించి నిత్యం ప్రజల మధ్య ఉండే నామను గెలిపిస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధి స్తుందని అన్నారు . జిల్లా చరిత్ర తెలియని వ్యక్తులకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు .జిల్లా అభివృద్ధితో ఎటువంటి సంబంధం లేనివ్యక్తులను తిప్పికొట్టాలని అన్నారు. టూరిస్టుల్లా వచ్చే వారిని ప్రజలు నమ్మవద్దని అన్నారు .ఏడు నియోజకవర్గాల ప్రజలు నామను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపేందుకు సంసిద్ధంగా ఉన్నారని తెలిపారు .అందరి వాడైన నామ జీవితం తెరిచిన పుస్తకమని, అజాత శత్రువు అని, ఆయనకు ఓటు వేసి పార్లమెంటుకు పంపాల న్నారు. కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేయాలన్న తెలంగాణ వాణి పార్లమెంట్లో వినిపించా లన్న నామ ను మంచి మెజార్టీతో గెలిపించాలని మధు చెప్పారు .మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా ఖమ్మం జిల్లా ప్రజలతో అవినాభావ సంబంధం కలిగి ఉన్న నామను గెలిపించాల్సిన బాధ్యత అందరిపైనాఉందన్నారు .ఆయన గెలుపు ద్వారా మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు .ఈ నెల 29 ,30 తేదీల్లో జరిగే కేసీఆర్ బస్సు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాట్లా డుతూ 60 ఏళ్ల పాటు ప్రజల్ని గోస పెట్టిన కాంగ్రెస్ ను తరమాలని అన్నారు.ఈ సమ యంలో నామ లాంటి నాయకుడు లోక్సభలో ఉండాలని ,తద్వారా తెలంగాణ మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు.అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. అలవికాని హామీలు తో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వంద రోజుల్లోనే ప్రజల విశ్వాసం కోల్పోయిందని వద్దిరాజు రవిచంద్ర అన్నారు కాంగ్రెస్ పార్టీ వల్ల ఒరిగేది ఏమీ లేదని ,ఉన్న ఏకైక రాజ్యసభ సీటును కేసీఆర్ బిసి లకు ఇచ్చారని, కెసిఆర్ ను బీసీలంతా కాపాడుకోవాలని అన్నారు .విలేఖర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,ఉప్పల వెంకట రమణ, ఉద్యమ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.







## గూగుల్‌లో నా ప్రస్థానం
# మరువలేను

**సంస్థ సీఈవో సుందర్ పిచాయ్ భావోద్వేగం**

**వాషింగ్టన్:** ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్‌లో ఉద్యోగం సంపాదించడం టెకీలకు ఓ కల. అలాంటి సంస్థకు భారత్ నుంచి వెళ్లిన ఓ కుర్రాడు ఏకంగా సీఈఓ అయ్యాడు.ఒక ఉద్యోగిగా చేరి, దానిని నడిపించే స్థాయికి ఎదిగాడు. ఆయనే సుందర్ పిచాయ్ తన 20 ఏళ్ల గూగుల్ ప్రస్థానాన్ని వెల్లడిస్తూ తాజాగా ఇన్‌స్టాగ్రాంలో పెట్టిన పోస్టు ఆకట్టుకుంటోంది. ''ఏప్రిల్ 26, 2004.. గూగుల్‌లో నాకు మొదటిరోజు. అప్పటి నుంచి ఎన్నో మార్పులు వచ్చాయి. సాంకేతికత, మా ఉత్పత్తులను వినియోగించే వారి సంఖ్య..ఇలా ఎంతో మారింది. అలాగే నా జుట్టు కూడా. ఈ 20 ఏళ్లలో మారని అంశం ఒకటి ఉంది. ఆ అద్భుతమైన కంపెనీలో పనిచేస్తున్నప్పుడు నేను పొందే థ్రిల్ ఇప్పటికీ మారలేదు. ఇందులో భాగమైనందుకు నేను ఎంతో అదృష్టవంతుడినని భావిస్తున్నాను" అంటూ '20' నంబర్ ఉన్న చిత్రాన్ని షేర్ చేశారు. 2004లో ప్రొడక్ట్ మేనేజర్‌గా చేరిన నాటిది, ప్రస్తుత ఐడీ కార్డును పంచుకున్నారు. ఈ పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటోంది. మీ జుట్టు తగ్గింది.. గూగుల్ ఆదాయం పెరిగిందని ఒకరు చమత్కరించారు. మీరు నా రోల్ మోడల్ సర్, మీ నిబద్ధత గొప్పది అంటూ మరికొందరు పోస్టులు పెట్టారు. ఒక సాధారణ ఉద్యోగిగా గూగుల్‌లోకి అడుగుపెట్టిన సుందర్ పిచాయ్ఆ సంస్థ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. గూగుల్ క్రోమ్, ఆండ్రాయిడ్, గూగుల్ డ్రైవ్ ఇలాంటి గొప్ప గొప్ప ఆవిష్కరణలన్నీ ఆయన ఆలోచనల నుంచే పుట్టుకొచ్చాయి. ఆ కష్టానికి ప్రతిఫలంగా 2015లో ఆయనకు సీఈవో పదవి దక్కిన సంగతి తెలిసిందే.

# ఐటీ దారెటు?

**తగ్గుతున్న ఉద్యోగులు.. టాప్-5 కంపెనీల్లో 69 వేల మంది!**



**జనంసాక్షి:**దేశంలోని ప్రధాన ఐటీ కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య నానాటికీ క్షీణిస్తోంది. సాధారణంగా ఐటీలో ఎప్పుడూ ఉద్యోగుల సంఖ్య పెరగడమే కానీ తగ్గడం అరుదు.అలాంటిది ఒక్క హెచ్‌సీఎల్ టెక్నాల జీస్ మినహా మిగిలిన ప్రధాన ఐటీ కంపెనీల్లో ఇదే ధోరణి కనిపిస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 69 వేల మేరకు ఉద్యోగుల సంఖ్య క్షీణించింది. ఇటీవల ఆయా కంపెనీలు వెలువరించిన త్రైమాసిక ఫలితాల సందర్భంగా ఈవిషయం వెల్లడైంది. ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడమే దీనికి కారణమన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇన్ఫోసిస్ హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ విప్రో టెక్ మహీంద్రా ఇటీవల త్రైమాసిక ఫలితాలను ప్రకటించాయి. ఆయా సంస్థల లాభనష్టాలతో పాటు ఉద్యోగుల సంఖ్యను కూడా ప్రకటించాయి. ఈ గణాంకాలను గమనిస్తే.. మొత్తంగా 69,167 మంది ఉద్యోగులు తగ్గినట్లు తెలుస్తోంది. టీసీఎస్‌లో 13,249 మంది, విప్రోలో 24,516, ఇన్ఫీలో 25,994, టెక్ మహీంద్రాలో 6,945 మేర ఉద్యోగుల తగ్గుదల నమోదైంది. ఒక్క హెచ్‌సీఎల్ టెక్నాలజీస్‌లో మాత్రమే ఉద్యోగుల సంఖ్య 1,537 మేర పెరిగింది. అంటే టాప్-5 కంపెనీల్లో ఉద్యోగుల సంఖ్య పెరిగింది ఒక్క హెచ్‌సీఎల్‌లో మాత్రమే. ఈ పరిస్థితి ఉద్యోగార్థులను కలవరపెడుతోంది.ఓవైపు ఉద్యోగుల సంఖ్య తగ్గిన వేళ.. మళ్లీ ఫ్రెషర్లను నియమించుకోవడంపై ఆయా కంపెనీలు దృష్టి సారిస్తుండడం ఊరట కల్పించే అంశం. 2024-25 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ సుమారు 40 వేల మందిని, హెచ్‌సీఎల్ 10 వేల మంది, టెక్ మహీంద్రా 6 వేల మంది ఫ్రెషర్లను నియమించుకోనున్నట్లు ప్రకటించాయి. కేవలం క్యాంపస్ నుంచే కాకుండా ఆఫ్ క్యాంపస్ నుంచి ఫ్రెషర్లను నియమించుకొనేందుకు సన్నాహాలు చేస్తున్న ట్లు ఇన్ఫోసిస్ తెలిపింది. ప్రస్తుతానికి కంపెనీలు మార్జిన్‌లను మెరుగుపరుచుకోవడంపై దృష్టి సారించాయని, వృద్ధి బాటలోకి రాగానే ఉద్యోగాల నియామకాలు ప్రారంభమవుతాయని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ సమయంలో ఏఐ సాంకేతికత కారణంగా అవసరం మేర మాత్రమే ఉద్యోగులను నియమించుకునే అవకాశమూ ఉందని అభిప్రాయపడుతున్నారు. ఉద్యోగుల సంఖ్య తగ్గినా ఆశ్చర్యపోనవసరం లేదన్న విశ్లేషణలూ వినిపిస్తున్నాయి.

## త్వరలో హైబ్రిడ్ కారు

**అందుబాటు ధరకే : మారుతీ**



ముంబయి: దేశంలో అందుబాటు ధరకే హైబ్రిడ్ కార్లను తీసుకొచ్చేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దేశీయ కార్ల తయారీ దిగ్గజం మారుతీ సుజుకీ కంపెనీ నుంచి ఈ కారు రాబోతోంది.ఇందుకోసం జపాన్‌కు చెందిన సుజుకీ కంపెనీ చిన్నపాటి హైబ్రిడ్ కార్ల తయారీపై పని చేస్తోంది. ఈవిషయాన్ని మారుతీ సుజుకీ ఛైర్మన్ ఆర్‌సీ భార్గవ వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న కార్ల కంటే ఎక్కువ మైలేజీతో ఇవి రానున్నాయని తెలిపారు. మారుతీ సుజుకీ త్రైమాసిక ఫలితాల వెల్లడి అనంతరం మీడియాతో మాట్లాడిన సందర్భంగా ఆయన ఈ విషయం వెల్లడించారు.టయోటా హైబ్రిడ్ కార్లలో వినియోగిస్తున్న సాంకేతికత ఖర్చుతో కూడుకున్నదని ఆర్‌సీ భార్గవ ఈసందర్భంగా పేర్కొన్నారు. దీనివల్ల హైబ్రిడ్ కార్ల ధరలు ఎక్కువగా ఉంటున్నాయని చెప్పారు. దీంతో తక్కువ ఖర్చుతో నడిచే హైబ్రిడ్ కార్లను తీసుకురావాలన్నదే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. ఇందుకోసం చిన్నపాటి హైబ్రిడ్ కార్ల టెక్నాలజీపై సుజుకీ పని చేస్తోందని తెలిపారు. హైబ్రిడ్ కార్లపై జీఎస్టీని తగ్గించాలని కోరారు. అప్పుడే అందుబాటు ధరలో మెరుగైన హైబ్రిడ్ కార్లను దేశీయ రోడ్లపై చూడడం సాధ్యపడుతుందన్నారు.దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలపై 5 శాతం జీఎస్టీ విధిస్తుండగా.. హైబ్రిడ్ కార్లపై 43 శాతం ట్యాక్స్ పడుతోంది. హైబ్రిడ్ కార్లపై జీఎస్టీ తగ్గించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఇప్పటికే ఆర్థిక మంత్రిత్వశాఖ దృష్టికి తీసుకెళ్లారు. హైబ్రిడ్ వాహనాలపై 5 శాతం, ఫ్లెక్స్ ఇంజిన్ వాహనాలపై 12 శాతానికి తగ్గించాలని కోరారు. దీనిపై జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. పన్ను తగ్గించడం ద్వారానే హైబ్రిడ్ విస్తరణ ఆధారపడి ఉంటుందని భార్గవ పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత దీనిపై స్పష్టత వస్తుందన్నారు. మరోవైపు మారుతీ సుజుకీ తన తొలి ఎలక్ట్రిక్ కారును ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తోంది.

## గుడ్ల ధరలు

| హైదరాబాద్ | వరంగల్ |
|---|---|
| ₹ 3.75 | ₹ 3.77 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**

| | 22 క్యారెట్లు | 24 క్యారెట్లు |
|---|---|---|
| హైదరాబాద్ | ₹65,350 | ₹71,290 |
| చెన్నై | ₹66,150 | ₹72,160 |


**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹87,000

## రంగులు మారుస్తున్న వాట్సప్

ప్రముఖ ఇన్‌స్టంట్ మెసేజింగ్ యాప్ వాట్సప్ మరో అప్‌డేట్‌తో యూజర్లను అలరించింది. నిన్న మొన్నటి వరకు వాట్సప్ యాప్ మొత్తం బ్లూ కలర్ థీమ్‌లో ఉండేది. ఇప్పుడు దాని స్థానంలో గ్రీన్ ఇంటర్ ఫేస్‌ను అందుబాటులోకి తెచ్చింది. ప్రశాంతత, స్థిరత్వం, ఇన్స్పిరేషన్‌కు మారుపేరైన బ్లూ కలర్‌ను స్థానంలో గ్రీన్ కలర్ ఇంటర్ ఫేస్‌ను ఎందుకు అందుబాటులోకి తెచ్చిందా అని యూజర్లు చర్చించుకుంటున్నారు.వాట్సప్ మాతృసంస్థ మెటా అధినేత మార్క్ జుకర్‌బర్గ్ యూజర్లకు ఆధునిక, కొత్త అనుభవాన్నిఅందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తద్వారా వినియోగం సైతం మరింత సులభ్తరం కానుందన్నారు. ఇక, ఇంటర్ పేస్, రంగులు, చిహ్నా ల రంగుల్ని సైతం మార్చినట్లు వాట్సాప్ ఓ ప్రకటనలో తెలిపింది.రంగు మార్పు కంటే వాట్సప్ వినియోగించే యూజర్ ఎక్స్‌పీరియన్స్‌ను మరింత మెరుగు పరిచేందుకు యాప్‌లో మార్పులు చేపట్టినట్లు వాట్సప్ వెల్లడించింది. దీంతో పాటు వాట్సప్ తన మెసేజ్ కీబోర్డ్‌లలో కొన్ని పదాలను క్యాపిటలైజ్ చేసింది. కొంతమంది వినియో గదారులు ఆన్‌లైన్, టైపింగ్ మొదటి అక్షరాలను క్యాపిట లైజ్ చేసినట్లు చెబుతున్నారు.

## సందేశ్‌ఖాలీలో ఆయుధాలు
# సీబీఐ పనే

**దర్యాప్తు సంస్థపై టీఎంసీ ఆరోపణలు**



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్‌లోని సందేశ్‌ఖాలీలో సీబీఐ సోదాలు నిర్వహించిన నేపథ్యంలో అధికార పార్టీ తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల కమిషనర్ ను ఆశ్రయించింది.ఎన్నికల సమయం కావడంతో తమతో సహా ప్రతిపక్షాల ప్రచారాన్ని అడ్డుకునేందుకు కేంద్రంలోని భాజపా.. సీబీఐని ప్రయోగిస్తోందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై ఈసీకి ఫిర్యాదు లేఖను అందించింది.''శాంతిభద్రత అనేది రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. ఎన్నికలు జరుగుతున్న వేళ.. సందేశ్‌ఖాలీలోని ఓ ప్రదేశంలో ఎలాంటి సమాచారం లేకుండా సీబీఐ ఉద్దేశపూర్వకంగా సోదాలు నిర్వహించింది. నేషనల్ సెక్యూరిటీ గార్డుకు చెందిన బాంబ్ స్క్వాడ్‌తో సహా అదనపు బలగాలను దించింది. భారీ సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నామని సీబీఐ అధికారులు చెబుతున్నారు. రాష్ట్రంలో పూర్తిస్థాయి బాంబు స్క్వాడ్ అందుబాటులో ఉంది. ఇది సీబీఐ చేసే ఆపరేషన్‌కు సహాయం చేయగలదు. కానీ, దర్యాప్తు సంస్థ మాత్రం ఎలాంటి సహాయం కోరలేదు" అని ఫిర్యాదులో పేర్కొంది.''ఒకవేళ ఆయుధాలను దర్యాప్తు సంస్థ రహస్యంగా అమర్చే అవకాశం లేకపోలేదు. ఈ విషయాన్ని తెలుసుకోవడం ఎంతో ముఖ్యం. ఆయుధాలు స్వాధీనం చేసుకొంది టీఎంసీ బహిష్కృత నేత షాజహాన్ షేక్ బంధువు ఇంట్లో అని మీడియాకు తప్పుడు సమాచారం అందించారు. ఓటర్లలో భయాందోళనలు సృష్టించేందుకే ఇదంతా చేస్తోంది. ఎన్నికల సమయంలో ఏ దర్యాప్తు సంస్థ కూడా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, కార్యకర్తలపై చర్యలు తీసుకోకుండా తక్షణమే మార్గదర్శకాలను జారీ చేయాలి. ఈసీ స్పందించాల్సిన సమయం ఆసన్నమైంది" అని కోరింది.టీఎంసీ బహిష్కృత నేత షాజహాన్ షేక్.. సందేశ్‌ఖాలీలోని మహిళలపై అత్యాచారం చేశారన్న కేసులో మరింత విచారణ జరపాలని కలకత్తా హైకోర్టు సీబీఐని ఆదేశించిన విషయం తెలిసిందే. సీబీఐ దర్యాప్తును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ క్రమంలోనే సీబీఐ అధికారులు షాజహాన్ షేక్ బంధువు ఇంటినుంచి భారీ సంఖ్యలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.



## నా రాజకీయ అరంగ్రేటం కోసం
# మొత్తం దేశం ఎదురు చూస్తోంది

**అమేఠీలో పోటీపై రాబర్ట్ వాద్రా వ్యాఖ్యలు**

**ఢిల్లీ:** కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ అల్లుడు, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా ఎన్నికల్లో పోటీచేసే సూచనలు బలంగా కనిపిస్తున్నాయి. ఆయన యూపీలోని అమేఠీ నియోజకవర్గం నుంచి పోటీపై పదేపదే మాట్లాడటం అందుకు ఊతమిస్తోంది. తాజాగా మరోసారి అదే తరహా వ్యాఖ్యలు చేశారు. తాను క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని దేశం మొత్తం కోరుకుంటోందని వ్యాఖ్యానించారు. ''నిత్యం ప్రజల మధ్య ఉండే నేను క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని దేశం మొత్తం కోరుకుంటోంది. తాను ఎప్పుడూ వారి ప్రాంతంలోనే ఉండాలని ఆశిస్తున్నారు. 1999 నుంచి నేను అమేఠీలో ప్రచారం చేస్తున్నాను. సిటింగ్ ఎంపీ స్మృతి ఇరానీ తానిచ్చిన హామీలను నెరవేర్చలేదు" అని అన్నారు. "అమేఠీ నుంచి మీ పోటీ ఉంటుందా..?" అని అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. రెండు దశల పోలింగ్ సరళిని గమనించిన తర్వాత భాజపా కంటే కాంగ్రెస్ ముందంజలో ఉందన్నారు. " ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. కేంద్రదర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోన్న భాజపాను వదిలించుకోవాలని అనుకుంటున్నారు.

## జాతీయం అంతర్జాతీయం

## అందాల పోటీల్లో భామ..

**విజేతగా నిలిచిన 60 ఏళ్ల మహిళ..చరిత్రలో ఫస్ట్‌టైం**

**జనంసాక్షి:**అందాల పోటీలు.. దీని కోసం ప్రతి ఏడాది ఎంతో మంది యువతులు పోటీ పడుతుంటారు. ఇందుకు ఫిట్‌నెస్, అందం, మోడలింగ్‌తోపాటు అనేక విషయాల్లో అవగాహన అవసరం.సాధారణంగా అందాల పోటీలంటే యువతులే గుర్తొస్తారు. అయితే ఈ పోటీల్లో విజేతగా గెలిచేందుకు వయసు అడ్డు కాదనే విషయాన్ని నిరూపించింది ఓ మహిళ. ఏకంగా ఆరు పదుల వయసులో టీనేజీ అమ్మాయిలతో పోటీ పడి అందాల పోటీల్లో కిరీటాన్ని నెగ్గి చరిత్ర సృష్టించింది. ఈ అరుదైన దృశ్యం అర్జెంటీనాలో వెలుగుచూసింది.అర్జెంటీనాకు చెందిన అలెజాండ్రా మరీసా రొడ్రిగోజ్(60) వృత్తిరీత్యా న్యాయవాది, జర్నలిస్ట్. ఇటీవల బ్యూనస్ ఎయిర్స్ ప్రావిన్స్‌లో అందాల పోటీలు జరిగాయి. ఇందులో బ్యూనస్ ఎయిర్స్ ప్రావిన్స్ రాజధాని లా ప్లాటాకు చెందిన అలెజాండ్రా పాల్గొని టైటిల్ నెగ్గారు. అందాల పోటీల్లో ఈ వయసులో కిరీటం పొందిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. సంకల్పానికి వయసు అడ్డు కాదని నిరూపించారు. అందానికి కొత్త నిర్వచనం ఇచ్చిన ఆ భామ ఫొటోలు, వీడియోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.ఈ ఏడాది మే నెలలో జరగబోయే 'మిస్ యూనివర్స్ అర్జెంటీనా' పోటీల్లో ఈమె బ్యూనస్ ఎయిర్స్ తరఫున ప్రాతినిధ్యం వహించనున్నారు. అక్కడ గెలిస్తే సెప్టెంబరులో మెక్సికో వేదికగా జరిగే 'విశ్వసుందరి 2024' పోటీల్లో తన దేశం తరఫున పాల్గొంటారు. కాగా అభ్యర్థులకు వయోపరిమితిని తొలగిస్తూ 'మిస్ యూనివర్స్' ఆర్గనైజేషన్ గతేడాది నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. గతంలో ఈ అందాల పోటీలో 18-28 ఏళ్ల వయసున్న మహిళలే పాల్గొనే వీలుండేది. ఈ ఏడాది నుంచి 18 ఏళ్లు పైబడిన యువతులందరికీ అవకాశం కల్పిస్తున్నారు.



## ఆ సమయంలో చనిపోవాలనుకున్నా..


**అమెరికా అధ్యక్షుడు జోబైడెన్**


**వాషింగ్టన్:** త్వరలో జరగనున్న అధ్యక్ష ఎన్నికలు, తన వ్యక్తిగత జీవితం గురించి అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ పలు విషయాలను పంచుకున్నారు.అలాగే ఒకానొక దశలో ఆత్మహత్య చేసుకోవాలన్న ఆలోచన వచ్చినట్లు తెలిపారు. ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఆ పరిస్థితికి గల కారణాన్ని వెల్లడించారు.1972లో జరిగిన కారు ప్రమాదంలో జో బైడెన్ మొదటి భార్య, కుమార్తె మరణించారు. ఆ ఘటన తర్వాత ఆయన మానసికంగా కుంగిపోయారట. "ఆ సమయంలో మద్యానికి అలవాటుపడ్డా. అప్పటివరకు ఆ అలవాటు లేదు. బ్రిడ్జి మీదకు వెళ్లి, దూకాలనే ఆలోచనలు వెంటాడేవి. కానీ అప్పుడు వెంటనే నా ఇద్దరు కుమారులు గుర్తొచ్చేవారు" అని వెల్లడించారు. అయితే ఎన్ని కష్టాలు వచ్చినా ఆత్మహత్య వంటి పిచ్చి ఆలోచనలు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఈ ప్రమాదం తర్వాత బైడెన్ ఒంటరిగా తన ఇద్దరు పిల్లల సంరక్షణ చూసుకున్నారు. కొద్దికాలానికి జిలతో పరిచయం ఏర్పడింది.1975లో వారిద్దరూ మొదటిసారి మీట్ అయ్యారు. అప్పుడు జో వయసు 33. సెనేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 24 ఏళ్ల జిల్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని. వారిద్దరి పరిచయానికి కారణమైంది మాత్రం జోసోదరుడు. "ఒకరోజు నా సోదరుడు ఫోన్ చేసి జిల్ గురించి చెప్పాడు. ఆమె చక్కగా ఉంటుంది. కానీ రాజకీయాలను ఇష్టపడదు" అని అన్నాడు. 1977లో జిల్, జో వివాహం జరిగింది.ఇక ఇంటర్వ్యూలోనే మాజీ అధ్యక్షుడు, తన ప్రత్యర్థి డొనాల్డ్ ట్రంప్‌తో చర్చకు సిద్ధమని బైడెన్ వెల్లడించారు. దానికి ట్రంప్ కూడా అంతే వేగంగా సమాధానం ఇచ్చారు. "ఎక్కడైనా, ఎప్పుడైనా ఓకే" అంటూ బదులిచ్చారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య చర్చ కీలక పాత్ర పోషిస్తుంది. కీలక అంశాలపై వారి అభిప్రాయాలను ఓటర్లు గమనిస్తుంటారు. ఈనేపథ్యంలో

# విస్తరిస్తున్న కార్చిచ్చు

**ఉత్తరాఖండ్ అడవుల నుంచి నైనిటాల్ వరకు వ్యాప్తి.. రంగంలోకి దిగిన ఆర్మీ**

**జనంసాక్షి:**ఉత్తరాఖండ్‌లోని అడవుల్లో చెలరేగిన కార్చిచ్చు నైనిటాల్ నగరం వరకు విస్తరిస్తోంది. మంటల కారణం పొగ కమ్ముకుంటుంది. ప్రస్తుతం మంటలు నైనిటాల్ హైకోర్టు కాలనీవైపు విస్తరిస్తున్నాయి.దీంతో అప్రత్తమైన ఉత్తరఖండ్ ప్రభుత్వం మంటలు ఆర్పడానికి ఇండియన్ ఆర్మీ, ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సాయం కోరింది. దీంతో మంటలు ఆర్పడానికి ఆర్మీ, ఎయిర్ ఫోర్స్ రంగంలో దిగింది. ఆర్మీ అధికారులు హెలికాప్టర్ల సాయంతో చెలరేగతున్న మంటలపై నీటిని వెదజల్లుతూ ఆర్పుతున్నారు. నైనిటాల్ లేక్‌లో బోటింగ్ సేవలు నిలిపి స్తున్నట్లు అధికారాలు ప్రకటన విడుదల చేశారు .'ఇప్పటివరకు హైకోర్టు కాలనీకి ఎటువంటి నష్టం వాటిల్లలేదు. కానీ మంటలు ప్రమాదకారంగా పలు భవనాలకు సమీపంగా చేరుకుంటుంది' అని హైకోర్టు అసిస్టెంట్ రిజిస్ట్రాటర్ తెలిపారు. నైనిటాల్ జిల్లాలోని లారియా కాంటా అడవుల్లో కూడా మంటలు వ్యాపించగా.. అక్కడి ఐటీఐ భవనం పాక్షికంగా దెబ్బతింది. అడవులకు నిప్పు పెట్టారన్న అనుమానాలు ఉన్న ముగ్గురు వ్యక్తులను రుద్రప్రయాగ్‌లో అరెస్ట్ చేసినట్లు ఫారెస్ట్ డివిజినల్ అఫీసర్ అభిమాన్యూ తెలిపారు.ఈ క్రమంలో ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామి అడవుల్లో చెలరేగిన మంటలపై శనివారం సమీక్ష నిర్వహించారు. మంటలు ఆర్పడానికి చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. గడిచిన వారం రోజుల్లో అడవుల్లో కార్చిచ్చు ప్రమాదాలు వేగంగా విస్తరిస్తున్నాయి.





## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

**గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంద. ఈ ప్రమాదంలో గుజరాత్‌కు చెందిన ముగ్గురు మహిళలు మృతి చెందారు. వీరి కారు సౌత్ కరోలినాలోని గ్రీన్‌విల్లే కౌంటీలోని బ్రిడ్జ్ మీదకు రాగానే అదుపు తప్పి బ్రిడ్జి మీద నుంచి 20 అడుగుల పైకి ఎగిరి ఎదురుగా ఉన్న చెట్లను ఢకొ?ట్టిడంతో ఈ ప్రమాదం జరిగినట్లు చీఫ్ డిప్యూటీ కరోనర్ మైక్ ఎల్లిస్ మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనలో గుజరాత్‌లోని ఆనంద్ జిల్లాకు చెందినటువంటి రేఖాబెన్ పటేల్, సంగీతాబెన్ పటేల్, మనీషాబెన్ పటేల్ మృతి చెందారని.. మరో వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

# ప్రతిఘటన పోరాటాల నుంచి భయపడి పారిపోయిన 'సాదినేని'కి బహిష్కరించే అర్హత లేదు..

**- సాదినేని వెంకటేశ్వరరావు చర్యలు విప్లవోద్యమానికి విఘాతం.. - సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.విశ్వనాథ్**

**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**
సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా కార్యదర్శి కట్టా విశ్వనాథ్ మాట్లాడుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శిగా, కేంద్ర కమిటీ కార్యదర్శి చంద్రన్న నాయకత్వంలో పనిచేస్తున్న కె.విశ్వనాథ్ బయటకు వెళ్లి మరో వర్గాన్ని, ముఠాను ఏర్పాటు చేసుకున్నాడంటూ సాదినేని వెంకటేశ్వరరావు చేస్తున్న చర్యలు, అతని విధానాలు ప్రతిఘటన పోరాటానికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయన్నారు. ప్రతిఘటన పోరాటానికి భయపడి, గుంటూరు జిల్లాలో జరిగిన సంఘటనలు సాకుగా చేసుకుని పార్టీ నుంచి బయటకు వెళ్లి మరో ముఠాని ఏర్పాటు చేసుకున్న సాదినేని వెంకటేశ్వరరావుకు నన్ను బహిష్కరించే అర్హత లేదు అని స్పష్టం చేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ నాయకత్వంలో పనిచేస్తున్న నాపై సాదినేని వెంకటేశ్వరరావు దిగజారి, పూర్తిగా నిరాధార పసలేని ఆరోపణలు చేశారన్నారు. ఆర్థిక అరాచకాలకు పాల్పడ్డానని, సెటిల్మెంట్లు దందాలు చేశానని ప్రకటనలో పేర్కొనడం అతని దిగ జారుడుతనానికి నిదర్శనం. సాదినేని వెంకటేశ్వరరావు చేస్తున్న చర్యలు పూర్తిగా విప్లవ ఉద్యమానికి విఘాతం. రాజ్యంతో చేతులు కలిపి విప్లవకారులపై నిరాదాల ఆరో పణలు చేస్తే ప్రజలే తగిన సమయంలో సరియైన సమా ధానం ఇస్తారని తెలియజేస్తున్నాం. సాదినేని వెంకటేశ్వర రావు లాగా ఆధిపత్యం కోసం, స్వలాభం కోసం, రాజ్యంతో చేతులు కలిపి విప్లవోద్యమానికి నష్టం చేసే అలవాటు నాకు లేదని, నిక్కచ్చిగా, నిజాయితీగా నా జీవితకాలం పాటు విప్లవోద్యమం కోసమే పని చేస్తానని తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. సాధినేని వెంకటేశ్వరరావు నాపై చేసిన ఆరోపణలపై పౌర హక్కుల సంఘం నాయకత్వంలో బహిరంగ చర్చకు సిద్ధమేనా అని సవాల్ చేస్తున్నానని, నీవు చేసిన చర్యలపై, నేను చేసిన చర్యలపై బహిరంగంగా మేధావుల సమక్షంలో బహిరంగ చర్చకు సిద్ధంగా ఉన్నానని సాదినేని వెంకటేశ్వరరావు కు చిత్తశుద్ధి ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా నాయకులు బి.గోపీనాథ్, దాముక లచ్చన్న, కాంతయ్య, ఎల్. బీమయ్య, ఎమ్. డి.అన్వర్, రమేష్, లక్మినారాయణ పాల్గొన్నారు.



# అందమైన పండ్ల మాటున అనారోగ్యం..

- పండ్లకు కాల్షియం కార్బైడ్ రసాయనం పిచికారీ..
- రోజులోనే ముగ్గిపోతున్న పండ్లు..వెంటాడుతున్న అనారోగ్యాలు..
- ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు శూన్యం.. - ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్..



**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**
ఏమి తింటున్నాం.. ఎలా బతుకుతున్నాం..ఒకప్పుడు మనిషి వందేళ్లు బతికేవాడు.మరి నేడు 60ఏళ్లకే హరీ అంటున్నాడు.దీనికి ప్రధాన కారణం తినేఆహారమే, నాడు పండించేవారు తినేవారు, మరి నేడు పండుతున్నాయ్ తింటున్నాం అదేతేడా. పండుతింటే ఆరోగ్యమనేది పెద్దల భానవ, అది అప్పుడు, కానీ నేడు పండు తింటే అనారోగ్యమే ఇది ఇప్పుడు,మెల్లమెల్లగా మన ఆరోగ్యాన్నే హరించేస్తోంది, చివరికి ఆసుపత్రి పాలుచేసేస్తోంది.ఒకనాడు మామిడి పండ్లకే పండ్లను ముగ్గబెట్టే రసాయనాలను స్ప్రే చేసేవారు. నేడు అదీ ఇదీ అని లేదు. అరటి పండ్ల, మామిడి పండ్లు నుంచి రోజువారి కూరగాయల్లో వినియోగించే వరకూ అంతా కల్తీయే. పండు కావాలంటే స్ప్రే చేసేయాల్సిందే. మనదేం పోయింది, పోయేది అవతలి వాడే కదా, ఆనే నిర్లక్ష్యమే మనిషి ఆరోగ్యాన్ని హరించేస్తోంది ఆయుః ప్రమాణాన్ని తగ్గించేస్తోంది.నిబంధనలు మీరితే శిక్షించే చట్టాలున్నా, అధికారులు చేపట్టే చర్యలు మాత్రం శూన్యం అని, గోదావరిఖని, పెద్దపల్లి జిల్లాలోని పలు ప్రాంతాల్లో కొంతమంది వ్యాపారులు విషపూరితమైన రంగురంగులతో పండ్లను మెరిసే విధంగా చేస్తున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి కాలం, ముఖ్యంగా మామిడి పండ్ల సీజన్ మధురఫలం తిననిదే రోజు గడవనిది ఎందరికో, ఆ మధుర ఫలమూ విషమైపోతుంది, కాయపక్వానికి రాకుండా కోసేస్తున్నారు, పండబెట్టేస్తున్నారు. అమ్మేస్తున్నారు, పచ్చగా కనిపిస్తున్నాయి కదా అని కొంటే తరువాత రోజుకే కుళ్లిపోతున్నాయి. ప్రస్తుతం మార్కెట్‌లో లభించే మామిడి పండ్లన్నీ అటువంటివే తెలిసి తెలిసి విషం తినడం కంటే మానేయడమే మంచిదనేది చాలా మంది వాదన వినిపిస్తున్నారు.పండ్లుపక్వానికి రావడానికి వ్యాపారులు పండ్లపై చేసే స్ప్రేలే కారణమని అందరికీ తెలుసు.కాని ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. వ్యాపారులు తమ వ్యాపారానికి అనువుగా ఉండేందుకు తెచ్చిన సరుకును సకాలంలో అమ్ముకునేందుకు కృత్రిమంగా పక్వానికి రావాల్సిన పండ్లపై కాలిష్యం కార్బైడ్ స్ప్రే చేస్తున్నారు. దీనివల్ల కలిగే దుష్ప్రభావం అంతా ఇంతా కాదు.ఒక్కోసారి ప్రాణాలనే హరించేస్తుందని అవేదన వ్యక్తం చేశారు.కేవలం పంట పొలాల్లో పురుగుల నాశనానికి వినియోగించాల్సిన మందును తెచ్చి నూటికి 90 శాతం మంది వ్యాపారులు పండ్లపై స్ప్రే చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండ్లతో ఆరోగ్యం తెచ్చుకుంటున్నామని భావించే ఎందరో వారికి తెలియకుండా అనారోగ్యాల భారిన పడుతున్నార న్నారు. ఇంత జరుగుతున్నా అధికారుల చర్యలు శూన్యం. ముఖ్యంగా అరటి పండ్లు, మామిడి, బొప్పాయి,సపోట, ఖర్జూరం, పుచ్చకాయ, అరటి తదితర పండ్లతో పాటు ఇతర కొన్ని కురగాయలు కూడా పక్వానికి వచ్చేందుకు కాల్షియం కార్బైడ్‌ను వినియోగిస్తున్నారన్నారు. సాధారణంగా మంచాన పడ్డ వ్యక్తిని పలకరించేందుకు పండ్లు తీసుకెళుతుంటాం, అవి తిన్న రోగి త్వరగా కోలుకోవాలని కోరుకుంటాంమనం, కోరుకోవడం తప్పు కాదు కానీ, అయితే రోగి కోలుకుంటాడా, లేదంటే మరో రోగానికి గురవుతాడా, ఎందుకంటే అసలే రోగికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. మన తీసుకెళ్లే పండ్లు తింటే విషం తిన్నట్టే, దీంతో కోలుకోవడం కాదు కదా, మరో రోగానికి గురయ్యే ప్రమాదం ఉందని తస్మాత్ జాగ్రత్త అంటున్నారు. అసలు విషపూరిత రసాయనాలతో పడ్లను మగపెడిత కఠిన చట్టాలు అమలు చేస్తామని మాటలకే పరిమితం అవుతున్నాయి తప్ప అమలుకు నోచకోవడం లేదని అయిన ఆగ్రహం వ్యక్తం చేశారు.పండ్లను ముగ్గించే కాల్షియం కార్బైడ్ రసాయనాన్ని వినియోగించడం లేదా కలిగి ఉండడం నేరం. పీఎఫ్ఏ నిబంధనలు 1995 ఫుడ్ సేఫ్టీ స్టాండర్డ్ (ప్రొహిబిషన్ రెస్ట్రిక్షన్స్ ఆన్ సేల్స్) రెగ్యులైజేషన్ 2011 క్రింద నిషేధించడం జరిగిందన్నారు. సెక్షన్ 50 ప్రకారం స్వాభావికం లేదా నాణ్యత లేని ఆహార పదార్థాలను విక్రయించడం నేరంగా పరిగణిస్తారన్నారు. సెక్షన్ 59 ప్రకారం ఆహారం విక్రయాల్లో నిబంధనలు ఉల్లంఘిసే ఆరు నెలల జైలు శిక్ష విధించవచ్చు అని నిబంధనల ఉల్లంఘన ద్వారా వినియోగదారుడికి బాధ కలిగిస్తే ఏడాది జైలు, రూ.3 లక్షల వరకు జరిమానా విధించవచ్చు అన్నారు. వినియోగదారుడు అపాయకరమైన స్థితికి చేరుకుంటే ఆరేళ్ల జైలు శిక్ష, రూ. 5 లక్షల జరిమానా విధించవచ్చు. మరణం సంభవిస్తే ఏడేళ్ల జైలు, రూ.10 లక్షల జరిమానా విధించే అవకాశాలు ఉన్నాయని చట్టాలు చెపుతున్న కనీసం అధికారులు తణికులు కూడా లేవన్నారు.ఎన్ని చట్టాలున్నా వ్యాపారులలో మార్పు రాకపోతే వినియోగదారులు చేసేదేమి లేదని ప్రజా రోగ్యాలు వారి చేతుల్లోనే ఉన్నాయని వీటిని గుర్తించి కాల్షియం కార్బైన్డ్ వినియోగాన్ని నిషేధించి సహజ సిద్ధమైన పండ్లను విక్రయించాలని ప్రజలు కోరుతున్నారు. కాలిష్యం కార్బైడ్ వినియోగం ద్వారా పక్వానికి వచ్చిన పండ్లు తింటే అనారోగ్యమే. కాల్షియం కార్బైడ్‌లో ఉండే ఆర్సినిక్ లేదా పాస్పరస్ వల్ల వాంతులు నీళ్ల విరేచనాలు లేదా రక్త విరేచనాలు, నీరసం, ఆహారం మింగడంలో ఇబ్బందులు,కళు మండడం,చర్మం దురదపెట్టడం, కంటి చూపు కోల్పోవడం,గొంతు నొప్పి,చర్మంపై పుండ్లు పడడం,శ్వాస కష్టం కావడం, ఊపిరితిత్తుల్లో నీరు చేరడం వంటి ప్రభావాలు చూపుతాయి. ఒక్కొక్క సారి ప్రాణాలకే ముప్పు వాటిల్లే పరిస్థితులు ఉన్నాయి.కేన్సర్ వచ్చే అవకాశాలు ఎక్కువే ఉన్నాయని వైద్యాలు చెప్తున్నారు.కార్బైడ్ వాయువు (ఎసిటిలిన్)ను ఉపయోగించి కృత్రిమ పద్ధతిలో పండ్లను మాగబెట్టడం ఆహారభద్రత, ప్రమాణాల నియంత్రణ చట్టం ప్రకారం నిషేధమని అన్నారు.గోదావరిఖని పెద్దపెల్లి జిల్లాలో ఎక్కడ కూడా ఆహార భద్రత అధికారులు తనిఖీలు చేసిన పాపానుకోలేదు అసలు ఆహార భద్రత అధికారులు జిల్లాలో ఉన్నారా లేరా అని అనుమానం వ్యక్తం అవుతుంది ఉంటే ఆశపడి వారికి తొత్తుగా మారుతున్నారా అని హెచ్చరించారు. ఇప్పటికైనా స్పెషల్ టాస్క్ ఫోర్స్ వ్యాపారుల పై దాడులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి అని దినేష్ సంబంధించిన అధికారులకు సూచించారు.

## డ్రోన్ల ఎగిరివేతపై నిషేధాజ్ఞలు..

**'ఖని' వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి..**

**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**
స్థానిక వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ల ఎగిరివేతపై నిషేధాజ్ఞలు విధించినట్టు గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎలక్షన్ కోడ్ ఉన్నందున గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అనుమతి లేకుండా డ్రోన్లను ఎగురవేయుట నిషేధమని పేర్కొన్నారు.ఎవరైనా ఫంక్షన్లకు గాని ఇతరత్రా కార్యక్రమాలకు గాని ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాలు వాడరాదని పిలుపునిచ్చారు.ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాలను ఫంక్షన్లో గాని కార్యక్రమాలలో గాని వాడినట్లయితే డ్రోన్ కెమెరా యజమానుల పైన, డ్రోన్ కెమెరాల ఆపరేటర్లపైన చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటూ డ్రోన్ కెమెరాలను సీజ్ చేయడం జరుగుతుందని సీఐ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.

## మానవసేవయే మాధవసేవ రిటైర్డ్ ఏఎస్ఐ సూర్యనారాయణరెడ్డి..

**గోదావరిఖని, ఏప్రిల్ 27, (జనంసాక్షి) :**
మానవసేవయే మాధవసేవ అని రిటైర్డ్ ఏఆర్ ఏఎస్ఐ పులిగంటి సూర్యనారాయణరెడ్డి అన్నారు, శనివారం గోదావరిఖని అమ్మ పరివార్ అనాథ పిల్లల ఆశ్రమంలో అమెరికాలో నివాసం ఉంటున్న సీనియర్ జర్నలిస్టు దాట్ల జేమ్స్‌రెడ్డి బావగారు అనిల్ ధావన్ పుట్టినరోజు సందర్భంగా విట్టల్‌నగర్ లోని అనాథ పిల్లల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ పుట్టినరోజు ఘనంగా జరుపుకోవడం కాదు ఆపదలో ఉన్నవారికి పట్టెడన్నం పెట్టి అనాథలను అక్కున చేర్చుకోవాలన్నారు.అనాథ అనే భావం కలగకుండా ఆశ్రమంలో జేమ్స్‌రెడ్డి కుటుంబ సభ్యులు ఎవరి పుట్టినరోజు అయిన జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు.జేమ్స్‌రెడ్డి బావ అనిల్‌ధావన్, అక్క హేమలతని కోడలు నైధ్రువ, అల్లుడు శ్రీఅవిష్‌నీ ఆ భగవంతుడు చల్లగా చూడాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టు జెల్ల వీరేశం, వివిఎన్ చారి, మెట్టుపల్లి మొగిలి తదితరులు పాల్గొన్నారు.




# రెండు రాజకీయ పార్టీలు శవ రాజకీయం చేస్తున్నాయి..

**దీపదాస్ మున్షి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్..**





**రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఏప్రిల్ 27. (జనంసాక్షి):**
బిజెపి బిఆర్ఎస్ పార్టీలు సిరిసిల్లలో శవ రాజకీయం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ దీపా దాస్ మున్షి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిరిసిల్లలోని డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో పద్మశాలి కమ్యూనిటీ ని రాజకీయాల కోసం వాడుకుంటున్న బిఆర్ఎస్ భారతీయ జనతా పార్టీ కార్మికులను మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి నూలుపై 12 శాతం జీఎస్టీ విధించిందని టిఆర్ఎస్ బతుకమ్మ చీరల బిల్లులు బకాయి పెట్టిందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ ముగిసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం నుండి కార్మికులకు కొత్త పాలసీ తీసుకొస్తామని అన్నారు. కార్మికులను ఆదుకునేందుకు అన్ని రకాలుగా ముందుంటామని పరిశ్రమను ఆధునికరిస్తామని స్పష్టం చేశారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లా డుతూ జీవో నెంబర్ ఒకటి ద్వారా గతంలో కంటే ఎక్కువ పనిచ్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సిరిసిల్ల వస్త్రాలకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించేలా కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడు తూ సిరిసిల్లలో ఉన్న మూడంచల వ్యవస్థలో కార్మికులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలను ఆదుకునేందుకు ప్రయత్నం చేస్తుందని అన్నారు. నేతన్నలు అధైర్య పడద్దని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు శివ రాజకీయం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. తంగళ్ళపల్లి మండల కేంద్రం లో బాధితనేతా కార్మిక కుటుంబాన్ని కాంగ్రెస్ నేతలు పరా మర్శించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ రోహిత్ చౌదరి, సిరిసిల్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావు, పలు నాయకులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సరఫరాకు పటిష్ట చర్యలు..

**రుద్రవరం ఇంటెక్ వెల్, అగ్రహారం నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలన..**

**రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా**





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది లేకుండా సమృద్ధిగా సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, మిషన్ భగీరథ శాఖల ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా వేములవాడ అర్బన్ మండలంలోని రుద్రవరం ఇంటెక్ వెల్, అగ్రహారం నీటి శుద్ధి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మిషన్ భగీరథ ఈఎన్సి కృపాకర్ రెడ్డి లతో కలిసి పరిశీలించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మధ్య మానేరు జలాశయం (శ్రీ రాజ రాజేశ్వర జలాశయం) లో నీటి నిలువ పూర్తి స్థాయి సామర్థ్యం 27.50 టీఎంసీకి ప్రస్తుతం 5.90 టీఎంసీ ఉండడంతో ఈ వేసవిలో మిషన్ భగీరథ నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. మిషన్ భగీరథ నీటి అవసరాలు, ప్రస్తుతం జలాశయంలో అందుబాటులో ఉన్న నీటీ లభ్యత వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ అధికారులు ప్రస్థుతం ఈ వేసవి కాలం మిషన్ భగీరథకు మూడు నేలల కాలానికి 0.36 టీఎంసీల నీరు అవసరం ఉంటుందని, ప్రస్తుతం జలాశయంలో త్రాగు నీటి కోసం మొతం 4 టిఎంసీల వరకు లభ్యత ఉందని తెలిపారు. ప్రతి గ్రామమునకు అవసరమైన మేరా సమృద్ధిగా త్రాగునీటి సరఫరా చేయాలని మిషన్ భగీరథ అధికారులను పంచాయతీ రాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశించారు. అలాగే అగ్రహారం లోని నీటి శుద్ధి కేంద్రమును సందర్శించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ గౌతమి,మిషన్ భగీరథ సిఇ అమరేందరు రెడ్డి,ఎస్ ఈ రవీందర్, ఈఈలు విజయ్ కుమార్,జానకి,తహసిల్దార్ మహేష్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సాగిన సర్వసభ్య సమావేశం..




**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 27 (జనంసాక్షి):**
వేములవాడ అర్బన్ మండల సర్వసభ్య సమావేశం శనివారము మండల అధ్యక్షురాలు బూర వజ్రమ్మ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీటీసీ ఆర్సీరావు,కోఆప్షన్ సభ్యుడు హాజరు కాగా ఎంపీడీవో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపీ, మరో ఇద్దరు ఎంపీటీసీలు హాజరు కాకపోయినా సమావేశాన్ని నిర్వహించారు. సర్వసభ సమావేశానికి ప్రత్యేక అధికారులు హాజరు కావలసినపటికి ఒక్క ప్రత్యేక అధికారి కూడా హాజరు కాకపోవడం, సంబంధిత శాఖల అధికారులు నలుగురైదురు మాత్రం పాల్గొన్నారు. సర్వసభ్య సమావేశం సాదాసీదాగా జరిగిపోయింది.ఈ కార్యక్రమంలో అర్బన్ జెడ్పిటిసి మ్యాకల రవి, అర్బన్ సెస్ డైరెక్టర్ హరిచరన్ రావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పారమిత హెరిటేజ్ పాఠశాల విద్యార్థులకు ప్రతిభా అవార్డుల ప్రధానోత్సవం




**కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :**
స్థానిక నగరంలోని పి.యం. కన్వెన్షన్ హాల్, సీతారాంపూర్ లో శనివారం రోజు పారమిత హెరిటేజ్ పాఠశాల అత్యంత ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన టాగ్ అవార్డుల ప్రదానోత్సవ వేడుకలను పారమిత విద్యా సంస్థల అధినేత డా.ఇనుగంటి ప్రసాద రావు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు పాఠశాలలో ప్రవేశ పెట్టిన ఈ టాగ్ ప్రోగ్రామ్ వలన కొత్త విషయాలు తెలుసుకోవాలనే కోరిక , ఎదుటివారికి సహాయం చేయాలనే ఆలోచన, మాలో ఆత్మ విశ్వాసం కలిగించినందుకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లలో వచ్చిన గుణాత్మకమైన మార్పులను చూసి ఇంటర్నేషనల్ పాఠశాలలుగా చెప్పబడుతున్న పాఠశాలలో కూడా లేనటువంటి వినూత్న కార్యక్రమ మైన టాగ్ ప్రోగ్రామ్ ను నిర్వహించి తమ పిల్లల అభివృద్ధి కి కృషి చేసిన పాఠశాల యాజమాన్యం పట్ల సభా వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో చైర్మన్ డా. ప్రసాదరావు మాట్లాడుతూ... 2023-24 విద్యా సంవత్సరంలో విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కొరకు టాగ్ ప్రోగ్రామ్ విద్యార్థులకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. టాగ్ ప్రోగ్రామ్ లో భాగంగా విద్యార్థులు తమలో తాము ఒకరికి ఒకరు విద్యాపరమైన విజ్ఞానం కొరకు సహాయం చేసుకుంటూ అట్టి భాద్యతను ఆనందంగా స్వీకరించుకుంటూ విద్యార్థి స్థాయి నుండే ఎదుటి వారి సమస్యను అర్థం చేసుకుని వారికి సహాయం చేస్తూ, సమస్యల పరిష్కారం చేసుకునే ప్రయత్నంలో ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లదండ్రుల సహకారంతో పరిష్కారం కనుగొంటూ ప్రస్తుతం వారు తోటి విద్యార్థులు ఉన్న స్థాయి నుండి ఉన్నత స్థాయికి ఎలా ఎదగాలో స్వయంగా తెలుసుకున్నారు. ఈ టాగ్ ప్రోగ్రామ్ లో మంచి ప్రతిభ కనబరచిన చిన్నారులను అభినందించి వారికి ప్రసంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో భాగంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పారమిత పాఠశాలల చైర్మన్ తో కలిసి అల్పాహార విందు స్వీకరించి ఒకింత ఆనంద పరవశులయ్యారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, వినోద్ రావు, వి.యు.ఎం. ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు రితేష్ మెహత, శ్రీకర్, ప్రోగ్రామ్ హెడ్ గోపీకృష్ణ, సమన్వయ కర్తలు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తూకంలో "మోసం".. పోలీసులకు రైతు ఫిర్యాదు..

**రాజన్న సిరిసిల్ల జిల్లా లో ధాన్యం కొనుగోలు కేంద్ర నిర్వాహకులపై పోలీసులు ఆశ్రయించిన బాధిత రైతు..**



**రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఏప్రిల్ 27. (జనంసాక్షి):**
ధాన్యం కొనుగోలు కేంద్రంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తూకంలో మోసం చేస్తున్నారని ఓ రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం తాడూరు గ్రామపంచాయతీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రంలో తూకంలో మోసం చేస్తున్నారని ఆరోపిస్తూ తాడూరు గ్రామానికి చెందిన రైతు గుర్రం రాజలింగం గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాడూరు గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఒక బస్తాకు 42 కిలోల 700 గ్రాములు తూకం వేస్తున్నారని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. ఒక క్వింటాలుకు 6.75 కిలోల ధాన్యం నష్టపోవలసి వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై కొనుగోలు కేంద్రం నిర్వాహకులను అడిగితే ఇష్టమున్నచోట అమ్ముకోమంటు బెదిలింపుకు దిగారని రాజలింగం ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కొనుగోలు కేంద్రాలో సమీపంలోని గోపాల్ రావు పల్లె, తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన రైతులు కూడా ధాన్యం విక్రయిస్తున్నట్లు తెలిపారు. రైతులను నిలువున ముంచుతున్న సొసైటీ నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో రైతు రాజలింగం గౌడ్ కోరినట్లు తెలిపారు. తూకంలో మోసంపై రైతు పోలీసులను ఆశ్రయించడం జిల్లాలో చర్చ నిమిషంగా మారింది.



# ఉబెర్ కప్‌లో బోణీ..

: ప్రతిష్ఠాత్మక ఉబెర్ కప్‌లో భారత అమ్మాయిల జట్టు బోణీ కొట్టింది. సింగిల్స్, డబుల్స్‌లో జయభేరి మోగించింది. శనివారం జరిగిన తొలి గ్రూప్ దశ మ్యాచ్‌లో కెనడాపై అద్భుత విజయం నమోదు చేసింది. మొదటి మూడు మ్యాచ్‌లు టైగా ముగియగా.. చివరకు భారత్ 3-0 ఆధిక్యం సాధించింది. తొలి మ్యాచ్‌లో అశ్మిత చాలిహా 26-24, 24-22తో మిచెల్లె లీని చిత్తు చేసింది. 42 నిమిషాల పాటు హోరీ హోరీగా సాగిన పోరులో మిచెల్లెపై పై చేయి సాధించింది. ఆ తర్వాత డబుల్స్‌లో ప్రియ కొంజెగ్బమ్ - శృతి మిశ్రాలు కెనడా జంటపై సూపర్ విక్టరీ కొట్టారు. వరుస మ్యాచుల్లో గెలుపొంది త్రివర్ణ పతకాన్ని రెపరెపలాడించారు. తొలుత క్యాథెరిన్ చోయి , జెస్లిన్ చోపై 21-12, 21-10తో విజయం సాధించింది. ఇషారాణి బరుహ్ సైతం తన రాకెట్ పవర్ చూపిస్తూ 21-13, 21-12తో గెలుపొందింది.

# రోహిత్ వీరోచిత శతకం..

## విండీస్‌కు షాకిచ్చిన నేపాల్

ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ కోసం వెస్టిండీస్-ఏ క్రికెట్ జట్టు నేపాల్‌లో పర్యటిస్తుంది. ఈ పర్యటనలో భాగంగా ఇవాళ (ఏప్రిల్ 27) తొలి టీ20 జరిగింది. కిరిటీపూర్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య నేపాల్ తమకంటే చాలా రెట్లు మెరుగైన విండీస్-ఏకు ఊహించని షాకిచ్చింది. ఈ మ్యాచ్‌లో నేపాల్ విండీస్‌ను 4 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ వీరోచిత శతకం బాదాడు. ఫలితంగా నేపాల్ విండీస్‌పై సంచలన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్.. అలిక్ అథనాజ్ (47), కెప్టెన్ రోస్టన్ ఛేజ్ (74), కీసీ మెక్‌కార్తీ (38) రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 204 పరుగుల భారీ స్కోర్ చేసింది. నేపాల్ బౌలర్లలో కమల్, దీపేంద్ర, రోహిత్, అభినాష్ తలో వికెట్ పడగొట్టారు. అనంతరం భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన నేపాల్.. కెప్టెన్ రోహిత్ పౌడెల్ (54 బంతుల్లో 112బీ 10 ఫోర్లు, 6 సిక్సర్లు) వీరోచిత శతకంతో విరుచుకుపడటంతో మరో రెండు బంతులు మిగిలుండ గానే విజయతీరాలకు చేరింది. రోహిత్‌కు సహచరుల నుంచి ఎలాంటి సహకారం లభించప్పటికీ ఒంటిచేత్తో తన జట్టును గెలిపించు కున్నాడు. నేపాల్ బ్యాటర్లలో దీపేం ద్ర (24), కుశాల్ మల్లా (16), కుశాల్ భుర్టెల్ (16) రెండంకెల స్కోర్లు చేశారు. విండీస్ బౌలర్లలో మాథ్యూ ఫోర్డ్, మెక్‌కాయ్ తలో రెండు వికెట్లు, కీమో పాల్ ఓ వికెట్ దక్కించుకున్నారు. రెండో టీ20 ఇదే వేదికగా రేపు జరుగనుంది.





ఐపీఎల్ పండుగను ఆస్వాదిస్తున్న అభిమానులు జూన్‌లోనూ క్రికెట్ జాతరలో ఖుషీ కానున్నారు. వెస్టిండీస్, అమెరికా గడ్డపై జరిగే టీ20 వరల్డ్ కప్ కోట్లాది మందిని అలరించనుంది. ఈసారి మెగా టోర్నీ టైటిల్‌పై కన్నేసిన టీమిండియా ఈ నేపథ్యంలో మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ 15 మందితో స్క్వాడ్‌ను వెల్లడించిన మరునాడే వెటరన్ స్పీడ్‌స్టర్ జహీర్ ఖాన్ తన జాబితాను ప్రకటించాడు.

పదిహేడో సీజన్ ఐపీఎల్‌లో అదరగొడుతున్న స్టార్ ఆటాళ్లను జహీర్ తుది స్క్వాడ్‌లోకి తీసుకున్నాడు. వికెట్ కీపర్‌గా రేసులో ఉన్న కేఎల్ రాహుల్ , సంజూ శాంసన్‌లను కాదని రిషభ్ పంత్ ఒక్కడినే ఎంపిక చేశాడు. ఇక ఆర్సీబీ పేసర్ యశ్ దయాల్‌కు పేస్ యూనిట్‌లో చోటు కల్పించాడు. ఫినిషర్‌గా రింకూ సింగ్, ఆల్‌రౌండర్‌గా శివం దూబేలను జహీర్ పిక్ చేసుకున్నాడు. జహీర్ ప్రకటించిన స్క్వాడ్‌లో ఇంకా ఎవరెవరు ఉన్నారంటే..?

టీమిండియా ఐసీసీ ట్రోఫీ గెలిచి ఏండ్లు గడుస్తున్నాయి. పదకొండేండ్లుగా ఊరిస్తున్న అందని ద్రాక్షను పట్టేసేందుకు రోహిత్ సేన ఈసారి సర్వ శక్తులు ఒడ్డనుంది. నిరుడు ఏకంగా రెండు ఐసీసీ ఫైనల్లో భారత్ భంగపడింది. టెస్టు చాంపియన్‌షిప్, వన్డే వరల్డ్ కప్ టైటిల్ పోరులో ఆస్ట్రేలియాకు తలవొంచింది.

## ప్రపంచకప్ జట్టులో ఆర్సీబీ పేసర్..

# హైదరాబాదీ బిర్యానీకి కమిన్స్ ఫిదా..

సన్‌రైజర్స్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ హైదరాబాదీ బిర్యానీకి ఫిదా అయ్యాడు. కమ్మని బిర్యానీ రుచితో కడుపు నిండిపోయిందని.. మరో వారం రోజుల పాటు తాము ఇంకేమీ తినాల్సిన పనిలేదంటూ చమత్కరించాడు. తన కుటుంబం తొలిసారి భారత్‌కు వచ్చిందని.. వారితో కలిసి హైదరాబాద్‌లో పర్యటించడం సంతోషంగా ఉందని కమిన్స్ హర్షం వ్యక్తం చేశాడు. తమకు రుచికరమైన భోజనం అందించిన హొటల్‌కు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపాడు. కుటుంబంతో కలిసి అక్కడ దిగిన ఫొటోలను కమిన్స్ ఇన్‌స్టాలో షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. కాగా ఐపీఎల్-2024 సీజన్‌లో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌ను సన్‌రైజర్స్ ఫ్రాంఛైజీ తమ సారథిగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, టీ20లలో నాయకుడిగా పెద్దగా అనుభవం లేని ఈ వన్డే వరల్డ్‌కప్ విన్నింగ్ కెప్టెన్‌ను ఎంపిక చేసి రైజర్స్ రిస్క్ తీసుకుందని చాలా మంది భావించారు. కానీ.. అందరి అంచనాలను తారుమారు చేస్తూ సన్‌రైజర్స్‌ను విజయపథంలో నడిపిస్తున్నాడు కమిన్స్.





# ఢిల్లీదే విజయం

## ఉత్కంఠ పోరులో ముంబై టాపార్డర్ ఫ్లాప్..

### ముంబయి బౌలర్లను ఊచకోత కోసిన ఢిల్లీ బ్యాటర్లు

- ఐపీఎల్‌లో మరోసారి 250 ప్లస్ స్కోరు
- ఐపీఎల్ తాజా సీజన్‌లో ఆకాశమే హద్దుగా విజృంభిస్తున్న బ్యాట్స్ మెన్
- ఇవాళ ముంబయి ఇండియన్స్‌పై 20 ఓవర్లలో 4 వికెట్లకు 257 రన్స్ చేసిన ఢిల్లీ
- 27 బంతుల్లో 84 పరుగులు చేసిన మెక్ గుర్క్
- దూకుడుగా ఆడిన షాయ్ హెూప్, ట్రిస్టాన్ స్టబ్స్

ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో మరో ఉత్కంఠ పోరు ఉర్రూతలూగించింది. శనివారం భారీ స్కోర్లు నమోదైన పోరులో ఢిల్లీ క్యాపిటల్స్ సూపర్ విక్టరీ కొట్టింది. జేక్ ఫ్రేజర్, స్టబ్స్ మెరుపులతో రికార్డు స్కోర్ బాదిన ఢిల్లీ.. ముంబై ఇండయన్స్‌ను 10 పరుగులతో చిత్తు చేసింది. టాపార్డర్ ఫ్లాప్ షోతో నిరాశపరిచినా ముంబై కడదాకా పోరాడి ఓడింది. తిలక్ వర్మ(63), కెప్టెన్ .హార్దిక్ పాండ్యా(44)లు చెలరేగినా ముంబైని గెలిపించలేకపోయారు. ఢిల్లీ యువ పేసర్ రసిక్ దార్ సలాం (333) విజృంభి ంచగా పంత్ సేన 10 పరుగులతో విజయభేరి మోగించింది. వరుసగా రెండో గెలుపుతో ఢిల్లీ 10 పాయింట్లతో ఐదో స్థానానికి ఎగబాకింది.

ఢిల్లీ నిర్దేశించిన భారీ ఛేదనలో ముంబై ఇండియన్సకు శుభారంభం దక్కలే. ఖలీల్ అహ్మద్, ముకేశ్ ధాటికి 45 పరుగులకే ఓపెనర్లు ఇషాన్ కిషన్(20), రోహిత్ శర్మ(8) లు పెవిలియన్ చేరారు. ఇంప్యాక్ట్ ప్లేయర్ సూర్యకుమార్ యాదవ్(26)ను వెనక్కి పంపి ముంబైని ఒత్తిడిలోకి నెట్టాడు. అయితే.. తిలక్ వర్మ(63), హార్దిక్ పాండ్యా(44)లు ధనాధన్ ఆడి స్కోర్ బోర్డును పరుగు పెట్టించారు. ఈ జోడీని విడదీసేందుకు పంత్.. కుర్రాడు రసిక్ దార్ సలాంకకు బంతి అందించి సక్సెస్ అయ్యాడు. రసిక్ ఒకే ఓవర్లో పాండ్యా, నేహల్ వధేరా(4)ను ఔట్ చేసి ముంబైని మరింత కష్టాల్లోకి నెట్టాడు. ఆ తర్వాత వచ్చిన టిమ్ డేవిడ్(37) అండగా తిలక్ బౌండరీల మోతతో ముంబైలో గెలుపు దిశగా నడిపారు. 18వ ఓవర్‌లో ముకేశ్ ఎల్బీగా డేవిడ్‌ను వెనక్కి పంపగా.. ఆఖరి ఓవర్లో 25 రన్స్ అవసరమవ్వగా.. తిలక్ తొలి బంతికే రనౌటయ్యాడు. ల్యూక్ వుడ్(9), పీయూష్ చావ్లా(10)లు చెరొక బౌండరీ బాదారు. ఆఖరి బాల్‌కు చావ్లా ఔటయ్యాడు. దాంతో ఢిల్లీ 10 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఐపీఎల్ చరిత్రలో ఢిల్లీ క్యాపిటల్స్ భారీ స్కోర్ బాదేసింది. ఓపెనర్ ఫ్రేజర్(84) ముంబై పేసర్లుకు పట్ట పగలే చుక్కలు చూపించాడు. బుమ్రాతో సహా అందర్నీ ఉతికారేస్తూ కేవలం 15 బంతుల్లోనే మరోసారి హాఫ్ సెంచరీ బాదేశాడు. అతడికి అండగా అభిషేక్ పొరెల్() కూడా తొలి వికెట్‌కు 114 రన్స్ జోడించారు.ఢిల్లీ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. 27 బంతుల్లో 11 ఫోర్లు, 6 సిక్సర్లతో ముంబై బౌలర్ల మానసిక స్థైర్యాన్ని దెబ్బతీశాడు. ఆ తర్వావ వచ్చిన పంత్(29).. హెూప్(41)లు బాదేశారు. హెూప్ వెనుదిరిగాక క్రీజులోకి వచ్చిన ట్రిస్టన్ స్టబ్స్(48 నాటౌట్) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. ల్యూక్ వుడ్ వేసిన 18వ ఓవర్‌లో రెచ్చిపోయిన స్టబ్స్ ఒక్క బంతిని వదలకుండా వరుసగా.. 4, 4, 6, 4, 4, 4 బాదేశాడు. ఆ తర్వాత పంత్ ఔటైనా.. స్టబ్స్, అక్షర్ పటేల్ (11 నాటౌట్)లు ధనాధన్ ఆడి ఢిల్లీకి భారీ స్కోర్ అందించారు. దాంతో, పంత్ సేన 4 వికెట్ల నష్టానికి 257 రన్స్ చేయగలిగింది.

### మధు యాష్కిగౌడ్ సమక్షంలో


# కాంగ్రెస్‌లో భారీగా చేరికలు



**ఎల్బీనగర్, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ సమక్షంలో చైతన్యపురి డివిజన్ నుంచి భారీ సంఖ్యలో ఈరోజు కాంగ్రెస్ పార్టీలో చేరారు. చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు బద్దుల వెంకటేశ్వర్ రెడ్డి నేతృత్వంలో చేరికల కార్యక్రమం జరగగా.. మధు యాష్కి గౌడ్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ... దేశంలోని ప్రతి మహిళ కు ఏడాదికి లక్ష రూపాయల సహాయం అందించాలనేది కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రధాన అంశమని, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో రాహుల్ గాంధీ ఆ పథకాన్ని మేనిఫెస్టోలో పొందుపరిచారు అన్నారు.కార్మికులు, కర్షకులు, రైతులు, యువతకు న్యాయం చేయాలని లక్ష్యంతో ఐదు న్యాయ గ్యారెంటీలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. దేశంలోని అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి ని చేయాలని, ఎందుకు తెలంగాణ నుంచి కనీసం 15 స్థానాల్లో ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎంపీగా ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరి పార్లమెంట్ స్థానాన్ని తప్పక తిరిగి కైవసం చేసుకోవాలని, పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిజెపి బీఆర్ఎస్ ఒక్కటై వస్తున్నాయని వాటిని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో, టిపిసిసి ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి, ముద్దగోని రామ్మోహన్ గౌడ్, ఎస్వీ కృష్ణ ప్రసాద్గారు, టూరిజం కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా, టిపిసిసి క్యాంపెయిన్ కమిటీ కో కన్వీనర్ వజీర్ ప్రకాష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపుసత్రాన్ని సందర్శించిన రాష్ట్ర మంత్రి

### పొన్నం ప్రభాకర్‌ను పట్టు శాలువాతో సన్మానించిన కొండ దేవయ్య



**ఖైరతాబాద్, ఏప్రిల్ 27 (జనం సాక్షి) :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాక ర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, మానకొండూరు నియోజకవర్గం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి వెలి చాల రాజేందర్ రావులు శనివారం వేములవాడ లోని రాజరాజేశ్వరి మున్నూరు కాపు నిత్యాన్న దాన సత్యాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను పట్టు శాలువాల కప్పి ఆత్మీయ సన్మా నం చేశారు. ఈ కార్యక్రమంలో సత్రం ట్రస్టు సభ్యులు కూరగాయల మల్లేశం, కొండా లక్ష్మణ్, కూరగాయల కొమురయ్య తదితరులు పాల్గొ న్నారు.

# మోదీ పాలనకు ఆకర్షితులై బిజెపిలో భారీ చేరికలు



**శంకర్పల్లి ఏప్రిల్ 27(జనంసాక్షి) :** నరేంద్ర మోదీ పాలనను కొనసాగించేందుకు దేశంలోని యువకులంతా కృతనిశ్చయంతో పని చేస్తునవారన్నారని చేవెళ్ల లోక్ సభ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మున్సిపాలిటీ సింగాపురం వార్డుకు చెందిన సుమారు 50 మంది యువకులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల ఇప్పుడిప్పుడే యువతీ యువకులకు అవగాహన ఏర్పడుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రం పంపించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వ నిధులు ప్రచారం చేసుకుంటున్నాయని ఆరోపించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు తామంతా కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపులో భాగం కావాలన్న లక్ష్యంతోనే బీజేపీలో చేరామని పార్టీలో చేరిన యువకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





ఖమ్మంలో ల్యాండ్ మాఫియా పురివిప్పింది. సామాన్య ప్రజనికాన్ని వేధించడమే పరమావధిగా పెట్టుకుంది. అధికార పార్టీ నాయకుల అండ ఉందని కొందరు , అధికార పార్టీ అనుచరుల సహకారం ఉందని మరికొందరు చెలరేగిపోతున్నారు. వారికి తోడుగా కొందరు పోలీసులు వ్యవహరిస్తున్నారు. నాయకుల నుంచి ఫోన్ కాల్ వస్తే తప్పా స్పందించే దాఖలాలు ఉండటం లేదు. ఉన్నతాధికారులు సామాన్య ప్రజలకు భరోసా కల్పించాలని పదే పదే చెబుతున్నప్పటికి కొందరు ఖాకీల తీరు నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఫోన్ కాల్ చేసిన తర్వాత.. జరగాల్సిన ప్రమాదం జరిగిన తర్వాత.. ఘటన స్థలానికి నెమ్మదిగా చేరుకొని నిస్సహాయ స్థితిని కనబరుస్తున్నారు.

# గాడి తప్పిన లా అండ్ ఆర్డర్

## ఖమ్మంలో బరి తెగిస్తున్న రియల్ మాఫియా

- రోజురోజుకు పెరిగిపోతున్న బాధితులు
- కామ్ గా ఉంటున్న ఖాకీలు



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనం సాక్షి):** ఈ మధ్య కాలంలో వాసిరెడ్డి ఫంక్షన్ హాల్ ఎదురుగా ఓ తాగుబోతు మద్యం సేవించి సైకో లాగా వ్యవహరించి వంటి పై వస్త్రాలు చింపుకొని స్థానిక మహిళలపై దాడికి యత్నించాడు. సమాచారం అందుకున్న తర్వాత దాదాపుగా గంటకు పైగా సమయం గడిచిన తర్వాత పోలీసులు చేరుకొని అతడిని కంట్రోల్ చేయకుండా ఫోన్లో మాట్లాడుకుంటూ, కఠినంగా వ్యవహరించక పోవడంతో ఆ తాగు బోతు చివరికి పోలీస్ వాహనాన్ని ధ్వంసం చేసే వరకు తెచ్చుకున్నా రు. తర్వాత కేసు నమోదు చేసారు. ఎన్ని కేసులు నమోదు చేసినా ఘటన జరిగిన సమయంలో ప్రజలకు ఎలాంటి భరోసా కల్పించలేకపోయారనేది ప్రజలు అభిప్రాయపడుతున్నారు. శ్రీ నగర్ కాలనీ రోడ్ నం.15 లో ఏకంగా బుల్డోజర్ తో నివాసం ఉంటున్న ఇంటిని కూల్చేసారు. యుపిలోని బిజేపి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న ఖమ్మం జిల్లాలో ఇలాంటి ఘటన చర్చనీయాంశంగా మారింది. మహిళలు అని చూడకుండా వారిపై విచక్షణ రహితంగా దాడికి పాల్పడ్డారు. రియల్ మాఫియా ముసుగు ధరించి మహిళలను, పాలు తాగే పిల్లలను చితక బాదారు. యువతి మీద పడి ఆమె చేతులను రక్కేసారు. యువతి బట్టలు నడి రోడ్డు పై చింపేయడంతో భయ భ్రాంతులకు గురై ద్విచక్ర వాహనాల పై పారిపోతున్న మహిళల బట్టలు గుంజి , సెంట్రింగు కర్రలతో దాడికి పాల్పడ్డారు. జీపును, సిసి కెమెరాలను ధ్వంసం చేసారు. గ్యాస్ పై వంట చేస్తున్న క్రమంలో లీక్ చేసి బ్లాస్ట్ చేసి మహిళలను అంతం చేయాలని చూసినట్లుగా భావించారని మహిళలు ఆరోపిస్తున్నారు. దాడి జరుగుతుందని కూత వేటు దూరంలో ఉన్న అర్బన్ పోలీస్ స్టేషన్ కు వెళితే అక్కడ నుంచి పోలీసులు రావడానికి 45 నిమిషాలు పట్టిందని బాధితులు ఆరోపిస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలో మహిళల మాన, ప్రాణాలకు పోలీసులు భద్రత కల్పించకపోవడం బాధకరమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందులో మంత్రి పొంగు లేటి నివాసానికి బాధితుల ఇల్లు 50 మీటర్ల దూరంలో మాత్రమే ఉంది. ప్రభుత్వానికి అపవాదు తెచ్చే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని బాధిత కుటుంబం ఆరోపిస్తుంది. 2011 లో డాక్యుమెంట్లు సరైనవి అంటూ స్థానిక పోలీసులు దాడికి పాల్పడ్డ వారికి మద్దతు పలకడం కొసమెరుపు. 2022 లో కేసు గెలిచిన వాటిని చూపిన వాటిని ఖాతరు చేయకుండా బాధితులనే హెచ్చరించినట్లు మాట్లాడటం మరింత గా బాధిస్తున్న విషయం. ఫిర్యాదు చేసిన వారి పై కాకుండా కొద్ది మంది పేర్లు అందులో నుంచి తొలగించారని బాధితులు ఆరోపిస్తున్నారు.



**ఇదీ అసలు విషయం..**

త్రీ టౌన్ ప్రాంతంలోని సుందరయ్య నగర్ లో క్యాన్సర్ పేషంట్ అయిన సంధ్యారాణికి రిజిస్ట్రేషన్ ద్వారా ఇల్లు విక్రయించి రాచబంటి అనిత భర్త వెంకటేశ్వర్లు ఖాళీ చేయకుండా గత ఏడు సంవత్సరాలుగా వేధింపులకు గురి చేస్తున్నారు. 107.8 గజాల స్థలంలో ఉన్న బిల్డింగ్‌ని రూ.8,50,000లకు, అక్షరాల ఎనిమిది లక్షల యాభై వేలకు అధికారికంగా డాక్యుమెంట్ ద్వారా చెల్లించారు. అనధికారికంగా దాని విలువ రూ.13,00,000 అక్షరాల పదమూడు లక్షలు చెల్లించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రాచబండి అనిత ఆమె భర్త వెంకటేశ్వర్లు కలిసి వచ్చి సిసి కెమెరాల సాక్షిగా ఇంటిని రిజిస్ట్రేషన్ ద్వారా విక్రయించినారు. అనిత భర్త రాచబండి వెంకటేశ్వర్లు విక్రయించిన డాక్యుమెంట్ పై సాక్షి సంతకం పెట్టినాడు. విక్రయించిన నాటి నుంచి అద్దె చెల్లించి కొన్ని నెలల పాటు ఉంటానని రాచబంటి అనిత, వెంకటేశ్వర్లు దంపతులు కలిసి సంధ్యారాణి వద్దకు వెళ్లి ప్రాధేయ పడటంతో మానవతదృకృధంతో ఒప్పుకున్నందుకు అద్దెకు ఉంటున్నట్లు కిరాయనామా కూడా రాసిచ్చి, అద్దెకు దిగిన ఇంట్లో గత ఏడు సంవత్సరాలుగా ఖాళీ చేయకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు.

బిఆర్ఎస్ పార్టీ అండతో ఇన్నాళ్లు వారి ఆటలు సాగాయి. ఇప్పటికి త్రీ టౌన్ లో బాధితులకు న్యాయం జరగడం లేదు. టూ టౌన్ ప్రాంతంలో ఓ పిల్లల వైద్యుడు హస్పిటల్ నిర్మాణం కోసం ఖాళీ ప్లాట్ ను కొనుగోలు చేసాడు. అగ్రిమెంట్ లో ఎంత భూమి ఉంటే అంతే డబ్బులు చెల్లించాలని రాసుకున్నారు. భూమిని కొలిస్తే ఆ రాసుకున్న స్థాయిలో విస్తీర్ణం లేకపోవడంతో వైద్యుడు నిలదీసాడు. రాసుకున్న దానిని కాదని అది చెల్లదని పైగా డాక్టర్నే దబాయించి డబ్బులు భూమి విస్తీర్ణంలో లేని డబ్బులు కూడా ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తానని డాక్టర్ పై జులుం ప్రదర్శించారు. చివరికి పోలీసులను ఆశ్రయిస్తే వారు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. బెయిలబుల్ సెక్షన్లు కావడంతో అతను దర్జాగా బయట తిరుగుతున్నారు. పోలీసులు భూముల విషయంలో కోర్టు పరిధి అని వదిలేస్తే లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తుతుంది. పోలీస్ వర్గాలు సీరియస్‌గా ఇలాంటి వివాదాలపై దృష్టి కేంద్రికరించకపోతే పోలీసులు అపకీర్తి మూట కట్టుకోక తప్పదు. రేపు ప్రభుత్వానికి వ్యతిరేక పవనాలు వీచక తప్పదు.

# కొత్తగూడెంలో బీఆర్ఎస్‌కు భారీ షాక్

- బీఆర్ఎస్‌ను వీడిన కోనేరు కుటుంబం
- కాంగ్రెస్‌లో చేరిన కోనేరు చిన్ని బ్రదర్స్



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** లోక్‌సభ ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ ఓటమిని చవిచూసిన క్రమంలో ఇప్పటికే పలువురు నేతలు పార్టీని వీడారు. ఆ పార్టీ ఎన్నికల్లో ఓడిపోవడంతో కీలక నేతలంతా వరుసగా రాజీనామాలు చేస్తున్నారు. ఆ పార్టీ కీలక నేతలు బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. ఇదే కోవలో కొత్తగూడెం బీఆర్ఎస్ సీనియర్ నేత కోనేరు చిన్ని కూడా శనివారం నాడు గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. కోనేరు చిన్నితో పాటు ఆయన బ్రదర్ కోనేరు పూర్ణ చందర్‌రావు కూడా గులాబీ పార్టీకి రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కోనేరు బ్రదర్స్ కాంగ్రెస్‌లో చేరారు. ఈ నేతలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి రేవంత్ సాదరంగా ఆహ్వానించారు. మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు వారసుడిగా కోనేరు చిన్ని రాజకీయాల్లోకి వచ్చి ఉమ్మడి ఖమ్మం జిల్లా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించారు. తెలుగుదేశం పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా.. అనంతరం బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా కోనేరు చిన్ని పనిచేసిన విషయం తెలిసిందే. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్‌లో కోనేరు చిన్ని చేరారు. అయితే బీఆర్ఎస్‌లో చేరే ముందు కీలక పదవులు ఇస్తానని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హామీ ఇచ్చారు. కానీ ఎలాంటి పదవులు ఇవ్వకపోవడంతో గులాబీ పార్టీపై కోనేరు చిన్ని తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. దీంతో ఆ పార్టీని కోనేరు బ్రదర్స్ వీడారు. బీఆర్ఎస్ పెద్దల వైఖరి నచ్చక కాంగ్రెస్‌లో చేరినట్లు కోనేరు బ్రదర్స్ తెలిపారు. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. శనివారం మధ్యాహ్నం సుమారు 100మంది నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ వచ్చిందని.. తమ జిల్లాను సైతం సంపూర్ణంగా అభివృద్ధి చేస్తుందన్న నమ్మకంతోనే తాము ఈ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పారు.

# ప్రచారంలో బీబీపాటిల్ దూకుడు

- బీజేపీ పెద్దల సహకారంతో ముందడుగు
- బీజేపీలో భారీ చేరికలతో ఉత్సాహం
- మూడోసారి గెలుపుపై బీబీ పాటిల్ ధీమా





**సంగారెడ్డిప్రతినిధి, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** రాష్ట్ర వ్యాప్తంగా ఎంపీ ఎన్నికల హడావుడి మొదలు అయ్యింది. నేతలందరూ బిజీ అయిపోయారు. ప్రజల్లో మమేకం అవ్వడానికి వివిధ ప్రయత్నాలు చేస్తున్నారు. ఎంతో ప్రతిష్టత్మకమైన జహీరాబాద్ స్థానం కోసం మూడోసారి బరిలో దిగారు బీబీ పాటిల్. రెండు పర్యాయాలు బీఆర్ఎస్ తరుపున ఎంపీగా బరిలో నిలిచిన ఆయన మూడోసారి బీజేపీ నుంచి పోటీచేస్తున్నారు. రెండు సార్లు ఎంపీగా గెలిచి మంచి పట్టు సాధించుకున్న ఆయన ఈసారి బీజేపీ తరుపు అభ్యర్థిగా బరిలో నిలిచారు. స్థానికంగానే కాకుండా జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ సారి కూడా గెలిచి హ్యాట్రిక్ గెలుపు సాధించాలని బీబీ పాటిల్ మంచి ఊపులో ఉన్నారు. దీంతో పాటు బీజేపీ తరుపున పోటీ చేస్తుండడం ఆయనకు కేంద్ర పెద్దల నుంచి సహకారం అందడం విశేషం.

### బీఆర్ఎస్‌లో ఇమడలేకనే బీజేపీ నుంచి...?

రెండు సార్లు ఎంపీగా గెలిచిన బీబీ పాటిల్ అస్సలు సంతోషంగా లేరని ఆయన వర్గాలు చెబుతున్నారు. ప్రతి ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ పార్టీలోనే కొంతమంది ఎమ్మెల్యేలు ఆయన్ను ఇబ్బందులకు గురి చేసారట. ముఖ్యంగా నారాయణ ఖేడ్, జహీరాబాద్, అంథోల్, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని కొంతమంది బీఆర్ఎస్ సీనియర్ లీడర్ల్ ఆయన్ని ఇబ్బందులకు గురి చేసారట. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే బీబీ పాటిల్ ఇప్పుడు బీజేపీ నుంచి బరిలో నిలిచినట్లు తెలుస్తోంది. మూడోసారి కూడా గెలిచి ఇక్కడ పాగా వేయాలని ప్రచారంలో దూకుడు ప్రదర్శించాలని ప్రణాళికలు రచించారట. అందుకు అనుగుణంగానే క్యాడర్‌తో సమయత్తం అవడంతో పాటు బీజేపీ పెద్దల సహకారంతో ముందుకు వెళ్తున్నారు.

### బీఆర్ఎస్ ను వీడి బీజేపీలో చేరి..

బీజేపీ అభ్యర్థిగా సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్ బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి రెండు సార్లు ఎంపీగా గెలిచిన పాటిల్ ఎన్నికల నోటిఫికేషన్ కు కొద్దిరోజుల ముందే ఆ పార్టీని వీడి బీజేపీలో చేరి ఎంపీ టికెట్ దక్కించుకున్నారు. అయితే పదేళ్లు ఎంపీగా పనిచేసిన పాటిల్ నియోజకవర్గ అభివృద్ధిపై తనదైన ముద్ర వేశారు. ఎంపీ నిధులు వెచ్చించి తన పార్లమెంటు పరిధిలో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశారు. ప్రధాని మోదీ చరిష్మా, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు.

### ప్రచారంలో బీజేపీ ముందంజ..

బీజేపీ తరఫున సిట్టింగ్ ఎంపీ బీబీపాటిల్ బరిలో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి రెండుసార్లు గెలిచిన ఆయన ఇటీవల బీజేపీలో చేరి టికెట్ దక్కించుకున్నారు. బీజేపీ జహీరాబాద్ పార్లమెంట్ ఇన్చార్జిగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణరెడ్డిని నియమించింది. అభ్యర్థిని ప్రకటించకముందే పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీ సెగ్మెంట్లలో వెంకటరమణారెడ్డి సమావేశాలు నిర్వహించి కార్యకర్తను సమయుక్తం చేశారు. 10 ఏండ్లు ఎంపీగా ఉన్న పాటిల్ నియోజక వర్గాల్లో తనకున్న పరిచయాలు కూడా కలిసివస్తాయని ఆశిస్తున్నారు. మూడోసారి విజయం సాధిస్తే కేంద్రంలో మంచి పదవి లభిస్తుందని భాజపా కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు


- మాయమాటలతో అధికారంలోకి ..
- అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు



**సిద్దిపేట, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్థబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు. ఆత్మగౌరవంతో బతికే జాతి తెలంగాణ జాతి అని వెల్లడించారు. ఆత్మగౌరవం దెబ్బతిన్నప్పుడల్లా ధిక్కార స్వరమై నిలిచిందని పేర్కొన్నారు. ఇప్పుడు మరోసారి ప్రజలకోసం ప్రజా ఉద్యమం చేసేందుకు బీఆర్ఎస్ సంసిద్ధమైందని హరీశ్ రావు అన్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావం సందర్భంగా సిద్దిపేటలో పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను హరీశ్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని చెప్పారు. మన పథకాలను బీజేపీ కాపీ కొట్టిందని విమర్శించారు. అభివృద్ధిలో కేసీఆర్ ఆదర్శంగా ఉంటే.. తిట్లలో రేవంత్ రెడ్డి ఆదర్శంగా ఉన్నారని చెప్పారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధంగా ఉన్నానని మరోసారి స్పష్టం చేశారు. తనకు పదవులు ముఖ్యం కాదని, ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పారు. నాడు ఓటుకు నోటు, నేడు దేవుళ్లపై ఒట్లు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తంచేశారు. హామీలు అమయ్యే వరకు పోరాటం చేస్తూనే ఉంటామన్నారు.

# మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర
- కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ



**వరంగల్, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతున్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్ధాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగాలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు.

# మానుకోట గడ్డపై పాగా ఎవరిదీ!?

- కాంగ్రెస్,బీజేపీ అభ్యర్థులుగా మానుకోట మాజీ ఎంపీలు
- రెండో సారీ గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థి కవిత




**బయ్యారం, ఏప్రిల్ 27 (జనంసాక్షి):** రాష్ట్ర అధికార పార్టీ అసెంబ్లీ ఫలితాల జోరులో క్షేత్రస్థాయి బలం,బలగంతో దూకుడుగా కనిపిస్తుండగా...అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీ అంతే ధీటుగా రెండో సారి తామే బరిలో గెలుస్తామనే ధీమాతో మొత్తం యంత్రాగాన్ని మోహరించి కాంగ్రెస్ ను నిలువరించే ప్రయత్నం చేస్తుండగా,కేంద్రంలో పాలనను ఎన్నికల అస్త్రంగా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుంది బీజేపీ. ఈ మూడు ప్రధాన పార్టీల అభ్యర్థుల గ్రాఫ్ ప్రజల్లో బలంగా ఉండడంతో మహబూబాబాద్ లో లోక్‌సభ రేస్ ఆసక్తికరంగా మారుతోంది. నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి రాష్ట్ర పాలనా పగ్గాలు చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికల్లోనూ విజయ పతాకం ఎగరేయాలని ఉవ్విళ్లూరుతోంది. కాంగ్రెస్ జోరుకు బ్రేకులు వేసేలా ప్రతిపక్ష బీఆర్ఎస్,బీజేపీ కూడా పావులు కదుపుతున్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అధికంగా గెలిచిన మహబూబాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో గెలువగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం జరిగిన ఎన్నికల్లో రెండు సార్లూ బీఆర్ఎస్ పార్టీ హస్తగతం చేసుకోగా ముచ్చట గా మూడోసారీ గెలుపు కోసం ఆ పార్టీ యంత్రాంగం శ్రమిస్తుంది. ఇప్పటివరకు బీజేపీ అభ్యర్థి మానుకోట నుండి ఒక్కసారి కూడా లోక్ సభలో అడుగు పెట్టిన పరిస్థితి లేకపోవడంతో ఆ పార్టీ కి సవాల్‌గా మారనుంది.

తెలంగాణలోని 17 పార్లమెంట్ నియోజకవర్గాలకు గాను ఎస్టీ రిజర్వుడు నియోజకవర్గమైన మహబూబాబాద్ రాజకీయం ఆసక్తికరంగా మారింది. 2009లో ఏర్పడిన ఈ నియోజకవర్గం నుంచి గత మూడు ఎన్నికల్లో ఎంపీలుగా గెలిచిన ముగ్గురు నేతలే తాజా ఎన్నికల్లో ప్రత్యర్థులుగా తలపడుతున్నారు. 2009లో కాంగ్రెస్ తరపున గెలిచిన బలరాం నాయక్ మరోసారి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగుతుండగా.. 2014లో బిఆర్ఎస్ తరపున గెలిచిన సీతారాం నాయక్ ఈసారి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. ఇక సిట్టింగ్ ఎంపీ మాలోతు కవిత మరోసారి బీఆర్ఎస్ తరపున బరిలోకి దిగుతున్నారు. ఈ ముగ్గురికి టికెట్లు ఖరారు అవ్వడంతో ప్రస్తుతం వ్యూహాలు, ప్రతివ్యూహాలతో మానుకోట రాజకీయం రక్తి కడుతోంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు అసెంబ్లీ స్థానాల్లో ఆరు చోట్ల ఘన విజయం సాధించింది కాంగ్రెస్ పార్టీ. బీఆర్ఎస్ నుంచి గెలిచిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు కూడా తాజాగా హస్తం గూటికే చేరిపోవడంతో మహబూబాబాద్ నియోజకవర్గాన్ని తన గుప్పెట పెట్టుకున్నామనే ధీమాలో హస్తం పార్టీ ఉంది. 2009లో ఏర్పడిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి మూడు సార్లు ఎన్నిక జరుగగా రెండుసార్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు సీతారాం నాయక్, కవితలు గెలిచారు. అంతకు ముందు బలరాం నాయక్ గెలువగా.. ఇప్పుడు ఆ ముగ్గురూ రెండోసారి ఎంపీగా లోక్ సభలో అడుగుపెట్టేందుకు బరిలో దిగిపోయారు. గతంలో ఒకసారి ఎంపీగా గెలిచిన వారు మళ్లీ లోక్‌సభలో అడుగుపెట్టకపోవడంతో ఇప్పుడు ఈ ముగ్గురిలో ఎవరిని అదృష్టం వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

### ఇద్దరు మాజీ ఎంపీలు వర్సెస్ సిట్టింగ్ ఎంపీ

2009లో ఎంపీగా ఎన్నికైన బలరాం నాయక్, 2014, 2019 ఎన్నికల్లో వరసగా ఓడిపోయారు. 2014లో బీఆర్ఎస్ తరపున గెలిచిన సీతారాం నాయక్.. 2019లో టికెట్ దక్కకపోగా, ప్రస్తుతం బీజేపీలో చేరి కమలం గుర్తుపై పోటీ చేస్తున్నారు. ఇక 2019లో ఎంపీగా ఎన్నికైన కవితకు ఫస్ట్ లిస్టులోనే టికెట్ ఖరారు చేసింది కారు పార్టీ. ఇలా ఇద్దరు మాజీ ఎంపీలు.. సిట్టింగ్ ఎంపీతో అమీతుమీ తేల్చుకోడానికి సిద్ధం కావడం ఆసక్తిరేపుతోంది. కాంగ్రెస్‌కు అసెంబ్లీ ఎన్నికల్లో ఈ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ పార్టీకి 6 లక్షల 85 వేల 897 ఓట్లు వచ్చాయి. ఒక్క భద్రాచలం తప్ప, మిగిలిన అన్నిచోట్ల కాంగ్రెస్ హవాయే నడిచింది. ఇక బీఆర్ఎస్‌కు ఏడు నియోజకవర్గాల్లో కలిపి 4 లక్షల 43 వేల910 ఓట్లు రాగా, బీజేపీకి కేవలం 34 వేల 431 ఓట్లు మాత్రమే వచ్చాయి. అసెంబ్లీ ఓట్ల ఆధారంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు మధ్య భారీ తేడా కనిపిస్తుండటంతో ఆ తేడాను అధిగమించి విజయతీరాలకు చేరుకోవడమే కారు పార్టీకి అసలైన సవాల్‌గా చెబుతున్నారు.

### విజయంపై నమ్మకంగా ఉన్న సిట్టింగ్ ఎంపీ కవిత


బీఆర్ఎస్ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ కవిత తన విజయంపై నమ్మకంతో పనిచేస్తున్నారు. ఎంపీగా తాను అందించిన సేవలతోపాటు తన తండ్రి, సీనియర్ నేత రెడ్యానాయక్ ప్రభావం కలిసివస్తుందని ఆశిస్తున్నారు కవిత. గతంలో మహబూబాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవంతోపాటు పార్లమెంట్ పరిధిలోని డోర్నకల్ లో రెడ్యానాయక్ పరపతి పనిచేస్తుందని నమ్మకం పెట్టుకున్నారు. కవిత అత్తవారి కుటుంబానికి ఇల్లెందులో రాజకీయాలకతీతంగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకుంటున్నారు. ఈ మూడు నియోజకవర్గాలతోపాటు బీఆర్ఎస్ ఓటుబ్యాంకుతో గట్టెక్కుతానని ధీమా ప్రదర్శిస్తున్నారు.

### కేంద్ర సర్కార్ పనితీరే గెలిపిస్తుందని ధీమా

కేంద్ర సర్కార్ పనితీరే తనకు విజయం తెచ్చిపెడుతుందంటున్నారు బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్. ములుగు జిల్లా వెంకటాపురం మండలం మల్లయ్యపల్లి గ్రామానికి చెందిన సీతారాం నాయక్ కేయూలో ప్రొఫెసర్గా పనిచేశారు. తెలంగాణ ఉద్యమంలో చురుకుగా వ్యవహరించి ప్రత్యేక రాష్ట్రంలో తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2019 ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ దక్కక, కొన్నాళ్లుగా సైలెంట్ అయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇల్లెందు టికెట్ ఆశించారు. ఆయనకు బీఆర్ఎస్ చాన్స్ ఇవ్వకపోవడంతో ఇటీవల బీజేపీలో చేరారు. కమలం కండువా కప్పుకున్న మూడు రోజులకే ఆ పార్టీ ఎంపీ టికెట్ కట్టబెట్టిం ది. ప్రధాని మోదీ ఇమేజ్ తో మహబూబాబాద్ లో సునాయాసంగా గెలుస్తానని ధీమాగా ఉన్నారు సీతారాం నాయక్. మహబూబాబాద్‌లో రాజకీయం రసవత్తరంగా మారుతోంది.

# నీలం మధును గెలిపించుకుంటాం

- ముదిరాజ్ సంఘం వన మహాసభ రాష్ట్ర నేత చొప్పరి శ్రీనివాస్
- దుబ్బాక ముదిరాజ్ సంఘం ఆత్మీయ సమ్మేళనం..




**దుబ్బాక, ఏప్రిల్ 27 (జనంసాక్షి) :** మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ను భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ముదిరాజ్ సంఘం వన మహాసభ రాష్ట్ర అధ్యక్షులు చొప్పరి శంకర్ అన్నారు. శనివారం దుబ్బాక నియోజకవర్గం కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డితో కలిసి అభ్యర్థి నీలం మధు సమ్మేళనానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పరి శంకర్ మాట్లాడుతూ.. అన్ని కులాలను కలుపుకొని ఐక్యంగా ముందుకెళ్లి, ఈ పార్లమెంట్ ఎన్నికలలో నీలం మధును మెదక్ గడ్డం నుంచి గెలిపించుకుంటామని తెలిపారు. సమానత్వాన్ని చూపే కాంగ్రెస్ పార్టీ పేద కుటుంబానికి చెందిన తనను ఎంపీగా పోటీ చేసే అవకాశం ఇచ్చిందని పేర్కొన్నారు. నన్ను ఆశీర్వదించి, పార్లమెంటుకు పంపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం సంఘం బాధ్యులు నీలం మధుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మన మహాసభ ఓయూ జెఏసి కన్వీనర్ డాక్టర్ మద్దెల సంతోష్, ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు బుల్లెట్ వెంకన్న, భయ్యా వెంకటస్వామి, ఏపీ యువత అధ్యక్షులు ఏడుకొండలు, ఓయూ జెఏసి నాయకులు అల్లుడు జగన్, ఉప్పరి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### యువత ఆలోచించండి : నీలం మధు

**మిరుదొడ్డి, ఏప్రిల్ 27 (జనంసాక్షి)** :యువత ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండల కేంద్రంలో రోడ్ షో తరువాత గాంధీచౌక్ కార్నర్ మీటింగ్‌లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. దేశంలో అధికారంలో ఉన్నటువంటి బిజెపి, రాష్ట్రంలోని గత బీఆర్ఎస్ సర్కార్ యువతకు తీవ్రని అన్యాయం చేసిందని విమర్శించారు. ఈ పార్లమెంట్ ఎన్నికలలో తనను గెలిపిస్తే మెదక్ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. ఇందుకోసం తాను రాష్ట్రీయ, దేశీయ కంపెనీలతో మాట్లాడి ప్రతి ఆరు నెలలకు ఒకసారి జాబ్ మేళా నిర్వహిస్తానని ఈ సందర్భంగా నీలం మధు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల సాయిలు పిఎసిఎస్ చైర్మన్ రాజా లింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి చంద్రం నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్ అల్వాల నాగులు, రవి, నరసింహులు పుట్టయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిక..

దుబ్బాక నియోజకవర్గం మిరుదొడ్డి మండలం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మిరుదొడ్డి ఎంపీపీ గజ్జల సాయిలు, పిఎసిఎస్ చైర్మన్ రాజలింగారెడ్డి, మాజీ జెడ్పిటిసి నరసింహులు, కోపరేటివ్ డైరెక్టర్లు అల్వాల నాగులు రవి, నరసింహులు, పుట్టలయ్య, మంగలి నరసింహులు, యాదయ్యలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNI No. APTEL/2002/12105